తెలంగాణ
తెలుగు జాతీయ దినపత్రిక
# తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం

సంపుటి:02 సంచిక :258 హైదరాబాద్: సంపాదకులు : గున్నాల అనిల్ రెడ్డి 01 బుధవారం జనవరి 2025 పేజీలు : 12 వెల:రూ.5/-

Published from : Hyderabad, Rangareddy, Nizamabad, Adilabad, and Bhadradri Kothagudem, , Vijayawada, Vishakapatnam, Kurnool, Anantapur

రండి.. అక్షరాన్ని
అనుకున్న విధంగా రాద్దాం..!!
అసలైన అక్షరాన్ని రుచి చూపేందుకు..
కన్నదీ విన్నదీ నలుగురితో పంచుకున్నదీ ప్రజలకు అందించాలని..
వారి సాధకబాధకాల్లో మమేకమై
పరిష్కార మార్గాలకు దిక్సూచిగా
మారాలని అనుకుంటున్నారా? విశాలవంతమైన జర్నలిజం
వృత్తిలో రాణించాలని కోరుకుంటున్నారా? అయితే..
తెలంగాణ తెలుగు జాతీయ దినపత్రిక తెలుగు-వెలుగు ప్రతిక్షణం ప్రజల పక్షం
మీకో చక్కని వేదికగా నిలుస్తోంది.
ఎవరి ఒత్తిడి లేని విలేకరి వృత్తిని
చాటేందుకు సాదరంగా ఆహ్వానిస్తోంది.
జిల్లా, మండల మరియు నియోజకవర్గాల
వారిగా రిపోర్టర్లు కావలెను
సంప్రదించండి
97050 43131 | 99484 62690

# 4న తెలంగాణ కేబినేట్ భేటీ





- రైతు భరోసా, పేదలకు నగదు, కొత్త రేషన్ కార్డులపై చర్చ
- యాదగిరిగుట్ట బోర్డు నియామకంపైనా చర్చకు అవకాశం
- సిఎం రేవంత్ అధ్యక్షతన సచివాలయంలో భేటీ

**హైదరాబాద్,డిసెంబర్31తెలుగు వెలుగు:**

తెలంగాణరాష్ట్ర మంత్రివర్గ సమావేశం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధ్యక్షతన జనవరి 4న సాయంత్రం 4గంటలకు సచివాలయంలో జరగనుంది. రైతు భరోసా, భూమిలేని పేదలకు నగదు, కొత్త రేషన్ కార్డులు, టూరిజం పాలసీపై చర్చించే అవకాశముంది. సంక్రాంతి తర్వాత రైతుల ఖాతాల్లో రైతు భరోసా డబ్బులు జమ చేస్తామని ఇప్పటికే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రకటించారు. ఈ నేపథ్యంలో రైతు భరోసాపై కీలక నిర్ణయం తీసుకునే అవకాశముంది. కొత్త రేషన్ కార్డులకు ఆదాయ పరిమితి, దరఖాస్తుల స్వీకరణపై చర్చించి నిర్ణయం తీసుకోనున్నట్లు తెలుస్తోంది. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం కోసం లబ్ధిదారులకు సబ్సిడీ రేట్లతో ఇసుక, సిమెంట్, స్టీల్ సరఫరా చేయాలన్న ప్రతిపాదనపై కేబినెట్ చర్చించనున్నట్లు సమాచారం. విద్యుత్ కమిషన్, బీసీ డెడికేటెడ్ కమిషన్, ఎస్సీ వర్గీకరణ కమిషన్ నివేదికలపై చర్చించే అవకాశం ఉంది. యాదగిరిగుట్ట దేవాలయానికి తితిదే తరహాలో ప్రత్యేక బోర్డు ఏర్పాటుపై మంత్రిమండలి నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది. యాదగిరిగుట్ట ఆలయానికి 20 మందితో పాలక మండలి ఏర్పాటు చేయాలని ప్రభుత్వం భావిస్తోంది.

వివరాలు 2లో

పాఠకులకు, ప్రకటన కర్తలకు,
సిబ్బందికి, శ్రేయోభిలాషులకు
2025 నూతన సంవత్సర శుభాకాంక్షలు.
HAPPY NEW YEAR
తెలంగాణ తెలుగు జాతీయ దినపత్రిక తెలుగు-వెలుగు ప్రతిక్షణం ప్రజల పక్షం
2025



# సమిష్టి కృషితో వికసిత భారత్

## కొత్త సంవత్సరంలో అడుగిడుతున్న సందర్భంగా మోడీ

**న్యూఢిల్లీ,డిసెంబర్31తెలుగు వెలుగు:**

నూతన సంవత్సరంలోకి అడుగుపెట్టబోతున్న సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీ ప్రజలను ఉద్దేశిస్తూ.. పోస్టు పెట్టారు. ఈ ఏడాది భారత్ సాధించిన విజయాలను గురించి వివరిస్తూ ఓ వీడియోను షేర్ చేశారు.

వివరాలు 2లో

# రైతు భరోసాపై ఇంకా నిర్ణయించలేదు

## విధివిధానాలపై చర్చిస్తున్నాం: మంత్రి తుమ్మల

**ఖమ్మం,డిసెంబర్31తెలుగు వెలుగు:**

వివరాలు 2లో



# మణిపూర్ అల్లకల్లోలంపై సిఎం విచారణ

## బహిరంగంగా క్షమాపణలు కోరిన బీరేన్ సింగ్



**ఇంఫాల్,డిసెంబర్31తెలుగు వెలుగు:**

ఈ ఏడాది అంతా ఎంతో కష్టంగా గడిచిపోయింది. చాలామంది తమ కుటుంబాలను కోల్పోయారు. మరికొందరు వారి ఇళ్లను వదిలి వెళ్లాల్సి వచ్చింది. 200 మందికి పైగా ప్రాణాలు కోల్పోయారు. ఈ పరిస్థితిపై చింతిస్తున్నాను అని మణిపూర్ ముఖ్యమంత్రి ఎన్. బీరేన్ సింగ్ ప్రజలను క్షమాపణలు కోరారు. గత మే నుంచి నేటి వరకు రాష్ట్రంలోని పరిణామాల విషయంలో ప్రజలను క్షమాపణలు కోరుతున్నా' అని సీఎం మీడియా ఎదుట పేర్కొన్నారు. జాతుల మధ్య వైరంతో మణిపుర్‌లో అల్లకల్లోల పరిస్థితులు నెలకొన్నాయి. రాష్ట్రంలోని ఉద్రిక్త పరిస్థితులపై ముఖ్యమంత్రి ఎన్. బీరేన్ సింగ్ మరోసారి స్పందించారు. ఈ ఏడాదంతా దురదృష్టకరంగా గడిచిందని.. అందుకు రాష్ట్ర ప్రజలను క్షమాపణలు కోరారు.

వివరాలు 2లో

# మహనీయులను అవమానించడం కాంగ్రెస్ డీఎన్ఏలోనే ఉంది : కేటీఆర్

వివరాలు 2లో

**హైదరాబాద్, డిసెంబర్ 31 తెలుగు వెలుగు:**



# కెటిఆర్‌ను ఓ రెండు రోజులు ఎంజాయ్ చేయనీయండి

## కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఆసక్తికర వ్యంగ్య వ్యాఖ్యలు

**హైదరాబాద్,డిసెంబర్31తెలుగు వెలుగు:**



బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్‌పై మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఆసక్తికర వ్యంగ్య వ్యాఖ్యలు చేశారు. కేటీఆర్ రెండు రోజులు ఎంజాయ్ చేయనివ్వండి అని అన్నారు. కొత్త సంవత్సరం రోజు కేటీఆర్‌ను బాధ పెట్టకండి అని చెప్పారు. న్యూ ఇయర్ రోజు ఎంజాయ్ చేయనీయాలని అన్నారు. కేటీఆర్ గురించి 3, 4 వ తేదీల్లో చూద్దామని కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి షాకింగ్ కామెంట్స్ చేశారు. జలసౌధలో మంగళవారం నీటిపారుదల శాఖ అధికారులతో మంత్రులు ఉత్తమ్‌కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో నల్గొండ పార్లమెంటు పరిధిలోని నీటిపారుదల ప్రాజెక్టులపై సమీక్షించారు. ఈ సమీక్ష సమావేశంలో మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అధికారుల తీరుపై అసహనం వ్యక్తం చేశారు. నల్గొండ ప్రజల దశాబ్దాల కల ఎస్–ఎల్‌బీసీప్రాజెక్ట్ అని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తెలిపారు. అధికారులు నిర్లక్ష్యంగా ఉంటే కాంట్రాక్టర్లు పనిచేయరని హెచ్చరించారు. కాంట్రాక్టర్ పని చేయకపోతే సంబంధిత మంత్రికి చెప్పాలన్నారు. దయచేసి అధికారులు కంటితుడుపు పనులు చేసే ప్రయత్నం చేయొద్దని వార్నింగ్ ఇచ్చారు.

వివరాలు 2లో

# కెసిఆర్ హయాంలో ఒక్క ప్రాజెక్ట్ పూర్తి కాలే

## మండిపడ్డ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి



**హైదరాబాద్,డిసెంబర్31తెలుగు వెలుగు:**

కేసీఆర్ హయాంలో ఒక్క ప్రాజెక్టు పూర్తిగా నిర్మాణం చేయలేదని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మండిపడ్డారు. గత ప్రభుత్వంలో రూ.1.81 లక్షల కోట్లు ఖర్చు చేసి... నామమాత్రం ఆయకట్టు మాత్రమే చేశారని చెప్పారు. ప్రాజెక్టులపై ఆయన జలసౌధలో సమీక్షించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ..పాలమూరు రూ.27వేలు, సీతారామ ప్రాజెక్టు రూ.8వేలు ఖర్చు చేసి ఒక్క ఎకరా ఆయకట్టు కూడా ఇవ్వలేదన్నారు. 800 టీఎంసీల తెలంగాణకు 299 టీఎంసీ, ఆంధ్రాకు 519 టీఎంసీ గతంలో ఒప్పుకున్నారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే 500 టీఎంసీ నీళ్ల కోసం సర్కార్ ఫైట్ చేస్తోందని చెప్పారు. సమక్క సారలమ్మ 44 టీఎంసీలు త్వరలోనే క్లియర్ కాబోతున్నాయన్నారు..

వివరాలు 2లో



# దల్లేవాల్‌కు వైద్య సాయం మరింత గడువు కోరిన పంజాబ్ ప్రభుత్వం

## జనవరి 2కు విచారణ వాయిదా వేసిన సుప్రీం

**న్యూఢిల్లీ,డిసెంబర్31తెలుగు వెలుగు:**

రైతుల డిమాండ్ల సాధనకై రైతు నాయకుడు జగ్జీత్ సింగ్ దల్లేవాల్ గత 36 రోజులుగా అమరణ నిరహార దీక్ష కొనసాగిస్తున్నారు. దీంతో ఆయన ఆరోగ్యం రోజు రోజుకు క్షీణిస్తుండటం తో తగిన వైద్య సహాయం అందించాలని డిసెంబర్ 20న సుప్రీంకోర్టు పంజాబ్ సర్కార్ కి

వివరాలు 2లో

తెలంగాణ తెలుగు జాతీయ దినపత్రిక
తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం

# సంపాదకీయం

## కొత్త సంవత్సరంలో ప్రజల కోసం పనిచేయాలి !

కొత్త సంవత్సరంలో అధికార విపక్షాలు పరస్పర విమర్శలు మాని ఇక ప్రజల కోసం పనిచేయాలి. ప్రజలు లక్ష్యంగా సమస్యలపై పోరాడాలి. నిర్మాణాత్మక పాత్ర పోషించాలి. లేకుంటే ప్రజల్లో ఇరు పక్షాల పట్ల ఏహ్యాభావం ఏర్పడగలదు. ఇకపోతే రాజకీయంగా 2024 సంవత్సరం కాంగ్రెస్‌కు కలసి రాగా..ప్రధాని మోడీకి మత్రం హెచ్చరిక చేసింది. రెండు పర్యాయాలు అత్యధిక మెజార్టీతో గెలిచిన బిజెపి..మొన్నటి సార్వత్రిక ఎన్నికల్లో మాత్రం బాగా దెబ్బతిని మెజార్టీకి దూరంగా ఉండాల్సిన దుస్థితి ఏర్పడింది. ఇదో హెచ్చరికగా గుర్తించాల్సిన మోడీ..అలా చేయడం లేదు. పాలనలో మార్పు కనిపించడం లేదు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై పెద్దగా దృష్టి పెట్టడం లేదు. ఇదే ఏడాది కాంగ్రెస్ పార్టీకి కొద్దో గొప్పో కలిసొచ్చిందనే చెప్పాలి. ఎందుకంటే.. ఈ ఏడాది జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో ఆ పార్టీ ప్రతిపక్ష హోదాను దక్కించుకొంది. దీంతో లోక్‌సభలో ఆ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ ప్రతిపక్ష నేతగా బాధ్యతలు చేపట్టారు. ఇక కేరళలోని వయనాడ్ లోక్ సభ స్థానానికి జరిగిన ఉప ఎన్నికల్లో ప్రియాంకగాంధీ భారీ మెజార్టీతో గెలుపొందారు. దాంతో ఆమె సైతంపార్లమెంట్ సభ్యురాలిగా తొలిసారిగా లోక్ సభలో అడుగు పెట్టారు. ఇది ఓ రకంగా సోనియా కుటుంబానికి కలిసి వచ్చిన అంశంగా చెప్పుకోవాలి. వారికి పార్టీలో ఇక తిరుగులేదన్న విధంగా పరిస్థితి మారింది. అన్నా చెల్లెళ్లు లోక్‌సభలో, తల్లి సోనియా రాజ్యసభలో ఉన్నారు. 2004 సార్వత్రిక ఎన్నికల్లో ఎన్డీయే కూటమి సారథ్యంలో మోదీ పాలన పగ్గాలు చేపట్టిన నాటి నుంచి వరుసగా జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో.. అంటే 2019లో సైతం కాంగ్రెస్ పార్టీ ప్రతిపక్ష హోదాను దక్కించుకోలేదు. కానీ 2024 ఎన్నికల్లో మాత్రం ఆ పార్టీ ఆ హోదాను దక్కించుకోవడమే కాకుండా.. ప్రియాంక సైతం ఎంపీగా గెలుపొందారు. 2019 సార్వత్రిక ఎన్నికల్లో రాహుల్ గాంధీ.. తమ కుటుంబానికి కంచుకోట అయిన ఉత్తరప్రదేశ్‌లోని అమేథితోపాటు కేరళలోని వయనాడ్ నుంచి ఎన్నికల బరిలో నిలిచారు. అయితే అమేథి నుంచి బీజేపీ అభ్యర్థిగా స్మృతీ ఇరానీ బరిలో నిలిచారు. దీంతో ఈ నియోజకవర్గం ప్రజలు ఆమెకు పట్టం కట్టారు. వయనాడ్ నుంచి రాహుల్ గెలుపొందారు. ఇక 2024 ఎన్నికల పోలింగ్ మొత్తం 7 దశల్లో జరిగింది. దీంతో వయనాడ్ ఎంపీ అభ్యర్థిగా రాహుల్ గాంధీ నామినేషన్ వేశారు. తొలి దశలోనే ఈ నియోజకవర్గం పోలింగ్ జరిగింది. అనంతరం రాయబరేలి నుంచి సైతం పోటీ చేయాలని ఆయనపై పార్టీ ఒత్తిడి తీసుకు వచ్చింది. దీంతో ఆయన ఆ స్థానం నుంచి బరిలో దిగారు. ఇక ఎన్నికల ఫలితాల్లో ఆయన రెండు స్థానాల నుంచి విజయకేతనం ఎగుర వేశారు. అయితే ఈ రెండు స్థానాల్లో ఒక స్థానాన్ని ఆయన వదులుకోవాల్సి వచ్చింది. దీంతో రాహుల్ గాంధీ వయనాడ్ స్థానాన్ని వదులు కోవాగా, ఈ స్థానానికి ఉప ఎన్నిక అనివార్యమైంది. దాంతో ఈ స్థానం నుంచి ప్రియాంక గాంధీని కాంగ్రెస్ పార్టీ బరిలో నిలిపింది. ఈ ఉప ఎన్నికల్లో ప్రియాంక గాంధీ అత్యధిక మెజార్టీతో గెలుపొందారు. అలా ఆమె సైతం లోక్ సభలో అడుగు పెట్టారు. అదీకాక.. కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శిగా దేశంలోని వివిధ ప్రాంతాల్లో ప్రచార కార్యక్రమాల్లో మాత్రమే పాల్గొనే ప్రియాంక గాంధీ ఇలా లోక్ సభలో అడుగు పెట్టేందుకు వయనాడ్ వేదికగా మారింది. లోక్ సభలో ప్రతిపక్ష కాంగ్రెస్ పార్టీకి మరో గొంతుక ప్రియాంక రూపంలో తోడు అయినట్లు అయింది. మొన్నటి శీతాకాల సమావేశాల్లో ఆమె గట్టిగానే నిలబడ్డారు. తన సత్తా చాటారు. హర్యానా, మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో వరుసగా పరాజయం పాలైన తర్వాత ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల గురించి కాంగ్రెస్ తన ఆందోళనా స్వరాన్ని పెంచింది. ఎన్నికల సమగ్రతకు సంబంధించి చాలా అంశాలున్నాయి. వాటి పట్ల భారత ఎన్నికల సంఘం స్వచ్ఛంగా వుండాల్సిన అవసరముంది. ఇదే సమయంలో ఎన్నికల సంఘం

తీరుపై సుప్రీంలో కేసు కూడా దాఖలు చేసింది. ఇ.వి.ఎం లను ఎలక్ట్రానిక్ ట్యాంపరింగ్ చేసే ముప్పు కొనసాగిందన్న వాదనతో కాంగ్రెస్ గొంతెత్తుతోంది. అది కూడా ఎంపిక చేసుకున్న అంశాలపైనే, అందులోనూ ఓడిపోయిన వాటిపైనే మాట్లాడుతోంది. ఇ.వి.ఎం లకు సంబంధించి అవకతవకల ముప్పు వుందని సూచించేలా పరోక్షంగా లేదా ముందుగానే ప్రోగ్రామింగ్ చేయడం ద్వారా ట్యాంపరింగ్ జరిగి వుంటుందన డానికి ఎలాంటి ఆధారాలు లేవని కాంగ్రెస్ నేతలే కొందరు బహిరంగంగా అభిప్రాయపడ్డారు. ఇద్దరు ప్రతిపక్ష నేతలు నేషనల్ కాన్ఫరెన్స్ నేత, జమ్మూ కాశ్మీర్ ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా, తృణమూల్ కాంగ్రెస్ నేత అభిషేక్ బెనర్జీ కూడా ఈ ఆరోపణలతో తమకు సంబంధం లేదని అన్నారు. ఇ.వి.ఎం లలో చాలా కచ్చితంగా, తెలివిగా అవకతవకలకు పాల్పడ్డారని భావించేందుకు వీల్లేదు. ఎందుకంటే, కొన్ని రాష్ట్రాల్లో బిజెపి విజయం సాధించింది, మరికొన్ని రాష్ట్రాల్లో ఓడిపోయింది. కాబట్టి ఇక్కడ ఆ లాజిక్ పని చేయడం లేదు. ఇదంతా కాకపోయినా 2024 సార్వత్రిక ఎన్నికల్లో బిజెపి సంపూర్ణ మెజారిటీని సాధించలేకపోయింది. పైగా, ఈ ఫలితాలన్నీ మరీ ముఖ్యంగా హర్యానా, మహారాష్ట్ర, జార్ఖండ్ ఫలితాలు సామాజిక, రాజకీయ సమీకరణలు ఎలా పనిచేసినవో సరిగానే వివరించాయి. మహారాష్ట్రలో ఇవిఎంల ట్యాంపరింగ్‌పై సుప్రియా కూడా విభేదించారు. ఇలా జరిగివుంటే అందరం ఓడిపోయేవారమన్న భావనను వ్యక్త పరిచారు. అంతెందుకు ఇవిఎంల ట్యాంపరింగ్ జరిగివుంటే బిజెపి కేంద్రంలో భారీ మెజార్టీతో గెలిచేవారు. రాయబరేలీ, అమేథీ, వయనాడ్‌లలో కూడా బిజెపి గెలిచివుండేది. కాబట్టి ఈ విషయాల జోలికి ఇక పోకపోవడమే మంచిది. ఇవిఎంల గురించి గతంలో ఎన్నికల సంఘం పలుమార్లు వివరణ ఇచ్చింది. కాంగ్రెస్ ఈ విషయంలో అతిగా మాట్లాడడం మానుకోవాలి. ఎందుకంటే ఇవిఎంల ట్యాంపరింగ్ జరిగివుంటే కాంగ్రెస్ ఈ స్థాయికి వచ్చేది కాదు. అలాగే మోడీ కూడా భారీ మెజార్టీతో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకునే వారు. ఇకపోతే మోడీ కూడా ఎన్నికల ఫలితాలను బేరీజు వేసుకుని ప్రజలు ఎదుర్కొంటున్న అనేక సమస్యలపై దృష్టి పెట్టాలి. క్షుద్ర రాజకీయాలు మాని ప్రజా సంక్షేమంపై దృష్టి సారించకుంటే తగిన మూల్యం చెల్లించుకోక తప్పదు. కాంగ్రెస్ కూడా ప్రజల సమస్యలు ఎజెండాగా నిర్మాణాత్మక విపక్ష పాత్రను పోషించాలి.

## మహనీయులను అవమానించడం కాంగ్రెస్ డీఎన్ఏలోనే ఉంది

మొదటి పేజీ తరువాయి

కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్‌గాంధీ పర్యటనపై కేటీఆర్ మండిపడ్డారు. దేశం కోసం సర్వస్వం ధారపోసిన నేతలను అవమానపరిచే డీఎన్ఏ కాంగ్రెస్‌లోనే ఉందని అన్నారు. కాంగ్రెస్ అంటేనే మహనీయులను అవమానపరచడం అని విమర్శించారు. ఈ మేరకు ట్విట్టర్ (ఎక్స్) వేదికగా కేటీఆర్ విమర్శలు గుప్పించారు. మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మృతితో దేశం మొత్తం విషాదంలో మునిగిపోయిన ఈ సమయంలో.. రాహుల్‌గాంధీ వియత్నాం పర్యటనకు వెళ్లడం ఆశ్చర్యకరంగా ఉందని కేటీఆర్ అన్నారు. గతంలో మాజీ ప్రధాని పీవీ నరసింహారావుకు కాంగ్రెస్ చేసిన అవమానాన్ని తెలంగాణ ప్రజలు ఎప్పటికీ మరిచిపోరని పేర్కొన్నారు. తమ పార్టీ, దేశం కోసం తమ జీవితాలను ధారపోసిన మహనీయులను అమానించడం కాంగ్రెస్‌కు అలవాటే అని విమర్శించారు.

## కెటిఆర్‌ను ఓ రెండు రోజులు ఎంజాయ్ చేయనీయండి

మొదటి పేజీ తరువాయి

అధికారులు సీరియస్‌గా పని చేస్తే అనుకున్న సమయానికి ప్రాజెక్ట్ పూర్తి చేయొచ్చని చెప్పారు. నల్గొండను రాబోయే నాలుగేళ్లలో ఉభయ గోదావరి జిల్లాలను మించి సస్య శ్యామలం చేస్తామని అన్నారు. ఆంధ్ర పాలకులే నల్గొండకు న్యాయం చేశారని చెప్పారు. పదేళ్లు నల్గొండ జిల్లాకు బీఆర్ఎస్ అన్యాయం చేసిందని ధ్వజమెత్తారు. వేముల ప్రశాంత్ రెడ్డి ఫామ్ హౌస్‌కు, ప్రగతి భవన్‌కు మంత్రిగా పనిచేశారని విమర్శించారు. ఆయనకు రోడ్ల గురించి ఏం తెలుసు అని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఎద్దేవా చేశారు.

## 4న తెలంగాణ కేబినేట్ భేటీ

మొదటి పేజీ తరువాయి

నూతన టూరిజం పాలసీపై కేబినెట్ ఆమోదముద్ర వేసే అవకాశం ఉంది. కొత్త టూరిజం పాలసీపై ఇటీవల అసెంబ్లీలోనూ చర్చించారు. కొత్త ఏడాది కానుకగా తెలంగాణ ప్రభుత్వం పలు హామీల అమలుకు సంబంధించి నిర్ణయం తీసుకోనుంది. అందులో భాగంగా జనవరి 4న సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన మంత్రివర్గ సమావేశం నిర్వహించనున్నారు. సెక్రటేరియట్ లో సాయంత్రం 4 గంటలకు ఈ కేబినెట్ సమావేశం నిర్వహించనున్నారు. కేబినెట్ సమావేశంలో కొత్త రేషన్ కార్డుల జారీ, రైతు భరోసా, బీసీ రిజర్వేషన్ లపై డెడికేటెడ్ కమిషన్ నివేదిక, ఎస్సీ వర్గీకరణ, భూమిలేని నిరుపేదలకు రూ.12 వేల సాయం మొదలైన అంశాలపై చర్చించనున్నారు. ఇప్పటికే రైతు భరోసా, భూభారతి, ఇందిరమ్మ ఇండ్లకు సంబంధించి అసెంబ్లీలో చర్చించిన విషయం తెలిసిందే. సంక్రాతి కానుకగా కొత్త రేషన్ కార్డులు జారీ చేయాలని ప్రభుత్వం కసరత్తు మొదలు పెట్టింది. అందులో భాగంగా ఇటీవల ఉపముఖ్యంత్రి భట్టి విక్రమార్క అధ్యక్షతన సబ్ కేబినెట్ భేటీ జరిగింది. కొత్త రేషన్ కార్డులు, రైతు భరోసా, భూభారతి, నిరుపేదలకు 12 వేల ఆర్థిక సాయం తదితర అంశాలపై ఉపసంఘం సమావేశంలో చర్చించారు. మంత్రి వర్గ ఉపసంఘంలో చర్చించిన అంశాలను కేబినెట్ కు సిఫారసు చేశారు ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క. సబ్ కేబినెట్ లో చర్చించిన అంశాలను అభిప్రా యాలను జనవరి 4న జరగబోయే కేబినెట్ పరిగణనలోకి తీసుకోనుంది. ఉపసంఘం సిఫారసుల ఆదారంగా చర్చించి ఈ అంశాలపై నిర్ణయం తీసుకోనున్నారు. కొత్త సంవత్సరం, సంక్రాంతి కానుకగా రాష్ట్ర ప్రజలకు శుభవార్త చెప్పేందుకు మరికొన్ని పథకాలను అమలు చేసేందుకు ప్రభుత్వం కార్యాచరణ మొదలుపెట్టింది. జనవరి నాలుగున రాష్ట్ర ప్రజలకు దీనిపై ప్రభుత్వం స్పష్టమైన ప్రకటన జారీ చేయనుంది .

## సమిష్టి కృషితో వికసిత భారత్

మొదటి పేజీ తరువాయి

'సమష్టిగా ప్రయాత్నించి.. 2024లో అనేక విజయాలు అందుకున్నాం. 2025లో మరింత కష్టపడి పనిచేసి వికసిత్ భారత్ కలను సాకారం చేసుకుందాం' అని మోదీ పేర్కొన్నారు. దీనితో పాటు ఈ ఏడాది భారత్ సాధించిన విజయాలకు సంబంధించిన వీడియోను ఆయన పంచుకున్నారు. ఈ వీడియో ఒక ఏడాది కాలంలో సాధించిన పురోగతి, ఐక్యత, వికసిత్ భారత్ వైపు వేసిన అడుగులను గుర్తుచేస్తుందన్నారు.

## బంగారం ధగధగలు..

### 2024లో 23 శాతం రిటర్న్స్.. వెండిపై 28 శాతం లాభాలు..!

తెలుగు వెలుగు ప్రతినిధి

బంగారంపై 2024లో ఇన్వెస్టర్లకు 23 శాతం రిటర్న్లు లభించాయి. అమెరికా అధ్యక్షుడిగా ట్రంప్ ఎన్నికయ్యాక జాతీయంగా, అంతర్జాతీయంగా బంగారం ధరలు దిగి వచ్చాయి. 2025లో తులం బంగారం ధర రూ.90 వేలకు చేరుతుందని బులియన్ మార్కెట్ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు.పండుగలు.. పబ్బాలు.. పెండ్లిండ్లు.. శుభకార్యాలకు భారతీయులు బంగారం కొనుగోలు చేయాలని తలపోస్తారు. దీంతోపాటు పెరిగిపోతున్న ద్రవ్యోల్బణం ప్రభావం నుంచి తప్పించుకునేందుకు ఇన్వెస్టర్ల పెట్టుబడులకు స్వర్గధామం బంగారం. భౌగోళిక ఉద్రిక్తతలు, ప్రపంచ ఆర్థిక రంగంలో ఒడిదొడుకులు ఇలాగే కొనసాగడంతోపాటు అమెరికా డాలర్‌పై రూపాయి మారకం విలువ పతనం వంటి కారణాలతో 2025లో దేశీయ బులియన్ మార్కెట్లో 99.9 శాతం స్వచ్ఛత గల బంగారం తులం ధర రూ.85 వేల నుంచి రూ.90 వేల వరకూ దూసుకెళ్తుందుని నిపుణులు అంచనా వేస్తున్నారు.23 శాతం పెరిగిన బంగారం ధరలు

ప్రస్తుతం దేశ రాజధానిలో స్పాట్ మార్కెట్లో తులం బంగారం (24 క్యారట్స్) ధర రూ.79,350 వద్ద పలికింది. మల్టీ కమోడిటీ ఎక్స్ఛేంజ్ (ఎంసీఎక్స్)లో పది గ్రాముల బంగారం రూ.76,600 వద్ద ట్రేడయింది. 2024 జనవరి ఒకటో తేదీన తులం బంగారం ధర రూ.63,870 పలికింది. నాటి నుంచి ఇప్పటి వరకూ బంగారం ధర 23 శాతం పెరిగింది. అక్టోబర్ 30న తులం బంగారం ధర రూ.82,400లతో జీవిత కాల గరిష్టాన్ని తాకింది. అంతర్జాతీయ మార్కెట్లలో ఈ ఏడాది ప్రారంభంలో కామెక్స్ గోల్డ్ ఫ్యూచర్స్‌లో ఔన్స్ బంగారం 2062 డాలర్లు పలికితే.. అక్టోబర్ 31న 2790 డాలర్లతో జీవిత కాల గరిష్టాన్ని తాకింది. గ్లోబల్ మార్కెట్ ధరల ప్రకారం బంగారంపై 28 శాతం రిటర్న్లు లభిస్తాయి.

**రూ.1.25 లక్షలకు కిలో వెండి ధర**

మరోవైపు, జనవరి ఒకటో తేదీన కిలో వెండి ధర రూ.94,700 పలికింది. 2024లో వెండిపై 30 శాతం రిటర్న్లు లభించాయి. అక్టోబర్ 23న హైదరాబాద్‌లో రూ.1,12,000లకు చేరింది. తిరిగి తగ్గుతూ వచ్చిన వెండి ధర ప్రస్తుతం రూ.98 వేల వద్ద కొనసాగుతున్నది. దేశీయంగా కిలో వెండి ధర రూ.1.1 లక్షల నుంచి రూ.1.25 లక్షల జీవిత కాల గరిష్ట స్థాయిని తాకింది.

**ట్రంప్ విధానాలకు అనుగుణంగా బులియన్ ధోరణులు**

నవంబర్ లో అమెరికా అధ్యక్షుడిగా ఎన్నికైన డొనాల్డ్ ట్రంప్ హయాంలో పన్నులు, ఆర్థిక విధానాలతోపాటు ద్రవ్యోల్బణాన్ని రెండు శాతానికి కుదించాలన్న యూఎస్ ఫెడ్ రిజర్వ్ నిర్ణయాన్ని బట్టి బంగారం, వెండి ధరలు ఆధార పడి ఉంటాయి. అంతర్జాతీయంగా భౌగోళిక ఉద్రిక్తతలు నెలకొంటే తక్షణం 2-3 శాతం ధరలు పెరుగుతాయి. అమెరికా అధ్యక్షుడిగా ట్రంప్ ఎన్నికైన తర్వాత డాలర్, యూఎస్ బాండ్ల విలువ పెరగడంతో బంగారం ధర స్వల్పంగా తగ్గుతూ వచ్చింది. బేరిష్ ధోరణలు కొనసాగితే దేశీయ మార్కెట్లో తులం బంగారం ధర (ఎంసీఎక్స్) రూ.73,000%-%రూ.73,500 మధ్య, అంతర్జాతీయ మార్కెట్లో 2455 డాలర్ల వద్ద తచ్చాడు తుందని భావిస్తున్నారు. మరోవైపు, రూపాయి విలువ పతనమైతే దేశీయంగా బులియన్ మార్కెట్లో బంగారం, వెండి ధరలు పెరుగుతాయి.

**దిగుమతి సుంకం తగ్గింపుతో బంగారానికి ఫుల్ గిరాకీ**

గత జూలైలో కేంద్ర బడ్జెట్లో బంగారం దిగుమతిపై సుంకం ఆరు శాతం తగ్గించిన తర్వాత ధరలు ఏడు శాతం తగ్గాయి. పది గ్రాముల బంగారం ధర రూ.5000 తగ్గింది. దీంతోపాటు పండుగలు, పెండ్లిండ్ల సీజన్ లో బంగారానికి డిమాండ్ పెరిగింది. దిగుమతి సుంకం తగ్గింపుతో బంగారం లభ్యం కాగా, కొనుగోళ్లకు గిరాకీ పెరిగింది. జ్యువెల్లరీ ఆభరణాల వినియోగం 17 శాతం పెరిగింది. ఈ ఏడాది బంగారం దిగుమతులు 500 టన్నులు దాటతాయని చెబుతున్నారు.

## మణిపూర్ అల్లకల్లోలంపై సీఎం విచారణ

మొదటి పేజీ తరువాయి

'రాష్ట్రంలో 12 వేలకు పైగా ఎఫ్ఐఆర్‌లు నమోదయ్యాయి. 625 మంది నిందితులు అరెస్టయ్యారు. 5,600 ఆయుధాలు, 35 వేల మందుగుండు సామగ్రిని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. గత మూడు, నాలుగు నెలలుగా రాష్ట్రంలో శాంతి నెలకొనడాన్ని చూస్తూనే ఉన్నాం. మణిపుర్ క్షేమం కోసం తగిన భద్రతా సిబ్బందిని కేంద్ర ప్రభుత్వం పంపింది. అంతేకాకుండా.. నిర్వాసితుల కోసం నిధులను సమకూర్చింది. త్వరలో గృహా నిర్మాణాలు చేపడతాం. వచ్చే ఏడాది నుంచి శాంతి స్థాపన జరుగుతుందని ఆశిస్తున్నా' అని విశ్వాసం వ్యక్తం చేశారు. 'రాష్ట్రంలోని అన్ని కమ్యూనిటీ ప్రజలకు ఒక్క విషయాన్ని చెప్పాలనుకుంటున్నా. ఇప్పటివరకు మణిపుర్‌లో జరిగిన తప్పిదాలను క్షమించి, చేదు జ్ఞాపకాలను మర్చిపోదాం. రాష్ట్ర అభివృద్ధి కోసం కొత్తగా మన జీవితాలను ప్రారంభిద్దాం. అన్ని జాతుల వారు కలిసికట్టుగా జీవించాలని విజ్ఞప్తి చేస్తున్నా' అని సీఎం పేర్కొ?న్నారు. కాగా.. గతేడాది మే నెలలో మణిపుర్‌లోని కుకీ, మైతేయి తెగల మధ్య ఘర్షణలు చోటు చేసుకున్న సంగతి తెలిసిందే. ఇందులో ఇప్పటి వరకు 225 మంది ప్రాణాలు కోల్పోయారు. వీరిలో చాలా మంది ఇప్పటికీ సహాయ కేంద్రాలలో తలదాచుకుంటున్నారు. ఈ క్రమంలోనే స్పందించిన బీరేన్ సింగ్ ఈ వ్యాఖ్యలు చేశారు.

## దల్లేవాల్‌కు వైద్య సాయంమరింత గడువు కోరిన పంజాబ్ ప్రభుత్వం

మొదటి పేజీ తరువాయి

ఆదేశాలు జారీ చేసింది. దల్లేవాల్‌కు వైద్య సహాయం అందించడానికి తమకు మరింత సమయం కావాలని ప్రభుత్వం కోరడంతో.. దానికి ఒప్పుకున్న న్యాయస్థానం తదుపరి విచారణను జనవరి 2వ తేదీకి వాయిదా వేసింది.అయితే, పంటల కనీస మద్దతు ధరకు చట్టబద్ధత కల్పించాలనే డిమాండ్లతో నవంబర్ 26 నుంచి జగ్జీత్‌సింగ్ దల్లేవాల్ పంజాబ్-హర్యానా సరిహద్దులోని ఖనౌరీ శిబిరం దగ్గర దీక్ష చేపట్టారు. దీంతో ఆయన ఆరోగ్యం క్షీణిస్తుండటంతో తక్షణమే వైద్య సహాయం అందించాలని అత్యున్నత న్యాయస్థానం అక్కడి ప్రభుత్వానికి ఆదేశాలు ఇచ్చింది. కానీ, దల్లేవాల్‌కు వైద్యం అందించడానికి వెళ్తే రైతు సంఘాలు అడ్డుకుంటున్నాయి.. కనీసం ఐవీ ఫ్లూయిడ్స్‌నైనా ఇవ్వడానికి అవకాశం రావడం లేదని సుప్రీంకోర్టు ముందు పంజాబ్ ప్రభుత్వం నిస్సహాయత వ్యక్తం చేసింది. కాగా, బలవంతంగా తరలిస్తే ఇరువైపులా ప్రాణనష్టం జరిగే ప్రమాదం ఉందని సుప్రీంకోర్టులో పంజాబ్ సర్కార్ తేల్చి చెప్పింది. దీనికోసం మరింత సమయం ఇవ్వాలని న్యాయస్థానాన్ని అడగటంతో.. ప్రభుత్వం విన్నపం మేరకు కోర్టు మరో మూడు రోజుల గడువు ఇచ్చిందని పంజాబ్ ప్రభుత్వం తరఫున అడ్వకేట్ జనరల్ గుర్మీందర్ సింగ్ వెల్లడించారు. నిరసన తెలియజేస్తున్న రైతులతో అధికారులు చర్చలు కొనసాగిస్తున్నారు.. దల్లేవాల్‌ను సమీపంలోని తాత్కాలిక ఆసుపత్రికి తీసుకెళ్లడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయని చెప్పారు.

## రైతు భరోసాపై ఇంకా నిర్ణయించలేదు

మొదటి పేజీ తరువాయి

రైతు భరోసా మీద తెలంగాణ ప్రభుత్వం ఇప్పటి వరకు ఎలాంటి నిర్ణయం తీసుకోలేదని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. రైతు భరోసా మీద ఎలాంటి నిబంధనలు కానీ పంట వేయనటువంటి రైతులను తగ్గించటం కోసం చేసే ప్రయత్నం కానీ తమ ప్రభుత్వం ఇంత వరకు ఏ విధమైన ఆలోచన చేయలేదని అన్నారు. కేబినెట్ సబ్ కమిటీ కేవలం విధి విధానాల మీద చర్చించడం మాత్రమే చేశామన్నారు. సత్తుపల్లి శివారు వ్యవసాయ క్షేత్రంలో మంగళవారం మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో మంత్రి తుమ్మల మాట్లాడుతూ... తెలంగాణ ప్రభుత్వం ఏడాది పాలనలో రూ. 21 వేల కోట్ల రుణామాఫీ, రూ.7,625 వేల కోట్ల రైతు బంధు, రూ. 3 వేల కోట్ల రైతు భీమా ఇచ్చిందని ప్రకటించారు. సన్న ధాన్యానికి బోనస్ ఇచ్చామని స్పష్టం చేశారు. పంట వేసిన ప్రతి రైతుకు రైతు భరోసా ఇవ్వాలనేదే స్థూలంగా తమ ప్రభుత్వం ఆలోచన అని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. ఈ నిమిషం వరకు రైతు భరోసాపై ఎలాంటి నిర్ణయం చేయనటువంటి ప్రభుత్వంపై ప్రసార సాధనాల ద్వారా కానీ ప్రతి పక్షాలు దుష్ప్రచార చేసే ఆలోచన చేయొద్దని తెలిపారు. రైతు భరోసాపై తాము చేసిన చర్చల ఫలితాలను కేబినెట్‌లో పెడతామని అన్నారు. రైతు భరోసాపై కేబినెట్ నిర్ణయమే తుది నిర్ణయమని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పేర్కొన్నారు.

## కెసిఆర్ హయాంలో ఒక్క ప్రాజెక్ట్ పూర్తి కాలే

మొదటి పేజీ తరువాయి

రాబోయే ఐదేళ్లలో రికార్డు స్థాయిలో కొత్త ఆయకట్టు తేవాలని ముందుకు వెళ్తున్నామని చెప్పారు. 18వందల లష్కర్‌లను ఔట్ సోర్సింగ్ పద్ధతిలో నియమించబోతున్నామని తెలిపారు. తక్కువ ఖర్చుతో ఎక్కువ ఆయకట్టు వచ్చేలా ప్రణాళికలు చేస్తున్నామన్నారు.ఇరిగేషన్ శాఖలో పదోన్నతులు వచ్చే పది నెలల్లో పూర్తి చేస్తామన్నారు. అధికారులు బాధ్యతగా ఉండకపోతే కఠినమైన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ఎమ్మెల్యే ఫిర్యాదు మేరకు మిర్యాలగూడ ఏఈనీ సస్పెండ్ చేస్తున్నామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు.

## కనీసం జీతాలు ఇచ్చే పరిస్థితి కూడా లేదు

### డబ్బా కొట్టి అధికారంలోకి వచ్చిన కష్టాలు తెచ్చింది : హరీశ్‌రావు

హైదరాబాద్, డిసెంబర్ 31 తెలుగు వెలుగు:



పేదరిక నిర్మూలన సంస్థలో పనిచేస్తున్న ఉద్యోగులకే జీతాలు చెల్లించకుండా వారిని పేదరికంలోకి నెడుతున్న ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే చెల్లిందని బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు విమర్శించారు. ఒకటో తేదీన వేతనాలు చెల్లిస్తాం అంటూ డబ్బా కొట్టి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పాలకులకు ఉద్యోగుల కష్టాలు కనిపించకపోవడం శోచనీయం. పట్టణ పేదరిక నిర్మూలన సంస్థలో పనిచేస్తున్న 6 వేల మంది ఆర్పీలకు ఆరు నెలలుగా జీతాలు రాక ఇబ్బందులు పడుతున్నా వారిని ప్రభుత్వం పట్టించుకోకపోవడం దుర్మార్గమని దుయ్యబట్టారు. పేదరిక నిర్మూలన సంస్థలో పనిచేస్తున్న ఉద్యోగులకే జీతాలు చెల్లించకుండా వారిని పేదరికంలోకి నెడుతున్న ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే చెల్లిందన్నారు. జీతాల కోసం ఉద్యోగులు రోడ్డెక్కి నిరసనలు తెలుపుతున్నా ఈ ప్రభుత్వానికి చీమకుట్టినట్టయినా లేకపోవడం సిగ్గుచేటని మండిపడ్డారు. కొత్త సంవత్సరంలోకి అడుగు పెడుతున్న సందర్భంగా అయినా ఆర్పీల పెండింగ్ జీతాలను చెల్లించి వారి జీవితాల్లో వెలుగులు నింపాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# మెడికల్ కళాశాలలో ర్యాగింగ్ నిరోధానికి చట్టాలపై అవగాహన కల్పించాలి

## డాక్టర్ కెరీర్ ఉజ్వల భవిష్యత్తుపై దృష్టి సారించాలి

### అదనపు కలెక్టర్ చంద్రశేఖర్,

**సంగారెడ్డి, డిసెంబర్ 31:-**
**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి**

మెడికల్ విద్యార్థులకు స్నేహపూర్వక, రక్షణాత్మక వాతావరణం కల్పించాలని జిల్లా అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ ఉన్నారు.జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో మంగళవారం యాంటీ ర్యాగింగ్ కమిటీ సమావేశం అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో మెడికల్ కళాశాలల్లో ర్యాగింగ్ లాంటి సమస్యలను నియంత్రించేందుకు అనుసరించాల్సిన మార్గదర్శకాలు, విధానాలపై చర్చ జరిపారు. చట్టాలపై విద్యార్థులకు అవగాహన కల్పించడం, వారి భవిష్యత్తు మెరుగుపరచడానికి సానుకూలమైన చర్యలను అమలు చేయడం ఎంతగానో అవసరమని అదనపు కలెక్టర్ పేర్కొన్నారు.ప్రథమ సంవత్సరం విద్యార్థులకు ఒకస్నేహపూర్వక, రక్షణాత్మక వాతావరణం కల్పించడం ఎంతో ముఖ్యమని తెలిపారు.విద్యార్థులు తమ భవిష్యత్తు లక్ష్యాలపై దృష్టి సారించేందుకు సరైన వాతావరణం,ఉంటేనే వారు ర్యాగింగ్ లాంటి అనవసర సమస్యల నుండి దూరంగా ఉంటారని ఆయన అన్నారు. మెడికల్ కళాశాలలో ర్యాగింగ్‌పై పర్యవేక్షణకు ప్రత్యేక విద్యార్థి కమిటీలను ఏర్పాటు చేయాలని సూచించారు.ఈ కమిటీల ద్వారా విద్యార్థుల సమస్యలను ఎప్పటికప్పుడు గుర్తించి పరిష్కరించవచ్చు.కళాశాల ప్రాంగణంలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేయడం ద్వారా ర్యాగింగ్ కేసులను సమయానికి గుర్తించి వాటిని నివారించవచ్చని తెలిపారు.అధ్యాపకులు, విద్యార్థుల మధ్య స్నేహపూర్వక సంబంధాలను పెంపొందించడం ద్వారా ర్యాగింగ్ నివారణకు బలమైన భద్రత కల్పించవచ్చని తెలిపారు.సీనియర్,



జూనియర్ విద్యార్థుల మధ్య తరగతుల సమయాల్లో వ్యత్యాసం కల్పించడం ద్వారా అనవసరమైన సంప్రదింపులు, సమావేశాలు తగ్గుతాయి.కళాశాలల్లో విద్యార్థులకు మంచి వాతావరణం కల్పించాలని కమిటీ సభ్యులకు ఆదేశించారు.ర్యాగింగ్ సమస్యలను జాగ్రత్తగా పర్యవేక్షించేందుకు పోలీసులు అందుబాటులో ఉంటారని తెలిపారు.విద్యార్థులు తమ లక్ష్యాలను సాఫీగా చేరుకోవాలంటే చట్టాల అవగాహనతో పాటు వారికి ప్రోత్సాహం అవసరమని ఆయన అన్నారు.విద్యార్థులు ఎవరైనా మంచి డాక్టరుగా ఎదగాలంటే క్రమశిక్షణ, నిబద్ధత, దృఢమైన ఆత్మవిశ్వాసం అవసరం. ఈ లక్షణాలను విద్యార్థులు తమలో కలిగి ఉంటే, వారు తమ కెరీర్‌ను అత్యున్నత స్థాయికి తీసుకెళ్లగలరని ఆయన అన్నారు.ర్యాగింగ్ లేని కళాశాలలు భవిష్యత్తు సమాజానికి ఉత్తమమైన వ్యక్తులను అందిస్తాయనే నమ్మకాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం లో మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ గీతామాధురి,అదనపు ఎస్పీ కే. సంజీవరావు,డిఆర్వో పద్మజారాణి,సభ్యులు కూన వేణు, శంకర్, తదితరులు పాల్గొన్నారు.

# పట్టణం లో డీఎస్పీ రఘు చందర్ ఆధ్వర్యంలో ముమ్మర తనిఖీలు.

**తెలుగు వెలుగు ప్రతినిధి**

ఎస్పీ అశోక్ కుమార్ ఆదేశాల మేరకు జగిత్యాల టౌన్ పోలీస్ స్టేషన్ పరిధి లో సీఐ సూరం వేణు గోపాల్ ఆధ్వర్యం లో ఏర్పాటు ముమ్మర తనిఖీల ను ఆయన పరిశీలించారు.వీలైనంతవరకు ప్రజలు తమ ఇండ్ల లోనే న్యూ ఇయర్ సెలబ్రేషన్ చేసుకోవాలని సూచించారు.రోడ్ల పైకి డ్రంక్ అండ్ డ్రైవ్ రాష్ డ్రైవింగ్ వంటివి చేయకూడదని హెచ్చరించారు.ప్రశాంతమైన వాతావరణం లో న్యూ ఇయర్ వేడుకలు జరిగేందుకు వెహికల్ చెకింగ్ తో పాటు డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు నిర్వహిస్తామని తెలిపారు.ప్రజలు పోలీసులకు సహకరిస్తూ న్యూ ఇయర్ వేడుకలు జరుపుకోవాలని కోరారు.జగిత్యాల ప్రజలకు ముందస్తుగా నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.




# స్థానిక సంస్థల ప్రజా ప్రతినిధుల గొంతు నొక్కితే ...

## ప్రజాస్వామ్య వ్యవస్థకు చేటు

### గురుకుల పాఠశాలల సమస్యలపై నిలదీసిన తిరుపతి ఎంపీ

**తెలుగు వెలుగు ప్రతినిధి**

స్థానిక సంస్థల ప్రజాప్రతినిధుల గొంతు నొక్కితే ప్రజాస్వామ్య వ్యవస్థకే చేటు అని తిరుపతి ఎంపీ డాక్టర్ మద్దిల గురుమూర్తి ఆందోళన వ్యక్తం చేశారు. స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులు తమ హక్కులు సంబంధిత అధికారులు కాలరాస్తున్నారని జెడ్పీ సర్వసభ్య సమావేశంలో ఎంపీతో గొంతు కలపడం విశేషం. ఏ పార్టీ అధికారంలో ఉన్నా స్థానిక సంస్థలకు ఖచ్చితంగా ప్రాధాన్యం ఇవ్వాల్సిందే అని ఎంపీ స్పష్టం చేశారు.కానీ కూటమి పాలనలో రాజ్యాంగం అపహాస్యం అయ్యేలా ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నారని ఎంపీ విరుచుకుపడ్డారు. ఇదే సందర్భంలో జిల్లా వ్యాప్తంగా హాజరైన పలువురు జెడ్పీటీసీ సభ్యులు, ఎంపీపీలు మాట్లాడుతూ తమ తీర్మానాలకు కనీస విలువ కూడా అధికారులు ఇవ్వలేదని ధ్వజమెత్తారు.తిరుపతి పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని గురుకుల పాఠశాలల సమస్యలపై ఎంపీ డాక్టర్ మద్దిల గురుమూర్తి నిలదీశారు. ఉమ్మడి చిత్తూరు జిల్లా పరిషత్ సాధారణ సర్వసభ్య సమావేశం చిత్తూరులో మంగళవారం జరిగింది. ఈ సమావేశంలో ఎంపీ గురుమూర్తి కీలక అంశాల్ని ప్రస్తావించారు.శ్రీకాళహస్తి, సత్యవేడు, తిరుపతి నియోజకవర్గాల్లో గురుకుల పాఠశాలల్లో సమస్యలను గుర్తించేందుకు ఎన్ని సార్లు తనిఖీలు చేశారని గురుమూర్తి ప్రశ్నించారు. ఎన్ని సమస్యల్ని గుర్తించారు? వాటి పరిష్కారానికి ఎన్ని నిధులు ఖర్చు చేశారని ఆయన నిలదీశారు.ఇందుకు తిరుపతి డీఈవో కుమార్ స్పందిస్తూ కలుషిత ఆహారం తిని అస్వస్థతకు గురైన విద్యార్థులకు వైద్యం అందించామన్నారు. మళ్లీ అలాంటివి పునరావృతం కాకుండా చర్యలు తీసుకుంటామని డీఈవో సమాధానం ఇచ్చారు. అలాగే హాస్టళ్లలో వారానికి ఒకసారి కూరగాయలు కొనుగోలు చేయడం వల్ల చెడిపోతున్నాయని, అలా కాకుండా ఏ రోజుకారోజు తీసుకోవాలని ఎంపీ సూచించారు. సత్యవేడులో ఒక దఫా, అదే నియోజకవర్గంలోని బీఎన్ కండ్రిగలో రెండు దఫాలు విద్యార్థులు అస్వస్థతకు గురైన విషయాన్ని ఎంపీ సభ దృష్టికి తీసుకెళ్లారు.








# తెలంగాణ ప్రాంత ప్రతినిధులకు తిరుపతి దర్శనానికి ప్రాధాన్యత కల్పించడం పట్ల ముఖ్యమంత్రి చంద్రబాబుకి అభినందనలు తెలిపిన

## పిడికిడి గోపాల్ చౌదరి...

**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**



తిరుమలలో దర్శన భాగ్యం ఇతర సౌకర్యాల కోసం తెలంగాణ పార్లమెంటు సభ్యులు, శాసనసభ్యులు, శాసనమండలి సభ్యులు ఇచ్చే సిఫార్సు లేఖలను అనుమతి%శీ%చాలని కోరుతూ ఈనెల 16వ తారీఖున తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి లేఖ రాశారు. దీనికి సానుకూలంగా స్పందించిన ఆంధ్ర రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తెలంగాణ రాష్ట్ర పార్లమెంటు సభ్యులు శాసనసభ్యులు,శాసనమండలి సభ్యులు ఇచ్చే సిఫార్సు లేఖలను అనుమతి ఇస్తూ ఈ నెల 30 తారీఖున నిర్ణయం తీసుకున్నారు. ప్రజా పాలన మొదలైందనీ తెలంగాణ రాష్ట్రంలో ప్రజల కోసం రేవంత్ రెడ్డి సారథ్యం లో కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుంద నీ అన్నదానికి ఇటువంటి కార్యక్రమం ఒక నిదర్శనం అని పిడికిడి గోపాల్ చౌదరి పేర్కొన్నారు.

# కూకట్పల్లి అయ్యప్ప దేవాలయంలో నాలుగు రోజులుగా ఘనంగా 33 వ వార్షికోత్సవ వేడుకలు...

చివరి రోజు హరిహర పుత్ర అయ్యప్ప స్వామి నామస్మరణతో మారుమోగిన దేవాలయం...

వడ్డేపల్లి ఆధ్వర్యంలో మహా పడిపూజ కార్యక్రమానికి హాజరైన ప్రముఖులు...

**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**

కూకట్పల్లి సర్కిల్ పరిధిలోని వివేకానంద నగర్ లో గల శ్రీహరి హరసుతుడైనటువంటి అయ్యప్ప స్వామి దేవాలయము 33వ వార్షికోత్సవ వేడుకలు మంగళవారం ఘనంగా ముగిశాయి. వివేకానంద నగర్ కాలనీలో లోక కళ్యాణార్థమై సమస్త భక్త జనులు అందరూ సుభిక్షంగా ఉండి ధర్మ పరిరక్షణ జరగాలని సదుద్దేశ్యముతో 33’వ (త్రిత్రింశతి) వార్షికోత్సవం సందర్భంగా డిసెంబర్ 28’వ తేదీ నుంచి మన్యాశ్రీ అరుణ్ గురుస్వామి ఆశీర్వచనముతో శైవాగమెక్త ప్రకారముగా యజ్ఞిక బ్రహ్మ బ్రహ్మశ్రీ శానగొండ శివ కిరణ్ శర్మగారి ఆధ్వర్యంలో అయ్యప్ప స్వామీ దేవస్థాన అర్చకులు మావుదూరి యోగీశ్వర శర్మ కరకమలములచే వార్షిక పూజా, శ్రీ రాజ శ్యామల మహాయాగము,శివపార్వతుల కళ్యాణము అత్యంత వైభవంగా జరిగాయి. మంగళవారం 31’వ తేదీన ఉదయం లక్ష్మీ గణపతి హెూమం, ఆరాట్ ఉత్సవం, 18 కలశాల మహాపడి పూజ,అన్న సమారాధన (అన్నదానము) కార్యక్రమము ఆలయ కమిటీ చైర్మన్ వడ్డేపల్లి రాజేశ్వర రావు యామిని దంపతుల ఆధ్వర్యంలో భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించుకోవడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్ హాజరై ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అలాగే ఇంకొకటి పల్లి శాసనసభ్యులు మాధవరం కృష్ణారావు, శేర్లింగంపల్లి శాసనసభ్యులు పిఎసి చైర్మన్ అరికెపూడి గాంధీ, పారిశ్రామికవేత్త కుర్మయ్య గారి కొండలరావు, ఇతర బిజెపి నాయకులు విచ్చేశారు. అయ్యప్ప స్వామి వారి పడిపూజలో పాల్గొనడం నా పూర్వజన్మసుకృతంగ భావిస్తున్నానని నియమాలతో కూడిన దీక్ష చేస్తున్న అయ్యప్ప స్వామి దీక్ష చాల గొప్పదని దిక్షాచేపట్టలంటే స్వామి వారి అనుగ్రహంతో పాటు అదృష్టం ఉండాలి అని వారు తెలియజేశారు. వారి ఆహ్వానని మన్నించి పడి పూజలో పాల్గొన్న ఎంపీ ఈటెల రాజేందర్ కి ఘనంగా స్వాగతం పలికి సన్మానం చేశారు. అయ్యప్ప స్వామి వారి మహా పడిపూజ మహెూత్సవంలో పాల్గొని, స్వామి వారి దివ్య దర్శనాన్ని గావించి త్రీథప్రసాదాలు స్వీకరించి ఇంత విజయవంతం చేసిన అయ్యప్ప భక్తులకు, ఈ మహకార్యంలో పాల్గొని సహకరించిన నా కుటుంబ సభ్యులందరికీ, ఆలయ కమిటీ సభ్యులకు,అయ్యప్ప స్వాములకు,అయ్యప్ప భక్తులకు ప్రతి ఒక్కరికీ పై స్వామి వారి కృప ఉండాలని పేరు పేరున వడ్డేపల్లి రాజేశ్వరరావు దంపతులు ధన్యవాదాలు తెలిపారు.



# కొత్త ఉత్సాహం కొనసాగాలి

- తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

**తెలుగు వెలుగు ప్రతినిధి**



ఖమ్మం : కొత్త ఏడాది... కొత్త ఆశలు.... కొత్త కోరికలు.... కొత్త లక్ష్యాలు.... కొత్త ఆశయాలు.... కొత్త నిర్ణయాలు.... కొత్త ఉత్సాహంతో కలకాలం ఉండాలని కోరుకుంటున్నట్లు తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజలకు 2025 నూతన ఆంగ్ల సంవత్సర శు భాకాంక్షలు తెలుపుతూ మంగళవారం ఓ ప్రకటన విడుదల చేశారు. ఇంటింటా ఆనందాలు.... ప్రతీ కుటుంబంలో అభివృద్ధి కాంతులు వెల్లివిరియాలని ఆకాంక్షించారు.

# కూకట్పల్లి నియోజకవర్గ ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు..

## సేరి సతీష్ రెడ్డి

**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**



కూకట్ పల్లి నియోజకవర్గ ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలను కూకట్ పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు శేరి సతీష్ రెడ్డి తెలియజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజలకు పార్టీ నాయకులకు కార్యకర్తలకు ప్రభుత్వ ఉద్యోగులకు అధికారులకు కార్మికులకు కర్షకులకు వ్యాపారస్తులకు స్వచ్ఛంద సంస్థ నాయకులకు విద్యార్థులకు అందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ 2025 సంవత్సరంలో ప్రజలందరూ ఆర్థికంగా ఎదగాలని ఆయురారోగ్యాలతో ఉండాలని ఆ భగవంతుని కోరుకుంటున్నట్లు తెలిపారు కొత్త సంవత్సరంలో ప్రజలు సంతోషం అదృష్టం శాంతి కలగాలని కోరుకున్నారు.

# ప్రణవ్ బాబు ఆధ్వర్యంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జన్మదిన వేడుకలు

**తెలుగు వెలుగు ప్రతినిధి కరీంనగర్ డిసెంబర్31**

మంగళవారం హైదరాబాద్ లో ప్రణవ్ బాబు నివాసం లో పార్టీ ఇల్లందకుంట మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇంగిలే రామారావు,పుట్టినరోజు సందర్భంగా ప్రణవ్ బాబు ఆధ్వర్యంలో ఘనంగా కేక్ కట్ చేసి స్వీట్స్ పంపిణీ చేయడం చేశారు.. ఈ సందర్భంగా ప్రణవ్ బాబు ని%శీ%డు మనుసు తో నిండు నూరేళ్ళు ఆయురారోగ్యాలతో ఉండాలని ఆశీర్వదిచారు.కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గొడిషాల పరమేశ్వర్ ,గోలి కిరణ్,ఎడ్ల కిషన్ రెడ్డి మూడేత్తుల మలేష్,ఎండీ లాల్ ,ఎండీ సలీం హుజురాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కిరణ్, తదితరులు పాల్గొన్నారు.



# తెలంగాణ రాష్ట్ర భారీ నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి గారిని కలిసిన

## ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవ రెడ్డి

**తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి నారాయణఖేడ్ డిసెంబర్ 31**

తెలంగాణ రాష్ట్ర భారీ నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ని మరియు వారి సతీమణినీ శ్రీమతి పద్మవతి కోదాడ శాసనసభ్యురాలు గారిని మంగళవారం రోజున వారి నివాసానికి వెళ్లి మర్యాదపూర్వ%శీ%గా కలిసి నారాయణఖేడ్ నియోజకవర్గానికి పలు అభివృద్ధి కార్యక్రమాలకు మరియు వివిధ నీటి ప్రాజెక్టుల గురుంచి మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి గారిని కలిసిన నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి వారి వెంట సతీమణి శ్రీమతి అనుపమ సంజీవరెడ్డి ఉన్నారు





# సరూర్‌నగర్ స్టేషన్ పరిధిలో నమోదైన పోక్సో కేసులో నిందితుడికి 20 ఏళ్ళ కఠిన కారాగార శిక్ష విధింపు

**తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి**



సరూర్‌నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో, ఒక మైనర్ బాలికను ప్రేమ పేరుతో మభ్యపెట్టి, అపహరించి లైంగిక దాడికి పాల్పడిన సంఘటన %జతీ.చీూ% 814/2018 కేసులో నిందితుడు వరికుప్పల మహేష్ %ం/శీ% యాదయ్య, వయస్సు 23 సంవత్సరాలు కులం వడ్డెర, వృత్తి: బైక్ మెకానిక్ %=/శీ% విష్ణుపురి కాలనీ, చంపాపేట్ సరూర్ నగర్, రంగా రెడ్డి జిల్లా, %చీ/శీ% రాంనగర్ పోలేపల్లి (%జ%), చింతపల్లి (%ఎ%) నల్గొండ జిల్లా వాసికి పోక్సో చట్టం ప్రకారం 20 ఏళ్ళ కఠిన కారాగార శిక్ష విధించడం జరిగింది. సరూర్‌నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన ఈ కేసులో %ఖ/ూ 366, 376(2)(అ) ఞాజ ౚ రాజుజ 5 =/ష% 6 ఆఫ్ పోక్సో చట్టం మరియు సరూర్‌నగర్ స్టేషన్ %ూజ చీూ% 503/2019, అత్యాచారం మరియు పోక్సో చట్టం ప్రకారం రంగారెడ్డి జిల్లా, ఎల్.బి.నగర్‌లోని గౌరవ ఫాస్ట్ ట్రాక్ ప్రత్యేక న్యాయమూర్తి గారు ఈ రోజు అనగా 31/12/2024న నిందితుడిని దోషిగా నిర్ధారించారు. ఈ కేసులో నిందితుడికి 20 ఏళ్ళ కఠిన కారాగార శిక్ష మరియు రూ.25,000/- జరిమానా విధించబడింది మరియు బాధితురాలికి రూ.5,00,000/- పరిహారం అందించబడింది. ఈ కేసులో అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ శ్రీమతి సునీత గారు వాదనలు వినిపించారు.

# నూతనంగా ఏర్పాటు చేసిన స్వీట్ హౌస్ ,బేకరీని ప్రారంభించిన ఎమ్మెల్యే చింత ప్రభాకర్

**తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి సంగారెడ్డి**

ఎం ఎన్ ఆర్ చౌరస్తా వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన స్వీట్ హౌస్ ,బేకరీ ని సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ గారు నిర్వాహకులతో కలిసి ప్రారంభించారు... నిర్వాహకులు ఎమ్మెల్యే చింత ప్రభాకర్ గారిని శాలువాతో సన్మానించారు... నూతనంగా ఏర్పాటు చేసిన స్వీట్ హౌస్ యాజమాన్యానికి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ గారు శుభాకాంక్షలు తెలిపారు...కార్యక్రమంలో మాజీ సిడిసి చైర్మన్ కాసాల బుచ్చిరెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ప్రభాకర్, మాజీ జడ్పీటీసీలు కొండల్ రెడ్డి, మనోహర్ గౌడ్ , పుల్లారెడ్డి, శివ, తదితరులు పాల్గొన్నారు...



# శాంతినికేతన్ లో 2025 సంవత్సరాలకు స్వాగతం పలుకుతూ

**( సంగారెడ్డి జిల్లా తెలుగు వెలుగు ప్రతినిధి సదాశివపేట)**

సదాశివపేట పట్టణం నందు శాంతినికేతన్ విద్యాలయంలో 2024 సంవత్సరం పాత చేదు జ్ఞాపకాలను మరిచిపోయి ఆంగ్ల నూతన సంవత్సరానికి స్వాగతం తెలియజేస్తూ స్వాగతం పలుకుతూ 2025 ఆకారంలో విద్యార్థులు కూర్చొని పాఠశాల ఉపాధ్యాయులకు పోషకులకు పాఠశాలకు అభిమానులకు శ్రేయోభిలాషులకు ఆంగ్ల నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసినారు. ఈరోజు క్యాలెండర్ లో సంవత్సరం మారుతున్న రోజు మన దిన చర్యలు ఆంగ్ల క్యాలెండర్ ను అనుసరించి అన్ని కార్యక్రమాలు జరుగుతున్నాయి .కాబట్టి 2024 వరకు మనుషుల మధ్య తారతమ్యాలు భేదాలు ఏమున్నా మరిచిపోయి నూతన ఆంగ్ల సంవత్సరం ప్రారంభించుకొని శాంతినికేతన్ విద్యాలయం శ్రేయోభిలాషులు అందరూ కూడా దినదిన అభివృద్ధి చెందుతూ సంవత్సరం కాలం పాటు సుఖశాంతులతో ఉండాలని ఉన్నత స్థాయికి ఎదగాలని కోరుకుంటూ ఉపాధ్యాయులకు విద్యార్థులకు పోషకులకు శ్రేయోభిలాషులకు నూతన ఆంగ్ల సంవత్సర ప్రారంభోత్సవ శుభాకాంక్షలు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శ్రీమతి మాలిపటేల్ అరవింద్రశ్రీ పత్రికాముఖంగా తెలియజేశారు




# జిల్లా వ్యాప్తంగా నెల రోజులపాటు 30, 30(ఎ) పోలీసు యాక్ట్ అమలు:

## జిల్లా ఎస్పీ. చెన్నూరి రూపేష్,

**(సంగారెడ్డి తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి:-**

శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా జిల్లా వ్యాప్తంగా నెల రోజుల పాటు (జనవరి-2025 1వ తేది నుండి 31 వరకు) 30, 30(ఎ) పోలీసు యాక్ట్-1861 అమలులో ఉంటుందని జిల్లా ఎస్పీ శ్రీ చెన్నూరి రూపేష్ ఐపిఎస్. ఒక ప్రకటనలో తెలియజేశారు. కావున పోలీసు అధికారుల ముందస్తు అనుమతి లేనిది సంగారెడ్డి జిల్లా ప్రజలు, ప్రజా ప్రతినిధులు ధర్నాలు, రాస్తారోకోలు, నిరసనలు, ర్యాలీలు, పబ్లిక్ మీటింగ్ లు, సభలు, సమావేశాలు నిర్వహించరాదని, శాంతి భద్రతలకు భంగం కలిగించే విధంగా, ప్రజా ధనానికి నష్టం కల్గించే, చట్ట వ్యతిరేక కార్యకలాపాలు చేపట్టకూడదన్నారు. జిల్లా ప్రజలు, ప్రజా ప్రతినిధులు, వివిధ సంఘాల నాయకులు ఇట్టి విషయంలో పోలీసు వారికి సహకరించవలసిందిగా సూచించారు. అనుమతి లేకుండా పై చర్యలకు పాల్పడితే సంబంధిత వ్యక్తులపై చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.




# ఎన్నికల వాగ్దానాన్ని 2025 నూతన సంవత్సరంలో ఆయిన నిలబెట్టుకోండి.

**వాలంటీర్లకు న్యాయం చేయకుంటే పోరాటాలు సంవత్సరంగా మారుస్తాం..**

**2,3,4 తేదీల్లో నిరసనలకు పిలుపునిచ్చిన ఆంధ్ర ప్రదేశ్ స్టేట్ వాలంటీర్స్ అసోసియేషన్ ఎ.ఐ.వై.ఎఫ్**

**తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి**



2025 నూతన సంవత్సరంలో ఆయినా ముఖ్య మంత్రి చంద్ర బాబు నాయుడు గారు ఎన్నికల వాగ్దానాలను అమలు చేయాలని ,వాలంటీర్లకు న్యాయం చేయాలని,ఉద్యోగ భద్రత కల్పించాలని, పెండింగ్ జీతాలు ఇవ్వాలని లేకుంటే పోరాటాల సంవత్సరం గా మారుస్తాం అని ఆంధ్ర ప్రదేశ్ స్టేట్ వాలంటీర్స్ అసోసియేషన్ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు, సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జి.ఈశ్వరయ్య అఖిల భారత యువజన సమాఖ్య %ూ౯ఖీ% రాష్ట్ర అధ్యక్షులు పరుచూరి రాజేంద్ర బాబు లు హెచ్చరించారు.ఆంధ్ర ప్రదేశ్ స్టేట్ వాలంటీర్స్ అసోసియేషన్,%ూ౯ఖీ% రాష్ట్ర (అన్ లైన్) సమావేశం మంగళవారం స్థానిక హనుమాన్ పేట దాసరి భవన్ లో వారు మాట్లాడుతూ ఉగాది పండుగ సందర్భంగా వాలంటీర్లు కు 10 వేలు గౌరవ వేతనం ఇస్తానని చెప్పి అధికారం లోకి వచ్చిన సుదీర్ఘ అనుభవం కలిగిన ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడు గారు. నేడు యూటర్న్ తీసుకోవడం సరికాదని ఎన్నికల సమయంలో ఇచ్చినా హామి మేరకు వాలంటీర్ లకు న్యాయం చేయాలని, బకాయి పడ్డ జీతాలు ఇవ్వాలని,ఉద్యోగ భద్రత కల్పించాలని రెండవ తేదీన జరుగుతున్న క్యాబినెట్ లో వాలంటీర్లు కు న్యాయం చేస్తూ నిర్ణయం తీసుకోవాలని కోరుతూ రెండు మూడు నాలుగు తేదీల్లో రాష్ట్రవ్యాప్తంగా వినూత్న కార్యక్రమాలు పిలుపు నిచ్చారు.జనవరి 2 గ్రామ, పట్టణ, వార్డు సచివాలయం అడ్మిన్ లకు వినతి పత్రాలు ఇవ్వాలని , చంద్ర బాబు నాయుడు గారు మేనిఫెస్టో లో ఎన్నికలలో ఇచ్చిన హామీ నీ నిలబెట్టుకునే బుద్ధిని ప్రసాదించాలని కోరుతూ %చీ=% విగ్రహాల కు వినతి పత్రాలు అందజేయాలి.జనవరి 3 జిల్లా కేంద్రాలలో వాలంటీర్లకు న్యాయం చేయాలని కోరుతూ మోకాళ్లమీద కూర్చుని భిక్షాటన, వినూత్న కార్యక్రమాలు చేపట్టాలి.జనవరి 4 ఎన్నికల్లో కూటమి ప్రభుత్వం వాలంటీర్లకు న్యాయం చేస్తామని , నమ్మ బలికి నేడు యూ టర్న్ తీసుకోవడాన్ని నిరసిస్తూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ బ్యాక్ వాక్ చేస్తున్నారని గుర్తు చేస్తూ వాలంటీర్ లు బ్యాక్ టు వాక్ పేరుతో వెనుకకు నడుస్తూ నిరసన కార్యక్రమాలు తెలియచేయాలని కోరారు.వాలంటీర్ లకు న్యాయం చేసేంతవరకు ఉద్యమించాలని, అన్నీ రాజకీయ పార్టీలను కలసి మద్దతు కూడగట్టి ప్రభుత్వం పై ఒత్తిడి పెంచేందుకు పోరాడాలని పిలుపనిచ్చారు.ఈ కార్యక్రమంలో ఆంధ్ర ప్రదేశ్ స్టేట్ వాలంటీర్స్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లంకా గోవిందరాజులు,అఖిల భారత విద్యార్థి సమాఖ్య రాష్ట్ర ప్రధనకార్యదర్శి బందేల. నాసర్ జి,జి. మమత, వెంకటేశ్వరి, నజీన్ భాను, పద్మావతి, లావణ్య, దమ్ము రమేష్,కళ్యాణ్, శాలిని, రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కును అందజేసిన

## మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి

**తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి నారాయణఖేడ్ డిసెంబర్ 31**

నారాయణఖేడ్ మండలం తుర్కా పల్లి తాండ కు చెందిన కేతావత్ చాంగుబాయి గారి ఆసుపత్రి వైద్య ఖర్చుల కొరకు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా మంజూరైన 54,000 రూపాయల చెక్కును లబ్ధిదారులకు అందజేసిన నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహా రెడ్డి భూపాల్ రెడ్డి వారితోపాటు మండల తాజా మాజీ జడ్పీటీసీ లక్ష్మీబాయి రవీందర్ నాయక్, మండల పార్టీ అధ్యక్షులు విఠల్ రావు పటేల్, మున్సిపల్ మాజీ చైర్మన్ నజీబ్, వైస్ చైర్మన్ పరశు రాం, కౌన్సిలర్ అభిషేక్ శత్వర్, మాజీ సర్పంచ్ రవి, పట్టణ పార్టీ అధ్యక్షులు నగేష్ సేట్, తదితరులు ఉన్నారు.



# రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ యువకుని మృతి

**తెలుగు వెలుగు ప్రతినిధి హత్నూర డిసెంబర్ 31:**

శనివారం రాత్రి రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ యువకుడు చికిత్స పొందుతూ మృతి చెందాడని హత్నూర ఎస్ ఐ సుభాష్ తెలిపారు. దౌల్తాబాద్ గ్రామానికి చెందిన పిల్ల మల్ల ప్రవీణ్ అతని స్నేహితులు జనార్దన్ హరీష్ నర్సింలు అనిల్ ల తో, కలిసి గత శనివారం రాత్రి ఒంటిగంట సమయంలో కారులో దౌల్తాబాద్ నుంచి సంగారెడ్డి వెళ్తుండగా, సంగారెడ్డి వైపు నుంచి ఎదురుగా వస్తున్న టి ఎస్ 15 యు.ఎ 6360 నంబర్ గల టిప్పర్ డ్రైవర్ అతివేగంగా ఢీ కొనడంతో కారులో ప్రయాణిస్తున్న వారికి గాయాలు అయ్యాయని, వారిని చికిత్స నిమిత్తం సంగారెడ్డి ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారని. తీవ్రంగా గాయపడ్డ పిల్ల మల్ల ప్రవీణ్ కు మెరుగైన చికిత్స నిమిత్తం గాంధీ ఆస్పత్రికి తరలించగా సోమవారం సాయంత్రం ప్రవీణ్ మృతి చెందాడని ఎస్ఐ తెలిపారు. మృతుని తండ్రి వీరేశం ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ సుభాష్ తెలిపారు.

# ద్విచక్ర వాహనం అదుపుతప్పి ఇద్దరూ మృతి

**కొమురంభీమ్ ఆసిఫాబాద్ జిల్లా తెలంగాణ తెలుగు వెలుగు జిల్లా ప్రతినిధి, డిసెంబర్ : 31**

కొమురంభీమ్ ఆసిఫాబాద్ జిల్లా బెజ్జూర్ మండలంలో రోడ్డు ప్రమాదం. ద్విచక్ర వాహనము అదుపుతప్పి ఇద్దరు మృతి చెందిన ఘటన బెజ్జూర్ మండలంలో చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం, బెజ్జూర్ మండలంలోని ఇప్పలగూడ గ్రామం సమీపంలో ముగ్గురు ద్విచక్ర వాహనంపై ప్రయాణిస్తూ అదుపుతప్పి పంట చేనులోకి వెళ్లినట్టు తెలిపారు. ఈ ప్రమాదంలో ఇద్దరు మృతి చెందగా మరొకరికి తీవ్ర గాయాలై ఆసుపత్రికి తరలించారని స్థానికులు తెలిపారు. ప్రమాదానికి సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.



# ఓల్డ్ బస్టాండ్ ఆటో డ్రైవర్లకు ట్రాఫిక్ నిబంధనలు రోడ్డు నిబంధనల గురించి, ప్రయాణికులతో, వ్యాపారస్తులతో, షాపు యజమానులతో సత్ప్రవర్తన తో మాట్లాడాలని అవగాహన కల్పించిన

## సిద్దిపేట ట్రాఫిక్ ఏసిపి సుమన్ కుమార్

**తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి**

ఈ సందర్భంగా ట్రాఫిక్ ఏసిపి సుమన్ కుమార్ మాట్లాడుతూ ఆటో డ్రైవర్లు ప్రయాణికులతో ఇష్టం వచ్చినట్టు ప్రవర్తిస్తూ భయభ్రాంతులకు గురిచేస్తూ చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ట్రాఫిక్ నిబంధనలు పాటించకుండా ఆటోలను ఇక్కడ పడితే అక్కడ పార్కు చేయవద్దని సూచించారు. ప్రయాణికులకు మరియు వ్యాపారస్తులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా ఆటోలు నడుపుకోవాలని సూచించారు. ఆటోల సీరియల్ వైస్ గా ప్రయాణికులను ఎక్కించుకొని పోయి సురక్షితంగా గమ్యస్థానాలకు చేర్చాలని తెలిపారు. అదే సమయంలో షాపు ఎదురుగా ఆటోలు పెట్టి షాపు యజమానులతో గొడవలు పడవద్దని తెలిపారు.ఆటో డ్రైవర్లు డ్రైవింగ్ లైసెన్స్ లు తప్పకుండా తీసుకోవాలని సూచించారు డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా డ్రైవ్ చేయవద్దని తెలిపారు, డ్రైవర్ పక్కన కుడి ఎడమల ఎవరిని కూడా ప్యాసింజర్లను కూర్చోబెట్టుకోవద్దని, మరియు పరిమితికి మించి ఆటోలో ప్యాసింజర్లను ఎక్కించుకోవద్దని సూచించారు. ఆటోలో సౌండ్ బాక్సులు పెట్టి ఇతరులకు ఇబ్బంది కలిగించవద్దని సూచించారు. విధిగా యూనిఫామ్ ధరించి ఆటో నడపాలని తెలిపారు. నడిపే వ్యక్తికి డ్రైవింగ్ లైసెన్స్ ఆటోకు ఇన్సూరెన్స్, రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్స్, ఫిట్నెస్ సర్టిఫికెట్, పొల్యూషన్ సర్టిఫికెట్ వెంబడి ఉంచుకోవాలని సూచించారు.ఆటోలను పార్కు చేసేటప్పుడు పార్కింగ్ ప్రదేశాలలో పార్కు చేయాలని రోడ్డుకు అడ్డదిడ్డంగా పార్కింగ్ చేయవద్దని సూచించారు. ఆటోల అడ్డా వద్ద, పార్కింగ్ ప్రదేశాలు మరియు ఆటోలో ఎక్కిన తర్వాత ఎవరైనా అనుమానాస్పదంగా కనబడితే వెంటనే డయల్ 100 కు కాల్ చేసి సమాచారం అందించాలని సూచించారు. ప్రతి ఆటో డ్రైవరు ట్రాఫిక్ నిబంధనలు, రోడ్డు నిబంధనలు పాటించి వాహనాలు నడపాలని సూచించారు. నిబంధన నిబంధనలు పాటించనివాహనదారులపై మోటర్ వాహనాల చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని సూచించారు.ఈ కార్యక్రమంలో సిద్దిపేట ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ ప్రవీణ్ కుమార్, మరియు ట్రాఫిక్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు,



# వర కొంకణందాస్ మహారాజ్ మహోత్సవ వేడుకలో పాల్గొన్నా

## పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి డీసీసీ ప్రధాన కార్యదర్శి

**తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి నారాయణఖేడ్ డిసెంబర్ 31**

నారాయణఖేడ్ మండలం లోని తుర్కపల్లి గ్రామంలో వర కొంకణ దాస్ మహారాజ్ 96 వ వార్షికోత్సవ వేడుకల్లో పాల్గొని మహారాజ్ ఘాట్ కు మొక్కి ఆశీస్సులు తీసుకున్నారు .ఈ కార్యక్రమంలో డీసీసీ ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్ రెడ్డి. గ్రామ మాజీ ఎంపీటీసీ లు దత్తు గౌడ్.దామన్న .వెంకన్న. నర్సింహా రెడ్డి. లక్ష్మ గౌండ .ఈశ్వరప్ప మాజీ సర్పంచ్. పండరి రెడ్డి మాజీ ఎంపీటీసీ.సర్దార్. శ్రీను నాయక్. కాంత రెడ్డి. బ్రహ్మానందం.. అంజయ్య.నాయకులు గ్రామ పెద్దలు శాలువా తో సన్మానము చేసి సత్కరించారు.







# బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనే లక్ష్యంగా పనిచేయాలి

**ఆపరేషన్ స్మైల్ -%ఠ×% నిర్వహణ గురించి కేర్ టేకర్స్ తో సమీక్ష సమావేశం నిర్వహించిన నోడల్ అధికారి సిసిఎస్ ఎసిపి ఎ. యాదగిరి**

**బాల బాలికలతో భిక్షాటన చేయించిన మరియు పనిలో పెట్టుకున్న వ్యక్తులపై నిఘా ఉంచాలి**

**తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి**

జనవరి 01-01-2025 నుండి 31-01-2025 తారీఖు వరకు నిర్వహించే ఆపరేషన్ స్మైల్ -%ఠ×% గురించి పోలీసు కమిషనర్ మేడమ్ గారి ఆదేశానుసారం నోడల్ అధికారి సిసిఎస్ ఎసిపి ఎ. యాదగిరి, కేర్ టేకర్స్, పోలీస్ అధికారులు మరియు సిబ్బందితో సిబ్బందితో కమిషనర్ కార్యాలయంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సిసిఎస్ ఏసీపి యాదగిరి, మాట్లాడుతూ 18 సంవత్సరాల లోపు తప్పిపోయిన/వదిలివేయబడిన, పిల్లలు మరియు బాలకార్మికులుగా పని చేస్తున్న పిల్లలు ఉన్నట్లయితే అలాంటి వారిని గుర్తించి తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ ఇచ్చి వారికి అప్పగించడం, లేదా రిహాబిలిటేషన్ సెంటర్ కు పంపించాలని సూచించారు. బాల కార్మికులతో ఎవరైనా బలవంతంగా భిక్షాట మరియు వెట్టి చాకిరీ చేయించిన వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేసి తగిన చర్యలు తీసుకునే విధంగా ప్రత్యేకంగా ప్రతి డివిజన్ పరిధిలో ఒక ఎస్ఐ మరియు నలుగురు సిబ్బందిని నియమించడం జరుగుతుందని తెలిపారు. పోలీస్ శాఖ అత్యాధునిక టెక్నాలజీ దర్పన్ యాప్ ద్వారా పిల్లలను గుర్తించడం సులభతరమవుతుంది అన్నారు ప్రతి డిపార్ట్మెంట్ అధికారులు సిబ్బంది సమన్వయంతో రెస్క్యూ నిర్వహించడం చాలా ముఖ్యమని తెలిపారు. జిల్లాలో మూడు డివిజన్లలో సిద్దిపేట, గజ్వేల్ ,హుస్నాబాద్ అధికారులను సిబ్బందిని నియమించినట్లు తెలిపారు. సిద్దిపేట డివిజన్ ఎస్ఐ శ్రీనివాస్, గజ్వేల్ డివిజన్ ఎస్ఐ మహమ్మద్ ఇస్మాయిల్, హుస్నాబాద్ డివిజన్ ఎస్ఐ అభిలాష్, ఒక్కొక్క డివిజన్ కు ఇద్దరు మహిళా కానిస్టేబుళ్లు, ఇద్దరు కానిస్టేబుల్ లను నలుగురు సిబ్బందిని నియమించడం జరిగింది. వీరందరూ కలసి వివిధ డిపార్ట్మెంట్ అధికారుల సమన్వయంతో సిద్దిపేట జిల్లాలో తప్పిపోయిన బాలురు, బాలికలు చైల్డ్ లేబర్లను గుర్తించి వారి బంధువులకు అప్పగించడం ఎవరూ లేనిచో హెూం కు పంపించడం చేయడం జరుగుతుందని తెలిపారు. బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన గురించి ప్రజలందరూ సహకరించాలని సూచించారు. జిల్లాలో ఎక్కడైనా బాల కార్మికులతో పని చేయిస్తున్న మరియు వెట్టిచాకిరి చేయిస్తున్న వెంటనే పై ఎస్ఐ నెంబర్లకు లేదా డయల్ 100, లేదా సిద్దిపేట పోలీస్ కంట్రోల్ రూమ్ సెల్ నెంబర్ 8712667100, ఫోన్ చేసి సమాచారం అందించగలరు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుంది. ఈ సమావేశంలో కంట్రోల్ రూమ్ ఇన్స్పెక్టర్ మల్లేష్ గౌడ్, సిసిఆర్బి ఇన్స్పెక్టర్ రామకృష్ణ, మహిళా పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ దుర్గ, ఎస్ఐలు శ్రీనివాస్, ఇస్మాయిల్, అభిలాష్, పోలీస్ సిబ్బంది తదితరుల్గుపాల్గొన్నారు. కమిషనర్ కార్యాలయం నుండి జారీ చేయనైనది.






## కూసుమంచి లోని గణపేశ్వరాలయ పాలకమండలి ప్రమాణ స్వీకారం సందర్భంగా ఆలయ ప్రాంగణంలో జరిగిన కార్యక్రమంలో ముఖ్య అతిధిగా హాజరైన

**మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డీ క్యాంప్ కార్యాలయం ఇన్ చార్జ్ తుంబురు దయాకర్ రెడ్డీ**

**తెలుగు వెలుగు ప్రతినిధి**

పాలక మండలి చైర్మన్ గా రేలా ప్రదీప్ రెడ్డీ,సభ్యులుగా హలావత్ రెడ్యా నాయక్,కందుల వీరబాబు,నెల్లూరి జ్యోతి, చెన్ను రవి,నాగపురి తిరుపతి రావ్,మేకరబొయిన రమేష్ ల చేత ప్రమాణస్వీకారం చేయించిన ఆలయ ఇ.వో.కార్యక్రమం లో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు మొహమ్మద్ హఫీజుద్దీన్,నెలకొండపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసల సీతారాములు, గుండా దామోదర్ రెడ్డి,మాజీ ఎం.పి.టి.సి మాదాసు ఉపేందర్,మాజీ సర్పంచ్ చెన్నా మోహన్, బెల్లంకొండ వెంకన్న,బారి వీరభద్రమ్,చెన్ను వెంకటరమణ,భూక్యా సురేష్ నాయక్, బజ్జూరి వెంకటరెడ్డి,ఆలయ పునర్జీవ కర్త మాజీ పోలీస్ అధికారి సాధు వీరప్రతాప్ రెడ్డీ తదితరులు పాల్గొన్నారు



## అధిక శబ్దం వచ్చే సైలెన్సర్ వాడే వాహనాల గురించి ప్రత్యేక తనిఖీ

**సైలెన్సర్ మార్ఫింగ్ చేసే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటాం**

**సిద్దిపేట ట్రాఫిక్ ఏసిపి సుమన్ కుమార్**

**సిద్దిపేట్ తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి**

గత కొన్ని రోజుల నుండి అధిక శబ్దం వచ్చే సైలెన్సర్ వాడే వాహనాల గురించి ప్రత్యేక తనిఖీ నిర్వహించి శబ్ద కాలుష్యాన్నిచ్చే 53 సైలెన్సర్లను ఈరోజు ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఆవరణలో రోడ్డు రోలర్ తో తొక్కించి డామేజ్ చేయడం జరిగింది. ఈ సందర్భంగా సిద్దిపేట ట్రాఫిక్ ఏసిపి సుమన్ కుమార్ మాట్లాడుతూలి వాహనం కొనుగోలు చేసేటప్పుడు ట్రాఫిక్ నిబంధనలు రోడ్డు నిబంధనలు ఆర్టీవో నిబంధనల ప్రకారం సైలెన్సర్ ఉంటుంది కొంతమంది వ్యక్తులు కావాలని సైలెన్సర్లు మార్పు చేసుకుని శబ్ద కాలుష్యం పెంచడము మరియు ఇతరులను భయాందోళనలకు గురి చేయడము జరుగుతుంది. పోలీస్ కమిషనర్ మేడం గారి ఆదేశానుసారం సైలెన్సర్ మార్పు చేసే వారిపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి గత కొన్ని రోజుల నుండి స్పెషల్ డ్రైవ్ నిర్వహించి 53 సైలెన్సర్లను వాహనాల నుండి తీసివేయించి ట్రాఫిక్ నిబంధనలు రోడ్డు నిబంధనల ప్రకారం ఉండే సైలెన్సర్లను వాహన యజమానుల చేత కొనుగోలు చేయించి ఫిట్ చేయడం జరిగింది. 53 సైలెన్సర్లను ఈరోజు ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఆవరణలో రోడ్డు రోలర్ తో తొక్కించి డ్యామేజ్ చేయడం జరిగింది. మళ్ళీ ఎవరైనా శబ్ద కాలుష్యాన్ని ఇచ్చే సైలెన్సర్ను బిగించినచో చట్ట ప్రకారం కేసులు నమోదు చేసి సంబంధిత వాహన యజమానులను జైలుకు పంపించడం జరుగుతుందని హెచ్చరించారు. ప్రతి వాహన యజమాని ట్రాఫిక్ నిబంధనలు రోడ్డు నిబంధనలు పాటించి వాహనాలు నడపాలని సూచించారు. మైనర్ పిల్లలకు వాహనాలు ఇవ్వవద్దని తల్లిదండ్రులకు సూచించారు. మరియు మద్యం సేవించి వాహనాలు నడపవద్దని తెలిపారు.కొంతమంది వ్యక్తులు యువకులు సాయంత్రం సమయంలో కోమటి చెరువు, ఎగ్బాల్ మీనార్, నాసారపుర, రంగనాయక సాగర్ ప్రాజెక్ట్ సిద్దిపేట రూరల్ పోలీస్ స్టేషన్ బైపాస్ రోడ్లలో బైక్ రైడ్స్ చేస్తున్నారని వారిపై కూడా ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయడం జరిగింది. త్వరలో పట్టుకుని చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ ప్రవీణ్ కుమార్ సిద్దిపేట ట్రాఫిక్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## జిల్లా అధ్యక్షులు పెట్టేం రాజు అధ్యక్షతన,జిల్లాస్థాయి ముఖ్య నాయకుల సమావేశం

ఎన్ హెచ్ ఆర్ సి ములుగు జిల్లా ప్రధాన కార్యదర్శిగా సన్నగుండ్ల వెంకటేశ్వర్లు

జిల్లా సంయుక్త కార్యదర్శిగా దేవీరెడ్డి మధుసూదన్ రెడ్డి

వెంకటాపూర్ మండల అధ్యక్షులుగా ఎనబోతుల రాజు, ప్రధాన కార్యదర్శిగా వెలిశోజు లతాసాగర్

గోవిందరావుపేట మండల అధ్యక్షులుగా వంగరి ప్రభాకర్, ప్రధాన కార్యదర్శిగా యలగందుల వెంకటేశ్వరరావు

ములుగు మండల ఉపాధ్యక్షులుగా బుద్దె మల్లయ్య, ప్రధాన కార్యదర్శిగా కోడిపాక మహేందర్, ప్రచార కార్యదర్శిగా మర్రికుక్కల రాజు

ములుగు పట్టణ ప్రధాన కార్యదర్శిగా ఎస్.కె ఒమర్ షేక్

**తెలుగు వెలుగు ప్రతినిధి డిసెంబర్ 31**

జాతీయ మానవ హక్కుల కమిటీ (ఎన్ హెచ్ ఆర్ సి) ములుగు జిల్లా అధ్యక్షులు పెట్టేం రాజు అధ్యక్షతన,జిల్లాస్థాయి ముఖ్య నాయకుల సమావేశంలో రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మొగుళ్ళ భద్రయ్య, రాష్ట్ర కమిటీ సభ్యులు గోగులమూడి హరికృష్ణ తదితరులు పలు నియామకాలు అందించారు. ఈ కార్యక్రమంలో స్టేట్ సోషల్ మీడియా కో కన్వీనర్ కోడిపాక రవి, ములుగు మండల అధ్యక్షులు డాక్టర్ వీరమల్ల రాము, కన్నాయిగూడెం మండల అధ్యక్షులు కే. శ్యామ్, ములుగు పట్టణ అధ్యక్షురాలు ఉప్పుల కోమల, జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ కొడారి గణేష్ యాదవ్,గోవిందరావుపేట మండల అధికార ప్రతినిధి కొండి రమేష్ తదితరులు పాల్గొని నూతనంగా నియామకమైన సభ్యులను అభినందించారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మొగుళ్ళ భద్రయ్య మాట్లాడుతూ..అవినీతి, అక్రమాలకు తావులేని సమాజం కోసం బాధ్యతగల భారత పౌరులుగా తమ వంతు కృషి చేయాలని పిలుపునిచ్చారు. అవినీతి అంతమే తమ సంస్థ జాతీయ మానవ హక్కుల కమిటీ (ఎన్ హెచ్ ఆర్ సి) పంతమని ఉద్ఘాటించారు. మంచిని పెంచుతూ, మానవత్వాన్ని పంచడమే తమ సంస్థ ప్రధాన ఉద్దేశమని ఆయన అన్నారు. ప్రతి విషయంలో తమకు అండగా ఉంటూ సలహా సహకారాలు అందిస్తున్న ములుగు జిల్లా ప్రజానీకానికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. సమస్యల పరిష్కారం కోసం తనకు సాధ్యమైనంతవరకు బాధితుల తరపున పిలిస్తే పలుకుతానని హామీ ఇచ్చారు.



## మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో కూడా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పార్లమెంటు ఎన్నికలు మరియు వీవీఐపీ పర్యటనల సమయంలో పకడ్బందీగా ఏర్పాట్లు

**2024 సంవత్సరం లో జరిగిన నేరాలు, నిందితులకు పడిన శిక్షలు, ఎన్ఫోర్స్మెంట్ వర్క్, నేరాల నియంత్రణ కు తీసుకొన్న ప్రత్యేక చర్యలు**

**ములుగు జిల్లా ఎస్పీ డాక్టర్ శబరీష్. పి**

**తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి**

గత సంవత్సరంతో పోల్చి చూసుకుంటే జిల్లాలో క్రైం రేటు పెరిగిందని, నేరస్తులకు నేరానికి తగ్గ శిక్షలు విధించడంలో పూర్తిగా సఫలీకృతం అయింది. జిల్లాలోని 375 %జజుఎ% కెమెరాలని కలిపి కమాండ్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం ద్వారా నేరాల తగ్గింపు మరియు కేసులని ఇన్వెస్టిగేషన్ చేయడం సులభతరం అయింది. 2024 సంవత్సరం లో ముఖ్యంగా విసిబుల్ పోలీసింగ్ ద్వారా చట్టవిరుద్ధంగా ట్రాన్స్ పోర్ట్ చేస్తున్న పిడిఎస్ రైస్, ఇసుక మరియు గంజాయిని అరికట్టడం జరిగినది. దీనిలో భాగంగా 59 కిలోల గంజాయిని పట్టుకోవడం జరిగినది. అంతేకాక %ఖీ×=% నమోదులో ఎటువంటి తారతమ్య తలని ఉపేక్షించడం లేదు. గత సంవత్సరంలో జిల్లా పరిధిలో 1597 కేసులు నమోదవ్వగా, ఈ సంవత్సరం డిసెంబర్ 27 వరకు 2148 కేసులు నమోదు అయ్యాయని, ఎస్పి గారు వివరించారు. 2024 సంవత్సరం లో రేప్ కేసులు 2023 సంవత్సరం కన్నా తక్కువగా నమోదు అయ్యాయని, ఎస్పి గారు వివరించారు. ఈ సంవత్సరంలో జిల్లాలో శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా మేడారం మరియు ఎం. పి. ఎలెక్షన్ ని నిర్వహించడం జరిగినది. మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో కూడా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పార్లమెంటు ఎన్నికలు మరియు వీవీఐపీ పర్యటనల సమయంలో పకడ్బందీగా ఏర్పాట్లు చేసినట్టు తెలిపారు. సమాజంలో శాంతిని నెలకొల్పడంలో, ప్రజల ప్రాణాలకు రక్షణ కల్పించడంలో పోలీస్ శాఖ కీలక పాత్ర పోషిస్తుందని ఎస్పి గారు అన్నారు. నేరాలను నివారించడంలో అప్రమత్తంగా వ్యవహరిస్తూ ప్రజల భద్రత కోసం నిరంతరం కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. సైబర్ నేరాల పట్ల ప్రజలకు, విద్యార్థులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించామని, భరోసా సెంటర్ ఏర్పాటు, రోడ్డు ప్రమాదాలు జరిగే ప్రదేశాలలో నివారణా చర్యలు చేపట్టి రోడు ప్రమాదాలను నివారించగలిగామని. జి ల్లాలో భాగంగా యువతకి క్రికెట్ అండ్ వాలీబాల్ టోర్నమెంట్ లని నిర్వహించి వారికి మత్తు వల్ల కలిగే నష్టం ని తెలియజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఏటూరునాగారం ఏఎస్పి శివం ఉపాధ్యాయ, ములుగు అదనపు ఎస్పీ సదానందం, డీఎస్పీ %ణజ=దీ% కిశోర్ కుమార్, ములుగు డీఎస్పీ రవీందర్, ఎస్ బి ఇన్స్పెక్టర్ అజయ్,సి సి ఎస్ ఇన్స్పెక్టర్ రమేష్ , సి ఐ శ్రీనివాస్ , సి ఐ రవీందర్ మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.



## గణపేశ్వరాలయం నూతన కమిటీ ప్రమాణ స్వీకారం

**నిమ్స్ లో ఉద్యోగుల పదవీ విరమణ.ఘనంగా సన్మానించిన డైరెక్టర్**

**నిమ్స్ ఆసుపత్రిలో ఉద్యోగం చేస్తున్న పలువురు ఉద్యోగులు మంగళవారం పదవీ విరమణ**

**డిసెంబర్ 30 తెలుగు వెలుగు కూసుమంచి**

ఆసుపత్రి మొదటి అంతస్థులోని లెర్నింగ్ సెంటర్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమం లో ఆసుపత్రి డైరెక్టర్ నగరి భీరప్ప గారు వారిని ఘనంగా సత్కరించి, వారు ఆసుపత్రికి అందించిన సేవల్ని కొనియాడారు. పదవీ విరమణ పొందుతున్న వారిలో శ్రీమతి యమ్.అరుణ సీనియర్ అసిస్టెంట్ , గులాం వారీస్ వార్సీ ప్లంబర్ గార్లు ఉన్నారు. ఈ కార్యక్రమంలో ఎగ్జిక్యూటివ్ రిజిస్ట్రార్ డా. శాంతివీర్ గారు, అడిషనల్ మెడికల్ సూపరింటెండెంట్ డా. లక్ష్మి భాస్కర్ గారు,మరియు వివిధ ఉద్యోగుల సంఘ నాయకులు , ఉద్యోగులు పెద్ద ఎత్తున పాల్గొని పదవీ విరమణ చేస్తున్నటువంటి తోటి ఉద్యోగులను ఘనంగా సన్మానించారు.



## సమగ్ర శిక్ష ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలి

**పిఆర్ టియుటిఎస్ జగిత్యాల జిల్లా శాఖ అధ్యక్షుడు బోయినిపెల్లి ఆనంద్ రావు.**

**కొడిమ్యాల:డిసెంబర్31(తెలుగు వెలుగు).**

గత 22 రోజులుగా సమ్మె చేస్తున్నటువంటి సమగ్ర శిక్ష ఉద్యోగులను ప్రభుత్వము వెంటనే చర్చలకు పిలిచి రెగ్యులరైజ్ చేసి వారికి మినిమం టైమ్స్ స్కేల్ వర్తింపచేయాలని పి ఆర్ టి యు టి ఎస్ జగిత్యాల జిల్లా శాఖ అధ్యక్షుడు బోయినిపెల్లి ఆనందరావు అన్నారు, మంగళవారం రోజున కొడిమ్యాల మండల జిల్లా పరిషత్ హైస్కూల్ తిప్పాయపల్లెలో ముదిగంటి శ్రీధర్ రెడ్డి స్కూల్ అసిస్టెంట్ బయోసైన్స్ పదవీ విరమణ సన్మాన మహోత్సవంలో ముఖ్య అతిథిగా హాజరై వారు మాట్లాడుతూ గత 19 సంవత్సరాలుగా సమగ్ర శిక్ష ఉద్యోగులు వెట్టిచాకిరి చేస్తూ పనిచేస్తున్నారని వారిని విద్యాశాఖలో విలీనం చేసి ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని వారు కోరారు. ఈ సందర్భంగా వారు శ్రీధర్ రెడ్డి సేవలను కొనియాడారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వెంకటేశ్వరరావు మండల నోడల్ అధికారి వేంకటస్వామి పి ఆర్ టి యు టి ఎస్ జగిత్యాల జిల్లా శాఖ అసోసియేట్ అద్యక్షుడు మల్లారెడ్డి, మండల శాఖ అధ్యక్షుడు శ్రీనివాస్, ఉపాధ్యాయులు,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు



## తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం 2025 క్యాలెండర్లు పంపిణీ.

**కొడిమ్యాల:డిసెంబరు31(తెలుగు వెలుగు).**

కొడిమ్యాల మండలం లోని వివిధ ప్రాథమిక,ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలకు తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం (తపస్ ) 2025 నూతన క్యాలెండర్ ను తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం మండల అధ్యక్షుడు , ప్రధాన కార్యదర్శులు వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులకు అందజేసారు. ఈ కార్యక్రమంలో తపస్ మండల అధ్యక్షుడు ఏనుగు ఆదిరెడ్డి,ప్రధాన కార్యదర్శి అంకం రాజ గంగయ్య, వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.






# పదవ తరగతిలో ఉత్తమ ఫలితాల సాధనకు విద్యార్థినులు కష్టపడి చదవాలి

## జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

**తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి**

మంగళ వారం ఆమె నల్గొండ జిల్లా, మిర్యాలగూడ డివిజన్ కేంద్రంలోని జిల్లా పరిషత్తు బాలికల ఉన్నత పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు.పదవ తరగతి సెక్షన్ ఈ-3 ఈ 1 లకు వెళ్లి విద్యార్థులతో ముఖాముఖి మాట్లాడి వారి విద్యా సామర్థ్యాలను పరిశీలించారు.10వ తరగతి ఈ -3 సెక్షన్లో గణితం పై ముఖ్యంగా సంభావ్యత పై విద్యార్థినులను ప్రశ్న ,జవాబులు అడగడమే కాకుండా, బోర్డుపై లెక్కలను వేసి సమాధానాలను రాబట్టారు. మీకు ఏ సబ్జెక్టు అంటే ఇష్టం? ఏ టీచర్ ఇష్టం ?ఎంతమంది హాస్టల్లో ఉంటూ చదువుకుంటున్నారని? పాఠశాలలో విద్యాబోధన ఎలా ఉందని? భోజనం ఎలా ఉందని? తదితర వివరాలన్నింటిని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు.అనంతరం జిల్లా కలెక్టర్ పాఠశాల వంటగదిని తనిఖీ చేశారు.వంటగదిలోకి ,బల్లులు,పురుగులు వంటివి రాకుండా కిటికీలకు మెష్ ఏర్పాటు చేయాలని హెడ్మాస్టర్ విజయ్ కుమారిని ఆదేశించారు. అలాగే నూతనంగా ఏర్పాటు చేసిన డైనింగ్ హాల్లో ఫ్యాన్స్ ఏర్పాటు చేయాలని చెప్పారు.ఈ సందర్భంగా ఆమె విద్యార్తినిలతో మాట్లాడుతూ బాగా కష్టపడి చదివి మంచి మార్కులు సాధించాలని, పదవ తరగతి అన్నింటికి పునాది వంటిదని చెప్పారు. సమయం వృధా చేసుకోకుండా అన్ని అంశాల పట్ల అవగాహన పెంచుకోవాలన్నారు. పాఠశాల హెడ్మాస్టర్ తో ఆమె మాట్లాడుతూ పాఠశాలలో విద్యార్థినుల సంఖ్య, విధ్యా బోధన, భోజనం ,ఇతర సౌకర్యాలపై ఆరా తీశారు. జిల్లా కలెక్టర్ వెంట జిల్లా సంక్షేమ అధికారిని కృష్ణవేణి ,మండల విద్యాశాఖ అధికారి బాలు,తదితరులు ఉన్నారు. జారీ చేసిన వారు సహాయ సంచాలకులు,



# నూతన క్యాలెండర్ ఆవిష్కరణ.

**(సంగారెడ్డి జిల్లా తెలుగు వెలుగు ప్రతినిధి సదాశివపేట )**

మంగళవారం నాడు సదాశివపేటలోని డిసిసి బ్యాంకులో పిఎసిఎస్ చైర్మన్ రత్నాకర్ రెడ్డి చేతుల మీదుగా నూతన క్యాలెండర్ ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డిసిసి బ్యాంకు మేనేజర్ ప్రవళిక, ఫీల్డ్ ఆఫీసర్ రాజ్ కుమార్,చల్మెడ కలాన్ పిఎసిఎస్ చైర్మన్ దుర్గయ్య మరియు రైతులు పాల్గొన్నారు.




# దళిత హెడ్మాస్టర్ పై దాడి చేసిన మతోన్మాద దుండగులపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు పెట్టాలి

## దళిత ఉపాధ్యాయ ఉద్యోగులకు రక్షణ లేకుండా పోయింది

## కెవిపిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అతిమేల మానిక్

**తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి**

సంగారెడ్డిలో మతోన్మాద భూతం దిష్టిబొమ్మ దగ్ధం దళిత హెడ్మాస్టర్ పై దాడి చేసిన మతోన్మాద దుండగులపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు పెట్టి కఠినంగా శిక్షించాలని, దళిత ఉపాధ్యాయ ఉద్యోగులకు రక్షణ కల్పించాలని కెవిపిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అతిమేల మానిక్ ప్రభుత్వాన్ని డిమాండ్.. ఈరోజు కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కెవిపిఎస్) ఆధ్వర్యంలో సంగారెడ్డి కొత్త బస్టాండ్ వద్ద మతోన్మాద భూతం దిష్టిబొమ్మను దగ్ధం చేయడం జరిగింది..ఈ సందర్భంగా అతిమేల మాణిక్ మాట్లాడుతూ దళిత గిరిజన ఉద్యోగ ఉపాధ్యాయులకు రక్షణ లేకుండా పోయిందని అన్నారు ఇటీవల రంగారెడ్డి జిల్లా తుక్కుగూడ జడ్పిహెచ్ఎస్ ప్రభుత్వ పాఠశాలల్లో హెడ్మాస్టర్ గా పనిచేస్తున్న రాములు క్లాసులో విద్యార్థులకు లెక్కలు చెప్పే సందర్భంలో అందరికి అడుగుతున్నట్టే అయ్యప్ప మాల వేసుకున్న విద్యార్థికి ప్రశ్న అడగడమే నేరమైంది అని అన్నారు.. ఆ విద్యార్థి అయ్యప్ప స్వాములకు చెప్పడంతో వారందరూ పాఠశాలకు వెళ్లి హెడ్మాస్టర్ రాములు పై కులం పేరుతో అవమానిస్తూ విద్యార్థి కాళ్లు ముక్కించారు.. అంతటితో ఆగకుండా అక్కడికి వచ్చిన స్వాముల కాళ్లను సైతం ముక్కించారు... గురువే దైవం కంటే గొప్ప అంటారు అని మతోన్మాదులు ఆగడాలకు అడ్డు అదుపు లేకుండా పోయిందని అన్నారు.. దీనిని ప్రజాస్వామిక వాదులంతా తీవ్రంగా ఖండించాలని అన్నారు. దళిత హెడ్మాస్టర్ పై దాడికి పాల్పడిన మతోన్మాద దుండగుల పై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు పెట్టి వెంటనే అరెస్టు చేయాలని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు గతంలో నిజాంబాద్ జిల్లాలో సైన్స్ బోధిస్తున్న టీచర్ పై దాడి చేశారు దళిత గిరిజన బలహీన వర్గాల ఉద్యోగులు ఉపాధ్యాయులకు రక్షణ లేకుండా పోయిందని అన్నారు రోజురోజుకు దాడులు పెరిగిపోతున్నాయని అన్నారు ఈ దాడులను వెంటనే అరికట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు లేనిపక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఉద్యమం చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి ఉపాధ్యక్షులు శివకుమార్ సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి ఎం యాదగిరి డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు బాలరాజ్ ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మహేష్ కేజీకేఎస్ జిల్లా కార్యదర్శి రమేష్ గౌడ్ కెవిపిఎస్ జిల్లా కమిటీ సభ్యులు దత్తు నాయకులు శ్రీనివాస్ శ్రీహరి నితిన్ బాలరాజ్ తదితరులు పాల్గొన్నారు..



## ప్రభుత్వ ఆసుపత్రుల ద్వారా పేద ప్రజలకు ఇంకా మెరుగైన సేవలు అందించి

# ప్రభుత్వ ఆసుపత్రుల పట్ల నమ్మకాన్ని పెంచాలి

**జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ప్రభుత్వ వైద్యాధికారులను ఆదేశించారు.**

**(తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి)**

మంగళవారం ఆమె నల్గొండ జిల్లా, మిర్యాలగూడ సమీపంలోని ఆళ్లగడప ప్రాథమికవైద్యఆరోగ్యకేంద్రాన్ని ,మిర్యాలగూడ ప్రకాష్ నగర్ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని,మిర్యాలగూడ ఏరియా ఆసుపత్రికి ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఆళ్లగడప ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రానికి వస్తున్న ఔట్ పేషెంట్లు, పి హెచ్ సి లో గత ఆరు నెలల్లో నిర్వహించిన ప్రసవాలు ,ఇన్ పేషెంట్లు ,మాత, శిశు మరణాల సంఖ్య తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు.ఆళ్లగడప పిహెచ్ సిలో ప్రసవాల సంఖ్య తక్కువగా ఉండడం,ఈ ప్రాంతం లో అనేకమంది ప్రజలు వీధి కుక్కల బారిన పడటం వంటి వాటిపై ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ మోయిన్ ,డిప్యూటీ డిఎంహెచ్వో గీతా వానిల పై ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజలు వీధి కుక్కల బారిన పడకుండా ఏం చర్యలు తీసుకుంటున్నారని ప్రశ్నించారు.ప్రసవాల రిజిస్టర్ ను ఆమె పరిశీలిస్తూ తక్కువ ప్రసవాలు కావడంపై ప్రశ్నించారు.బాగా అభివృద్ధి చెందిన మిర్యాలగూడ లాంటి ప్రాంతంలో మాత ,శిశు మరణాల సంఖ్య ఎక్కువగా ఉండడం, అదేవిధంగా ప్రజలు ప్రైవేట్ ఆస్పత్రులు, ఆర్ఎంపీల వద్దకు వెళ్లడం బాధాకరమని అన్నారు. డిసెంబర్ నెలకు సంబంధించిన ప్రసవాల తేదీల రిజిస్టర్ నుపరిశీలించారు.ప్రసవాల శాతం తక్కువగా ఉండడం ఆమె గమనించారు. ప్రభుత్వ ఆస్పత్రి ద్వారా మంచి సేవలు అందిస్తే ప్రజలు ప్రైవేట్ హాస్పటల్లకు ఎందుకు వెళతారని ప్రశ్నించారు.అనంతరం జిల్లా కలెక్టర్ మిర్యాలగూడ పట్టణంలోని ప్రకాష్ నగర్ లో ఉన్న పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ప్రధాన రహదారిలో ఇరుకైన గదుల్లో నిర్వహించడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేస్తూ ప్రభుత్వం పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేసినప్పటికీ ఇంకా ఎందుకు నిర్మాణాన్ని చేపట్టలేదని ఈ ఈ ని,కాంట్రాక్టర్ ను ప్రశ్నించారు. తక్షణమే యుపిహెచ్సి భవన నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అదేవిధంగా ఎన్ ఎస్ పి ఉపిహెచ్ సి నిర్మాణాలను తక్షణమే చేపట్టవలసిందిగా ఆదేశించారు. పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డెలివరీల సంఖ్య, అవుట్ పేషెంట్లు, సర్జరీలు, ఇన్ పేషెంట్లు తదితర అన్ని వివరాలను యు పి హెచ్ సి డాక్టర్ ద్వారా అడిగి తెలుసుకున్నారు. ఆ తర్వాత మిర్యాలగూడ సబ్ కలెక్టర్ కార్యాలయంలో ధరణి పెండింగ్ కేసులపై ఆమె సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్, తహసిల్దారు హరితో సమీక్షించారు.పెండింగ్ దరఖాస్తుల పరిష్కారం వేగవంతం చేయాలని సూచించారు.అవంతిపురం ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రంలో దాన్యం తడిసినందున తీసుకోవడం లేదని కొంతమంది రైతులు జిల్లా కలెక్టర్ దృష్టి తీసుకురాగా, వెంటనే జిల్లా వ్యవసాయ ,పౌరసరఫరాల శాఖ అధికారులతో మాట్లాడి సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారిని అవంతిపురం పంపించి వివరాలు తెలుసుకుని ధాన్యం నాణ్యత ప్రమాణాల ఆధారంగా వెంటనే కొనుగోలు చేయాలని ఆదేశాలు జారీ చేశారు.అనంతరం జిల్లా కలెక్టర్ మిర్యాలగూడ ఏరియా ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేశారు. అక్కడ లేబర్ రూమ్, జనరల్ వార్డ్ లను తనిఖీ చేసి ఆసుపత్రిలో నిర్వహిస్తున్న డెలివరీలు, తదితర అంశాలపై ఆసుపత్రి సూపరింటిండెంట్ శ్రీనివాస్ సమ్మర్ద్ తో మాట్లాడారు .మాత శిశు మరణాలు సంభవించకుండా పౌష్టికాహారం తీసుకోవడం,పరీక్షలను సకాలంలో చేయించుకోవడం పై గర్భిణీ స్త్రీలు, తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని చెప్పారు. ప్రైవేట్ ఆస్పత్రి నుండి రోగం ముదిరిన తర్వాత చివరిక్షణంలో ప్రభుత్వాసుపత్రులకు వస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందని,అలాంటి రోగులను ప్రైవేట్ ఆసుపత్రులు పంపకుండా చూడాలని ,వాటిని నియంత్రించాలని ఆదేశించారు. ప్రజలు ప్రైవేట్ ఆస్పత్రి వైపు వెళ్లకుండా మంచి వైద్య సేవలను అందించి ప్రభుత్వ ఆసుపత్రుల పట్ల నమ్మకాన్ని పెంపొందించాలని






పునరుద్ధాటించారు. మిర్యాలగూడ ఏరియా ఆసుపత్రిలో 100 డెలివరీలు అవుతున్నాయనితెలుసుకొని ఆసుపత్రి లో 400 వరకు డెలివరీలు నిర్వహించే అవకాశం ఉందని, అందువలన డెలివరీల సంఖ్యను పెంచాల్సిన అవసరం ఉందని ఆమె ఆసుపత్రి సూపరింటీండెంట్ ను,డిప్యూటీ డిఎంహెచ్ఓ లను ఆదేశించారు. ఇందుకోసం అవసరమైతే ఏరియా ఆసుపత్రిలో మరిన్ని సౌకర్యాలను కల్పిస్తామన్నారు. ఇటీవల రాష్ట్రప్రభుత్వం ఏరియా ఆసుపత్రికి ఆధునాతన 108 అంబులెన్స్ వాహనాలను ఏర్పాటు చేయడం జరిగిందని ,అయితే వాటిని పేద రోగులకు మాత్రమే ఏర్పాటు చేయాలని, ఒకవేళ అలా కాకుండా ప్రైవేట్ కు పంపినట్లయితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఆస్పత్రి లో కాన్పుల వార్డులో రోగుల సహాయకులు పూర్తి పరిశుభ్రత పాటించడం, హ్యాండ్ వాష్ చేసుకున్న తర్వాతనే లోపలికి అనుమతించాలని ఈ సందర్భంగా కలెక్టర్ సూచించారు.అనంతరం జిల్లా కలెక్టర్ జనరల్ వార్డు ను సందర్శించి డాక్టర్లందరూ అన్ని వార్డులలో తప్పనిసరిగా నూరు శాతం హాజరు ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. లేనట్లయితే అవసరమైతే బయోమెట్రిక్ విధానాన్ని అమలు చేస్తామని ఆమె ఈ సందర్భంగా తెలిపారు.మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్, డిప్యూటీ డి ఎం హెచ్ ఓ గీతావాణి,, ఆసుపత్రి వైద్యులు, తదితరులు ఉన్నారు.జారీ చేసిన వారు సహాయ సంచాలకులు, సమాచార శాఖ, నల్గొండమిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్ మిర్యాలగూడ తాసిల్దార్ హరి ఎంపీడీవో శర్మ తదితరులు ఉన్నారు జారీ చేసిన వారు సహాయసంచాలకులు సమాచారం నల్గొండ

# రైతులకు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సీజనల్ పంటలపై అవగాహన

**కొడిమ్యాల:డిసెంబర్31(తెలుగు వెలుగు).**

కొడిమ్యాల మండలంలోని పూడూరు రైతు వేదికలో ప్రతి మంగళవారం నిర్వహించే రైతు నేస్తం కార్యక్రమం వీడియో కాన్ఫారెన్స్ జరిగింది.పుట్ట గొడుగుల పెంపకం మరియు వాటి లాభాల గురించి శాస్త్రవేత్తలు వివరించడం జరిగింది.పుట్ట గొడుగుల మార్కెటింగ్ సంబంధించి ఇతర సందేహాలను శాస్త్రవేత్తలతో వెల్మల రామిరెడ్డి అను రైతు అడిగి తెలుసుకున్నారు.ప్రతి మంగళవారం జరిగే రైతు నేస్తం కార్యక్రమంలో రైతులు తమకున్న సందేహాలను నేరుగా శాస్త్రవేత్తలతో అడిగి తెలుసుకునే అవకాశం కలదు.దీనిలో వ్యవసాయ అధికారి జ్యోతి ఏఈఓ లు రాజేష్,శ్రీలత,గ్రీష్మ మరియు రైతులు పాల్గొన్నారు.



# హత్నూర మండలం లింగాపూర్ గ్రామంలో పరామర్శించిన

## పిసిసి ప్రధాన కార్యదర్శి, కాంగ్రెస్ పార్టీ నర్సాపూర్ నియోజకవర్గ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి

**తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి**

హత్నూర మండలం లింగాపూర్ గ్రామంలో పర్యటించిన పిసిసి ప్రధాన కార్యదర్శి, కాంగ్రెస్ పార్టీ నర్సాపూర్ నియోజకవర్గ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి గత కొద్దీ రోజుల క్రితం గుండె పోటుతో మరణించిన అంతరం మల్లేశం కుటుంబాన్ని పరామర్శించడం జరిగింది. తోట్ల చిన్న మల్లేశం గుండె పోటుతో వారం రోజుల క్రితం మరణించడం జరిగింది వారి కుటుంబాన్ని నేడు పరామర్శించడం జరిగింది. నిన్న గుండెపోటుతో మరణించిన 8 వ వార్డు సభ్యులు బండాళ్ళ మాణయ్య కి నివాళులు అర్పించి వారి కుటుంబానికి అండగా ఉంటానని మాట ఇవ్వడం జరిగింది.




# హుజురాబాద్ ప్రాంత ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు..

## "టీవీర్ పౌల్ట్రీస్ అండ్ ఆర్గానిక్స్"

## చైర్మన్..టి.వెంకట రెడ్డి,వర్షిత్ రెడ్డి,

**తెలుగు వెలుగు**

కరీంనగర్ హుజురాబాద్ పట్టణలోగల "టీవీర్ పౌల్ట్రీస్ అండ్ ఆర్గానిక్స్" షాప్ నే"%చీ%4", మున్సిపల్ కాంప్లెక్స్ ,ఎల్ఐసి ఆఫీస్ రోడ్ లో గల కోళ్ల, పశువుల దాన వినియోగదారులకు,శ్రేయోభిలాషులకు, హుజురాబాద్ ప్రాంత ప్రజలకు "టీవీర్ పౌల్ట్రీస్ అండ్ ఆర్గానిక్స్" చైర్మన్..తూము.వెంకట రెడ్డి,వర్షిత్ రెడ్డిలు, ఆంగ్ల నూతన సంవత్సర శుభాకాంక్షలు,తెలియజేశారు..



# హుజురాబాద్ ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు

## మున్సిపల్ చైర్పర్సన్ గందె రాధిక శ్రీనివాస్..

**తెలుగు వెలుగు ప్రతినిధి కరీంనగర్ డిసెంబర్ 31**

కరీంనగర్ జిల్లా హుజూరాబాద్ ప్రాంత ప్రజలకు బల్దియా చైర్ పర్సన్ గందె రాధిక శ్రీనివాస్ నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలియజేశారు.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... గడిచిన క్షణాన్ని స్మరిస్తూ..రాబోయే క్షణాన్ని ఊహిస్తూ..ఉదయించే ఉషస్సుల కోసం ఎదురుచూస్తూ నూతన సంవత్సరంలోకి అడివిడుతున్న ప్రాంత ప్రజలు ఆయుధ ఆరోగ్యాలతో సంతోషంగా ఉండాలని ఆకాంక్షించారు...



# నిషేధిత ఆల్ప్రాజోలం డ్రగ్

# అక్రమ రవాణాను ఛేదించిన

**సంగారెడ్డి జిల్లా సిసియస్, గుమ్మడిదల పోలీసులు.. సుమారు రూ 3.5 లక్షల విలువ గల 350 గ్రాముల ఆల్ప్రాజోలం, ఒక బైక్, 4-సెల్ ఫోన్ లు సీజ్.. పోలీసుల అదుపులో నిందితుడు వివరాలు వెల్లడించిన జిల్లా ఎస్పీ శ్రీ చెన్నూరి రూపేష్.**

**సంగారెడ్డి జిల్లా. తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి**




ఈ సందర్భంగా సంగారెడ్డి జిల్లా పోలీసు కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్ నందు జిల్లా ఎస్పీ శ్రీ చెన్నూరి రూపేష్ ఐపియస్. గారు మాట్లాడుతూ.. నమ్మదగిన సమాచారం మేరకు ఈ రోజు తేది: 31.12.2024, నాడు ఉదయం అందాజ 11 గంటల సమయంలో సిసియస్, గుమ్మడిదల పోలీసులు గుమ్మడిదల టోల్ ప్లాజా వద్ద వాహనాల తనిఖీ నిర్వహిస్తుండగా గుమ్మడిదల వైపు నుండి అనుమానాస్పదంగా వస్తున్న ఒక బైక్ (నెంబర్ లేనిది)ను ఆపి తనిఖీ చేయగా అట్టి వ్యక్తి వద్ద 350 గ్రాముల నిషేధిత ఆల్ప్రాజోలం గుర్తించడం జరిగింది. నిందితుని వివరాలు తెలుసుకొనగా డోల్లూరి సాయిలు ఏ రాజు తండ్రి కిష్టయ్య, వయసు: 51 సంవత్సరాలు, కులము: గౌడ్స్, వృత్తి: కల్లు వ్యాపారము, నివాసము హౌస్ నెంబర్ 2-41, గడి పెద్దాపురం గ్రామం, అల్లాదుర్గం మండల్, సంగారెడ్డి జిల్లా. అని తెలిపినాడు.వివరాలలోకి వెళితే: నిందితుడు %ూా%4- సాయిలు ఏ రాజు అదే గ్రామానికి చెందిన గౌడ సంఘం సొసైటీలో కళ్ళు డిపోను లీజుకు తీసుకొని కళ్ళు వ్యాపారం చేస్తున్నాడు. ఎలాగైనా తప్పుడు మార్గంలో అధిక డబ్బులు సంపాదించాలని నిర్ణయించుకొని అతని చిన్న నాన్న అయినటువంటి %ూా%3- లింగన్నగారి నారాయణమూర్తికి చెప్పగా, నారాయణమూర్తి అతనికి తెలిసిన వ్యక్తి %ూా%2- అశోక్ గౌడ్, గ్రామం: ముదిమాణిక్యం అను వ్యక్తి ఆల్ప్రాజోలం అమ్ముతాడని, అట్టి ఆల్ప్రాజోలం మనం కూడా తీసుకొని ఎక్కువ ధరకు అమ్మి, అధిక డబ్బులు సంపాదించవచ్చు అని సాయిలు ఏ రాజుతో చెప్పి %ూా%3- లింగన్నగారి నారాయణమూర్తి %ూా%2- అశోక్ గౌడ్ నుండి 350 గ్రాముల ఆల్ప్రాజోలం తీసుకొని వచ్చి, %ూా%1-సాయిలు ఏ రాజుకు తేదీ: 31.12.2024 నాడు ఉదయం అందజ 8 గంటలకు ఇవ్వగా, అట్టి 350 గ్రాముల ఆల్ప్రాజోలంను ఎక్కువ ధరకు అమ్ముకుందామని సాయిలు ఏ రాజు తన రిజిస్ట్రేషన్ లేని హీరోహోండా గ్లామర్ బైక్ పై హైదరాబాద్ కు బయలుదేరి వెళుతుండగా సిసియస్-సంగారెడ్డి, గుమ్మడిదల పోలీసులు గుమ్మడిదల టోల్ ప్లాజా వద్ద అదుపులోనికి తీసుకోవడం జరిగింది. పై నిందితులు %ూా%3-నారాయణమూర్తి, %ూా%2- అశోక్ గౌడ్ లను కూడా అదుపులోకి తీసుకొనగా %ూా%1- (గుర్తు తెలియని వ్యక్తి నివాసం పటాన్ చెర్వు) పరాలరీలో ఉన్నాడు. విచారణలో తెలిసినది ఏమనగా %ూా%2- అశోక్ గౌడ్ కు ఒక గుర్తుతెలియని వ్యక్తి %ూా%1తో ఫోన్లో పరిచయం ఏర్పడి, ముత్తంగి వద్దకు వచ్చి ఆల్ప్రాజోలం అమ్మి వెళ్ళేవాడు అని తెలుస్తుంది. అట్టి ఆల్ప్రాజోలం పౌడర్ విలువ రూపాయలు: 3,50,000/- లు ఉంటుంది. క్రైమ్ నెంబర్ 231/2024 సెక్షన్ 8(%ఆ) తీ/ష 22(ఆ%), 29 ఆఫ్ %చీణూా ూాషీ% గుమ్మడిదల పోలీసు స్టేషన్ నందు కేసు నమోదు చేసి విచారణ ప్రారంభించడం జరిగింది.

**నిందితులు వివరాలు:**

%ూా%-1 తెలియని అపరాధి (పరాలరీలో ఉన్నాడు)

%ూా%-2 కలాలి అశోక్ గౌడ్ తండ్రి చంద్రయ్య, వయస్సు: 46 సంవత్సరాలు, కులం: గౌడ్, వృత్తి: కుల వృత్తి, నివాసం ముదిమాణిక్యం, పుల్కల్ మండలం, సంగారెడ్డి జిల్లా.

%ూా%-3 లింగన్నగారినారాయణమూర్తి గౌడ్ తండ్రి లింగయ్య, వయస్సు: 50 సంవత్సరాలు, కులం: గౌడ్, వృత్తి: వ్యవసాయం, నివాసం: తారెల్మ గ్రామం, అందోలు మండలం, సంగారెడ్డి జిల్లా.

%ూా%-4 డొల్లూరి సాయిలు ఏ రాజు తండ్రి కిష్టయ్య, వయస్సు: 51 సంవత్సరాలు, కులం: గౌడ్, వృత్తి: వ్యవసాయం, నివాసం గడిపెద్దాపురం గ్రామం, అల్లదుర్గం మండలం, మెదక్ జిల్లా.

**జిల్లా ప్రజలకు విజ్ఞప్తి:**

ఆల్ప్రాజోలం కలిపిన కల్లు స్లో పాయిజన్ వంటిది, అనేక మంది యువకులు/విద్యార్థులు డ్రగ్స్/గంజాయి మాదకద్రవ్యాలకు అలవాటు పడి, వివిధ రకాల నేరాలు చేయడం మరియు ఇతర సంఘ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడడం జరుగుతుంది. ఈ డ్రగ్ మహమ్మారి మత్తులో అనేక మంది విద్యార్థులు తమ భవిష్యత్తును పాడు చేసుకుంటున్నారు, వారిని నమ్మిన అనేక కుటుంబాలు రోడ్డున పడుతున్నాయి. కావున యువత/విద్యార్థులు డ్రగ్స్/గంజాయి బారిన పడవద్దని సంగారెడ్డి జిల్లా పోలీసు శాఖ, %ఙ+- చీూాదీ%, పోలీసుల విజ్ఞప్తి.జిల్లా ప్రజలకు తెలియజేయునది ఏమనగా మీ పరిసర ప్రాంతాలలో ఏదైనా అనుమానిత, రహస్య కార్యకలాపాలు జరుగుతున్నట్లు గుర్తించినట్లైతే వెంటనే జిల్లా పోలీసులకు %ం-ఛ్షిఎ% నెంబర్ 8712656777 కు సమాచారం అందించాలని సూచించారు. సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయి. సంఘవ్యతిరేక కార్యకలాపాలకు అడ్డుకట్ట వేసి, డ్రగ్ ఫ్రీ జిల్లాగా మార్చడంలో మీవంతు పాత్ర ఉండాలని ఎస్పీ జిల్లా ప్రజలకు సూచించారు.ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ ఎ.సంజీవ రావ్, పటాన్ చెర్వు డియస్పి రవీందర్ రెడ్డి, సిసియస్ ఇన్స్పెక్టర్ శివ కుమార్, జిన్నారం ఇన్స్పెక్టర్ నయీముద్దీన్ సిసియస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా ప్రజలందరికీ 2025 నూతన సంవత్సర శుభాకాంక్షలు

## జిల్లా కలెక్టర్ ఎం.మనుచౌదరి

**సిద్దిపేట తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి :-**

**31 డిసెంబర్ 2024**



జిల్లా కలెక్టర్ ఎం.మనుచౌదరి జిల్లా ప్రజలందరికీ 2025 నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. 2025 సంవత్సరంలో జిల్లాలోని ప్రజలందరు సుఖ, సంతోషాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. ప్రజల సంక్షేమం కోసం ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు అర్హులైన చిట్ట చివరి కుటుంబం వరకు చేరేలా అన్ని శాఖల అధికారుల సమిష్టి కృషితో ముందుకు వెళ్తామని పేర్కొన్నారు. ఈ నూతన సంవత్సరంలో ప్రతి ఒక్కరి జీవితాలు ఆనందమయం కావాలని ఆకాంక్షించారు.

# నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన

## కోరం కనకయ్య

**భద్రాద్రి కొత్తగూడెం తెలుగు వెలుగు**



ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య గారు నూతన సంవత్సర సందర్భంగా ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. గడచిన సంవత్సరంలో అనుభవించిన కష్టసుఖాలను, జరిగిన మంచి చెడులను గుర్తు తెచ్చుకొని, వాటిలో ఉన్న మంచిని మాత్రమే స్వీకరించి కొత్త సంవత్సరాన్ని సంతోషంగా ఆహ్వానించాలని ఆయన పిలుపునిచ్చారు."నూతన సంవత్సరం మనకు కొత్త అవకాశాలు, కొత్త ఆశలు, మరియు మరిన్ని విజయాలను తీసుకురావాలని కోరుకుంటున్నాను. గడచిన ఏడాది లో ఎన్ని కష్టాలు వచ్చినా, వాటి నుంచి నేర్చుకున్న పాఠాలను మన జీవితంలో అమలు చేయండి. ఈ నూతన సంవత్సరంలో ప్రతి ఒక్కరికీ శాంతి, ఆనందం మరియు విజయాలు రావాలని ఆకాంక్షిస్తున్నాను," అని కోరం కనకయ్య గారు పేర్కొన్నారు.ప్రజల అభివృద్ధి కోసం తన కృషిని కొనసాగిస్తానని, ఎప్పుడూ వారి పక్కన ఉంటానని ఆయన చెప్పారు.

# నూతన సంవత్సర శుభాకాంక్షలు

**తెలుగు వెలుగు ప్రతినిధి కరీంనగర్ డిసెంబర్ 31**



కరీంనగర్ జిల్లా హుజురాబాద్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు,హనుమాన్ దేవస్థానం చైర్మన్,కొలిపాక శంకర్ హుజురాబాద్ పట్టణ ప్రజలకు,కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు ఆంగ్ల నూతన సంవత్సరమును పురస్కరించుకుని శుభాకాంక్షలు తెలియజేశారు..

# ప్రధానోపాధ్యాయులు మహిపాల్ గారు విద్యార్థులకు అందించిన సేవలు చిరస్మరణీయమైనవి

## సదాశివపేట మండల విద్యాధికారి యన్ .శంకర్

**(సంగారెడ్డి జిల్లా తెలుగు వెలుగు ప్రతినిధి సదాశివపేట )**

పద్మనాభ ఏడేడ్ పాఠశాల సదాశివపేట నందు ప్రధానోపాధ్యాయులు శ్రీ మోముల మహిపాల్ గారి ఉద్యోగ విరమణ కార్యక్రమంలో మండల విద్యాధికారి పాల్గొనడం జరిగింది.ఇట్టి కార్యక్రమంలో మహిపాల్ గారు పాఠశాలకు చేసిన సేవలకుగాను, ఎందరో విద్యార్థుల ఉత్తమ భవిష్యత్తుకు బాటలు వేశాలని కొనియాడారు. సెలవులు పెట్టుకోకుండా విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో నిమగ్నమైన శ్రీ యం. మైపాల్ గారిని అభినందించారు. భవిష్యత్తులో వారు ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు .ఈ కార్యక్రమంలో మాజీ మండల విద్యాధికారులు ,గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు, వివిధ సంఘాల నాయకులు , వారి బంధువులు ,విద్యార్థులు పాల్గొనడం జరిగింది.




# ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కును అందజేసిన

## మాజీ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్ రెడ్డి

**తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి నారాయణఖేడ్ డిసెంబర్ 31**

నారాయణఖేడ్ నియోజకవర్గం మనూర్ మండలం ఎల్గోయి గ్రామానికి చెందిన షబ్బీర్ మియా గారి ఆసుపత్రి వైద్య ఖర్చుల కొరకు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా మంజూరైన 60,000 రూపాయల చెక్కును లబ్ధిదారులకు అందజేసిన నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహా రెడ్డి భూపాల్ రెడ్డి వారితోపాటు మండల పార్టీ అధ్యక్షులు విఠల్ రావు పటేల్, మాజీ జెడ్పిటిసి ఆంజనేయులు సేట్, మాజీ వైస్ ఎంపీపీ సాయి రెడ్డి, నాయకులు సమీ, వడ్ల సంగన్న, అఫ్జల్, నాగిరెడ్డి, విట్టల్, మహమ్మ, రఫీ, మహమ్మద్ తదితరులు ఉన్నారు.



# ఇల్లందు సబ్ జైలు సందర్శించిన

## ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి చంద్రిక రెడ్డి

**భద్రాద్రి కొత్తగూడెం తెలుగు వెలుగు బ్యూరో**

ఇల్లందు సబ్ జైలు ను ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి చంద్రిక రెడ్డి గారు సందర్శించారు. జైలు అధికారులతో సమావేశమైన ఆమె, ఖైదీల స్థితిగతులను సమీక్షించి, వారి అవసరాలను పరిశీలించారు.ఈ సందర్భంగా జైలు పరిసరాలు, ఖైదీలకు అందుతున్న ఆహార వసతులు, ఆరోగ్య సేవలు మరియు శిక్షణా కార్యక్రమాల గురించి ఆమె వివరాలు తెలుసుకున్నారు. జైలులో ఖైదీలతో ప్రత్యేకంగా మాట్లాడి, వారి సమస్యలను అడిగి తెలుసుకున్న ఆమె, జైలు వసతులను మెరుగుపరిచేందుకు తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

**ఆమె కీలక సూచనలు:**

1. ఖైదీల పునర్వాసనకు సంబంధించి శిక్షణా కార్యక్రమాలను విస్తృతంగా అమలు చేయాలని. 2. "జీవితంలో మార్పుకు అవకాశం కల్పించడం ప్రభుత్వ బాధ్యత" అని పేర్కొన్నారు. 3. ఖైదీలకు మెనూ ప్రకారం భోజనం అందుతున్నాయో లేదో తనిఖీ చేశారు. 4. ఆర్థికంగా వెనుకబడి ఉన్న ఖైదీలకు ఫ్రీ లీగల్ ఏయిడ్ క్లినిక్ ద్వారా న్యాయసహాయం అందించేందుకు వకీలను నియమిస్తామని చెప్పారు.జైలును సందర్శించేటప్పుడు సిబ్బందితో కూడా మాట్లాడి, వారి పనితీరుపై సూచనలు చేశారు.

**ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు:**

జైలు సూపరింటెండెంట్ ఎన్. చంద్రశేఖర్, హెడ్ వార్డెన్ సిహెచ్. భజరంగ రాజు, సబ్జైలు సిబ్బంది కే. శ్రీనివాస్, శ్రీ శాంతి స్వరూప్, టి. నవీన్, లీగల్ ఎయిడ్ న్యాయవాదులు ఉమామహేశ్వరరావు, కీర్తి కార్తిక్ మరియు కోర్టు సిబ్బంది తదితరులు.



# బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తను పరామర్శించిన

## మాజీ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్ రెడ్డి

**తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి నారాయణఖేడ్ డిసెంబర్ 31**

నారాయణఖేడ్ మండలం చాప్ట(కే ) గ్రామానికి చెందిన మాజీ వార్డు మెంబర్ నాగప్ప ఇటీవల మరణించిన విషయం తెలుసుకొని వారి ఇంటికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి ధైర్యాన్ని చెప్పిన నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహా రెడ్డి భూపాల్ రెడ్డి వారితోపాటు మండల తాజా మాజీ జడ్పీటీసీ లక్ష్మీబాయి రవీందర్, నాయక్ మాజీ సర్పంచ్ సంగప్ప, నాయకులు పిరప్పా, హనుమారెడ్డి, శంకర్ నాయక్,రమేష్, తుకారామ్ తారా సింగ్ తదితరులు ఉన్నారు.



# అనాధ శవానికి అంత్యక్రియలు నిర్వహించిన ఎమ్ డి ఆర్ ఫౌండేషన్.

**తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి**

సంగారెడ్డి జిల్లా పటాన్చెరువు మండలం రుద్రారం గ్రామ బస్టాండ్ సమీపంలో భిక్షాటన చేసుకునే ఒక వృద్ధుడు నాలుగు రోజుల క్రితం ఎటువంటి స్పందన లేకుండా చూసిన స్థానికుల ద్వారా పోలీసులకు సమాచారం అందించగా, పోలీసులు 108 అంబులెన్స్‌ను పిలిపించి వైద్యులను పంపారు. వైద్యులు అతను మృతిచెందినట్లు నిర్ధారించారు. ఆ వృద్ధుడికి సంబంధించిన బంధువులు ఎవరూ రాకపోవడంతో, %వీణ=% ఫౌండేషన్ తన సామాజిక బాధ్యతగా భావించి అన్ని ఏర్పాట్లు చేసి, అతనికి శాస్త్రోక్తంగా అంత్యక్రియలు నిర్వహించింది.



# మన్మోహన్ భార్య గురుశరణ్ కౌర్‌కు భద్రత కొనసాగింపు

## కేంద్రం కీలక ప్రకటన విడుదల

**న్యూఢిల్లీ,డిసెంబర్31తెలుగు వెలుగు:**



ఇటీవల మృతి చెందిన మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ భార్యకు జడ్ ప్లస్ భద్రత కొనసాగించడంపై కేంద్ర ప్రభుత్వం మంగళవారం కీలక నిర్ణయం తీసుకుంది. మన్మోహన్ సింగ్ భార్య గురుశరణ్ కౌర్‌కు జడ్ ప్లస్ భద్రతను ఇకపై కొనసాగించాలని నిర్ణయించినట్లు కేంద్ర ప్రభుత్వం మంగళవారం స్పష్టం చేసింది. గురుశరణ్ కౌర్ విషయంలో జెడ్ ప్లస్ కేటగిరీ కింద సీఆర్‌పీఎఫ్ రక్షణ కొనసాగిస్తుందని వెల్లడించింది. అయితే ఆమె ప్రాణాలకు ముప్పునకు సంబంధించిన అంశంపై సమీక్ష తర్వాత నిర్వహిస్తామని తెలిపింది. ఈ రక్షణలో ఉన్నవారందరికీ భద్రత కొనసాగుతుందని వెల్లడించింది. సాధారణ ప్రక్రియలో భాగంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు వివరించింది. 92 ఏళ్ల మన్మోహన్ సింగ్.. వృద్ధాప్య సంబంధిత అనారోగ్య సమస్యలతో డిసెంబరు 26వ తేదీన ఢిల్లీలోని ఎయిమ్స్‌లో తుదిశ్వాస విడిచిన సంగతి తెలిసిందే. 1990వ దశకంలో ప్రధాని పీవీ నరసింహారావు కేబినెట్‌లో ఆర్థిక మంత్రిగా ఆయన పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. దీంతో దేశంలో ఆర్థిక సరళీకరణ శకానికి ఆయన నాంది పలికారు. ఆయన అంత్యక్రియలు శనివారం రాజ్‌ఘాట్ సమీపంలోని నిగంబోధ్ ఘాట్‌లో ప్రభుత్వం అధికారిక లాంఛనాలతో అంత్యక్రియలు నిర్వహించింది. ఇక మన్మోహన్ సింగ్ స్మారకంపై అటు అధికార బీజేపీ, ఇటు ప్రతిపక్ష కాంగ్రెస్ పార్టీల మధ్య విమర్శ, ప్రతి విమర్శలు చోటు చేసుకున్నాయి.

# కరీంనగర్ లో సర్దార్ రవీందర్ సింగ్ ప్రచారం..

**తెలుగు వెలుగు ప్రతినిధి కరీంనగర్ డిసెంబర్ 31**

మంగళవారం నగరంలోని పలు ప్రయివేట్ విద్యాసంస్థలలో సర్దార్ రవీందర్ సింగ్ తన ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించిన ప్రచారంలో మాజీ మేయర్ రవీందర్ సింగ్ మాట్లాడుతూ..ఈ ఉమ్మడి నాలుగు జిల్లాల పరిధిలో ఉన్నటువంటి పట్టభద్రులు నన్ను దీవించి గెలిపించాలని వారు కోరారు. ఈ ఎమ్మెల్సీ ఎన్నికలలో పోటీ కోసం వచ్చే నాయకుల పట్ల అందరూ అప్రమత్తంగా ఉండాలని వారు అన్నారు. ఎందుకంటే ఈరోజు కొందరు కేవలం తమ వ్యాపారాల కోసమే ముందుకు వచ్చి ఎన్నికలలో పోటీ ముందుకు వస్తున్నారు కానీ నేను మాత్రం విద్యార్థి దశనుండి పేద బడుగు బలహీన వర్గాల కోసం పనిచేస్తున్నాను కౌన్సిలర్‌గా, కార్పోరేటర్ గా, మేయర్ ఎప్పుడూ అవకాశం వచ్చిన ప్రజలకు దగ్గర ఉండి వారికి కావల్సిన మౌలిక వసతుల కల్పన కోసం పని చేశానని వారు అన్నారు. కరీంనగర్ ప్రజల కోసం రూపాయి పథకాలు రూపొందించడం జరిగిందని వారు అన్నారు.ఇప్పుడు నన్ను ఎమ్మెల్సీగా గెలిపిస్తే ఈ నాలుగు జిల్లాలో ఉన్న పట్టభద్రులకు కేవలం ఒక్క రూపాయికే హెల్త్ ఇన్సూరెన్స్ పథకం తీసుకువస్తాను అని వారు అన్నారు.కార్యక్రమంలో జిల్లా యోగ అసోసియేషన్ జిల్లా ఉపాధ్యక్షుడు కన్న కృష్ణ, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు గుంజపడుగు హరిప్రసాద్, శాతవాహన యునివర్సిటీ జెఎసి చైర్మన్ చైతన్య, తదితరులు ఉన్నారు





# నూతన సంవత్సరం సందర్భంగా వితంతువు మహిళలకు చీరలు పంపిణీ చేసిన

## డీసీసీ ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి

**తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి నారాయణఖేడ్ డిసెంబర్ 31**

నారాయణఖేడ్ మున్సిపల్ పట్టణంలోని స్వర్గీయ పీకేఆర్ స్వగృహంలో నూతన సంవత్సరం సందర్భంగా వితంతువు బీద మహిళలకు చీరలు పంపిణీ చేసి దాతృత్వం చాటుకున్న లిడీసీసీ ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి అలాగే నియోజవర్గ ప్రజలకు కార్యకర్తలకు బంధుమిత్రులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.వారితోపాటు మండల నాయకులు సైమన్.శివాజి పటేల్.మాజీ ఎంపీటీసీ అర్జున్.సామెల్ సర్.పాండు రంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు .





# సీఎంతో చర్చల్లో రహస్యమేమీ లేదు

## అంతా బహిరంగంగానే సినీ ప్రముఖుల భేటీ

## కెటిఆర్ వ్యాఖ్యలపై దిల్‌రాజ్ ఆవేదన

**హైదరాబాద్,డిసెంబర్31తెలుగు వెలుగు:**

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తో జరిగిన తెలుగు చిత్ర పరిశ్రమ సమావేశంపై మాజీ మంత్రి కేటీఆర్ చేసిన వ్యాఖ్యలు బాధాకరమని ఫిల్మ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఎఫ్‌డీసీ ఛైర్మన్ దిల్ రాజు అన్నారు. సిఎం రేవంత్‌తో జరిగిన సమావేశం అందరికి తెలిసిందేనని అన్నారు. ఇందులో రహస్యం ఏదీ లేదని అంటూ..ఈ మేరకు ఆయన ట్వీట్ చేశారు. 'సీఎంతో జరిగిన సమావేశం ఒకరిద్దరితో చాటుమాటున జరిగిన వ్యవహారం కాదు.. అందరికీ తెలిసే జరిగింది. తెలుగు చిత్రపరిశ్రమ బాగోగుల గురించి అత్యంత స్నేహపూర్వకంగా, ఎలాంటి దాపరికాలు లేకుండా జరిగిన ఈ సమావేశం పట్ల చిత్రపరిశ్రమ చాలా సంతృప్తిగా ఉంది. తెలంగాణ అభివృద్ధి పయనంలో చిత్రపరిశ్రమ భాగస్వామ్యాన్ని గుర్తించి.. రాష్ట్రాభివృద్ధికి, సామాజిక సంక్షేమానికి, మా బాధ్యతగా తగిన సహకారం అందజేయాలని సీఎం కోరారు. హైదరాబాద్‌ను గ్లోబల్ ఎంటర్‌టైన్‌మెంట్ హబ్‌గా తీర్చిదిద్దాలనే సీఎం బలమైన సంకల్పాన్ని చిత్రపరిశ్రమ ప్రతినిధులుగా మేమందరం స్వాగతించాం. అనవసర వివాదాల్లోకి చిత్ర పరిశ్రమను లాగి, పరిశ్రమకు లేనిపోని రాజకీయాలను ఆపాదించొద్దని మా మనవి. రాజకీయ దాడి, ప్రతిదాడులకు దయచేసి పరిశ్రమను వాడుకోవద్దని అందరినీ కోరుతున్నాం. లక్షలాది మందికి జీవనోపాధి కల్పిస్తోన్న చిత్ర పరిశ్రమకు అన్ని ప్రభుత్వాల సహకారం, ప్రజలందరి ప్రోత్సాహం ఎప్పటికీ ఉంటుందని ఆశిస్తున్నాం' అని దిల్ రాజు పేర్కొన్నారు. సోమవారం భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ మాట్లాడుతూ... సినీ నటుడు అల్లు అర్జున్ వ్యవహారంపై మరోసారి స్పందించారు. కేవలం ప్రచారం కోసం, ప్రజా సమస్యల నుంచి దృష్టి మళ్లించేందుకే సినిమా వాళ్ల గురించి సీఎం రేవంత్ రెడ్డి అలా మాట్లాడారని పేర్కొన్నారు. అటెన్షన్, డైవర్షన్ కోసమే సీఎం పాకులాడుతున్నారన్నారు. సీఎం రేవంత్ రెడ్డి.. సినిమా వాళ్లతో సెటిల్ చేసుకొని ఇప్పుడు ఏం మాట్లాడట్లేదని ఆరోపించారు. ఈ నేపథ్యంలో కేటీఆర్ వ్యాఖ్యలపై దిల్ రాజు స్పందించారు.



# డాన్ బాస్కో పాఠశాలలో ఘనంగా నూతన సంవత్సర వేడుకలు.

**తెలుగు వెలుగు న్యూస్ పెద్ద శంకరంపేట్**

పెద్ద శంకరంపేట కేంద్రంలోని డాన్ బాస్కో పాఠశాలలో మంగళవారం ముందస్తు న్యూ ఇయర్ వేడుకలు ఘనంగా నిర్వహించారు.. పాఠశాలలో నీ విద్యార్థులు తరగతి గదులను బెలూన్లతో అందంగా అలంకరించి ముస్తాబు చేశారు.. అనంతరం విద్యార్థులు ఉపాధ్యాయుల సమక్షంలో కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు.. ఈ సందర్భంగా డాన్ బాస్కో ప్రిన్సిపాల్ దీపా స్టీఫెన్ మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా పోటీ పరీక్షలతో పాటు వ్యాయామ.. సంస్కృతిక.. కార్యక్రమాలలో డాన్ బాస్కో విద్యార్థులు ప్రదర్శించిన ప్రతిభ ఎనలేనిదని అన్నారు.. 2024 సంవత్సరం తీపి జ్ఞాపకాలను గుర్తు చేస్తూ విద్యార్థులు తల్లిదండ్రులు ఉపాధ్యాయుల సహకారంతో డాన్ బాస్కో విద్యార్థులు సాధించిన విజయాలను గుర్తు చేసుకున్నారు.. 2025 నూతన సంవత్సరంలో విద్యార్థులు ఆయురారోగ్యాలతో మంచి విజయాలు సాధించాలని ఆశాభావం వ్యక్తం చేశారు.. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు అనిల్.. కిషన్.. మెర్సీ.. స్వరూప రాణి.. ఉదయ.. సవిత.. అన్నపూర్ణ.. స్వప్న.. పర్వీన్.. లక్ష్మీ.. విలాస్ రావు.. సతీష్ రావు.. మయూరి ..లలిత.. జవేరియా నరేష్ ..సుష్మ.. నాగరాణి ..సుహాసిని పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు..





# కొత్త సంవత్సరం అంటే క్లబ్బులు...పబ్బులేనా

## గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ ప్రశ్న

**హైదరాబాద్,డిసెంబర్31తెలుగు వెలుగు:**

కొత్త సంవత్సరం పేరుతో గోవాతో పాటు క్లబ్, పబ్బులకు వెళ్లడమేనా? మన సంస్కృతి అని గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ ప్రశ్నించారు. నూతన సంవత్సర వేడుకలను బ్రిటీష్ పాలకులు మనపై రుద్ది వెళ్లారన్నారు. 'మనకి కొత్త సంవత్సరం జనవరి ఒకటో తారీఖు కాదు. ఉగాది మనకి కొత్త సంవత్సరం. దానినే మన భవిష్యత్తు తరాలకు అలవాటు చేయాలి. నూతన సంవత్సర వేడుకల పేరుతో రాబోయే తరాలకు విదేశీ కల్చర్‌ను అలవాటు చేస్తున్నారు. డిసెంబర్ 31, జనవరి 1న కొత్త సంవత్సరం ఈవెంట్స్ పేరుతో ప్రాణాల మీదికి తెచ్చుకుంటున్నారు'అని రాజాసింగ్ పేర్కొన్నారు.



# ముంబై-నాగ్‌పూర్ మహామార్గ్‌లో భారీగా ట్రాఫిక్ జామ్

## పంచర్ కావడంతో నిలిచిపోయిన 50 ట్రక్కులు, కార్లు

**ముంబై,డిసెంబర్31తెలుగు వెలుగు:**

మహారాష్ట్రలోని ముంబై-నాగ్‌పూర్ సమృద్ధి మహామార్గ్‌లో భారీగా ట్రాఫిక్ నిలిచిపోయింది. సోమవారం రాత్రి 10 గంటల సమయంలో మాలేగావ్, వనోజా టోల్ ఎ÷-లాజా మధ్య హైవేపై ఓ ఐరన్ బోర్డు ఒక్కసారిగా విరిగి కింద పడింది. దీంతో సుమారు 50కి పైగా ట్రక్కులు, కార్లు పంచర్ కావడంతో ఎక్కడికక్కడ ఆగిపోయాయి. ఈ నేపథ్యంలో భారీగా ట్రాఫిక్ జామ్ నెలకొనింది. ఇక, వాహనాలను రోడ్డుపై నుంచి తొలగించకపోవడంతో అర్ధరాత్రి వరకు ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. కాగా, నాగ్‌పూర్-ముంబై మధ్య సమృద్ధి మహా మార్గ్‌ను నిర్మిస్తున్నారు. మొత్తం 701 కిలో మీటర్ల పొడవైన ఈ రహదారిని ప్రస్తుత ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ కళల ప్రాజెక్టుగా చెబుతున్నారు. ఇప్పటికే, ఈ ఎక్స్‌ప్రెస్ వేలో రెండు దశల పనులు వేగంగా పూర్తయ్యాయి. దీంతో 600 కిలో మీటర్లు అందుబాటులోకి రాగా, డిజైన్ లోపాలతో హైవేపై తరచూ ప్రమాదాలు కొనసాగుతున్నాయి.



# మండలి సమావేశం జరపకపోవడం బాధాకరం

## సిఎం రేవంత్ రెడ్డికి మధుసూధనాచారి లేఖ

**హైదరాబాద్,డిసెంబర్31తెలుగు వెలుగు:**

దివంగత మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్‌కు సంతాపం తెలిపే క్రమంలో మండలి సమావేశం ఏర్పాటు చేయకపోవడం విచారకరమని తెలుపుతూ..రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి శాసనమండలి ప్రతిపక్ష నేత సిరికొండ మధుసూదనాచారి బహిరంగ లేఖ రాశారు. మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్‌కు సంతాపం తెలిపేందుకు శాసన మండలిని సమావేశపరచక పోవడం భాధాకరమని మధుసూదనాచారి తన లేఖలో పేర్కొన్నారు. పెద్దల సభకు సుదీర్ఘ కాలం పని చేసిన మన్మోహన్ సింగ్‌కు రాష్ట్రంలోని పెద్దల సభ సంతాపం తెలిపితే సముచితంగా ఉండేదని ఆయన తెలిపారు. ఇది తన అభిప్రాయం కాదు శాసనమండలి హృదయ వేదన అని మధుసూదనాచారి పేర్కొన్నారు. శాసన మండలిని చిన్న చూపు చూడటం తగదు. భవిష్యత్‌లో ఇలాంటి తప్పులు పునరావృతం కాకూడదు అని రేవంత్ రెడ్డికి ఎమ్మెల్యే మధుసూదనాచారి సూచించారు.



# పెరుగుతున్న క్యాన్సర్ పేషెంట్లు

## ప్రభుత్వ పరంగా అందని సంపూర్ణ వైద్యం

## ప్రైవేట్ ఆస్పత్రలకు వెళ్లలేక మృత్యువాత

**విజయవాడ,డిసెంబర్31 తెలుగు వెలుగు:**

ఇటీవలి కాలంలో క్యాన్సర్ రోగుల సంఖ్య రోజురోజుకూ పెరుగు తుండడం కలవరపెడుతున్నది.అందులో చాలా మందికి పూర్తి స్థాయిలో వైద్యం అందక మృత్యువాత పడుతుండడం ఆందోళన కలిగిస్తున్నది. వైద్య చికిత్స కోసం ఖర్చు భరించే స్తోమత లేకపోవడం.. ఇతర ప్రాంతాల్లోని ప్రభుత్వ దవాఖానలకు వెళ్లే పరిస్థితి లేకపోవడం నిరుపేద రోగుల ప్రాణాల మీదకు వస్తున్నది. ఈ నేపథ్యంలో క్యాన్సర్ సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రులు ప్రభుత్వ రంగంలో ఏర్పాటు చేయడం ముఖ్యం. క్యాన్సర్ కారకాలపైనా ప్రజలకు అవగాహన కల్పించాల్సి ఉంది. ఉభయ తెలుగు రాష్ట్రాల్లోక్యాన్సర్ రోగుల సంఖ్యం టేటా పెరుగుతున్నది. ప్రభుత్వ ప్రధాన దవాఖానతోపాటు వివిధ ప్రైవేట్ వైద్యశాలల్లో ఏటా చికిత్స పొందుతున్న రోగులను పరిశీలిస్తే ఈ విషయం స్పష్టమవుతున్నది. గతంతో పోలిస్తే ఇప్పుడు క్యాన్సర్ ఆస్పత్రులు కిటకిటాడుతున్నాయి. అలాగే వ్యాధి ఎంతలా విస్తరిస్తున్నదో నివేదికలను బట్టి అర్థమవుతుంది. క్యాన్సర్ రోగుల సంఖ్య ఏటేటా పెరుగుతున్న క్రమంలో స్థానికంగా ప్రభుత్వ వైద్యం పూర్తి స్థాయిలో అందుబాటులో లేక నిరుపేద రోగులు ఇబ్బందులు పడాల్సి వస్తున్నది. ప్రైవేట్ దవాఖానల్లో చికిత్స చేయించుకుంటే ఆర్థిక భారం తప్పడం లేదు. క్యాన్సర్ సోకిన నిరుపేదలైతే చికిత్స చేయించుకునే స్థోమత లేక, దూర ప్రాంతాల్లో ఉన్న ప్రభుత్వ దవాఖానలకు వెళ్లలేక మృత్యువాత పడుతున్నారు. చికిత్స పొందుతున్న రోగుల్లో ఏటా వేలల్లో మరణాలు సంభవిస్తున్నట్లు వైద్యులు చెబుతున్నారు. క్యాన్సర్ మునుపటిలా ప్రాణాంతకం కాదని, మొదటి దశలో గుర్తించి సరైన వైద్యం చేయించుకుంటే నయమయ్యే అవకాశమున్నదని వైద్య నిపుణులు చెబుతున్నారు. వ్యాధిని ప్రాథమిక స్థాయిలో గుర్తించినప్పుడే ఇది సాధ్యమవుతుంది. ప్రభుత్వ దవాఖానలో పూర్తి స్థాయిలో వైద్యం అందించే పరిస్థితి లేక ప్రైవేట్ క్యాన్సర్ ఆస్పత్రులకు రెఫర్ చేస్తున్నారు. చాలా మంది అక్కడికి వెళ్లలేక వ్యాధిని నిర్లక్ష్యం చేస్తున్నట్లు తెలుస్తున్నది. ప్రైవేట్ దవాఖానల్లో వైద్యం చేయించుకునే



స్థోమత లేక పోవడంతో మహిళలు చాలా మంది క్యాన్సర్ వ్యాధిని పట్టించుకునే పరిస్థితి కనిపించడం లేదు. మహిళల్లో ముఖ్యంగా బ్రెస్ట్ క్యాన్సర్, సర్వైకల్ క్యాన్సర్, ఒరాల్ క్యాన్సర్ వంటి లక్షణాలు కనిపిస్తున్నాయని వైద్యులు చెబుతున్నారు. ఇక పురుషుల్లోనూ స్కిన్, బోన్, గొంతు, స్టమక్, పెద్దపేగు వంటి క్యాన్సర్ లక్షణాలు కనిపిస్తున్నట్టు వైద్యులు చెబుతున్నారు. ఈ లక్షణాలు మహిళల్లోనూ ఎక్కువగానే ఉన్నట్లు తెలుస్తున్నది. క్యాన్సర్ చికిత్స అందించేందుకు వైద్య విధానంలో పలు సేవలు అందుబాటులోకి వచ్చాయి. ముఖ్యంగా క్యాన్సర్‌ను ఉన్న స్టేజీలోనే ఉంచే విధంగా పాటి కీమోథెరపీ, నయం చేసేందుకు ఇమ్యూనోథెరపీ పద్ధతులు అందుబాటులోకి వచ్చాయి. తక్షణమే జిల్లాకో క్యాన్సర్ సూపర్ స్పెషాలిటీ దవాఖానను ఏర్పాటు చేయాలని జిల్లా వాసులు కోరుతున్నారు. క్యాన్సర్ రోగులు పెరుగుతున్న నేపథ్యంలో సూపర్ స్పెషాలిటీ దవాఖాన ఏర్పాటుకు కేంద్రం కూడా ముందుకు రావాల్సి ఉంది. క్యాన్సర్‌కు పూర్తి స్థాయిలో ప్రభుత్వ వైద్యం అందిస్తే నిరుపేద రోగులపై ఆర్థిక భారం పడకుండా ఉంటుంది.

# కిష్టాపురం ఎస్సి గురుకులంలో విషాదం

## ఉరేసుకుని విద్యార్థి సాయివర్ధన్ మృతి

**ఖమ్మం,డిసెంబర్31తెలుగు వెలుగు:**

ఖమ్మం జిల్లా కిష్టాపురం ఎస్సి గురుకులంలో విషాదం చోటుచేసుకుంది. ఇంటర్ విద్యార్థి సాయివర్ధన్ ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాన్ని స్వాధీనం చేసుకున్నారు. సూసైడ్ నోటు ఎటువంటిది లభించలేదని పోలీసులు వెల్లడించారు. సాయివర్ధన్ స్వస్థలం ముదిగొండ అని పోలీసులు తెలిపారు. సోమవారం సదరు విద్యార్థి ఇంటి నుంచి కళాశాలకు వచ్చినట్టు సమాచారం. గతంలో సంగారెడ్డి మండలం కోత్లాపూర్ జ్యోతిబాపులే గురుకులంలో స్వాతి అనే విద్యార్థిని గత నెలలో ఆత్మహత్య చేసుకున్న విషయం విధితమే. గురుకులాల్లో రోజుకో సంఘటన బయటకు వస్తోంది. పలు గురుకులాల్లో భోజనం చేసిన తరువాత విద్యార్థులు అస్వస్థతకు గురైన విషయం తెలిసిందే. గతంలో గురుకులాల్లో విద్యార్థులను పాములు కాటేసిన విషయం వెలుగులోకి వచ్చింది.



# జూనియర్ కాలేజీలో కత్తితో వ్యక్తి దాడి

**పెద్దపల్లి,డిసెంబర్31తెలుగు వెలుగు:**

పెద్దపల్లి జిల్లాలో ఘోరం జరిగింది. గోదావరిఖని ప్రభుత్వ జూనియర్ కాలేజీలో ఓ గుర్తు తెలియని వ్యక్తి కత్తులు, తల్వార్‌లతో రెచ్చిపోయాడు. కంప్యూటర్ ల్యాబ్‌లో పని చేస్తున్న ఉద్యోగిపై కత్తి, తల్వార్‌తో విచక్షణారహితంగా దాడి చేశాడు. విద్యార్థులు చూస్తుండగానే ఈ ఘటన జరిగింది. భయంతో విద్యార్థులు పరుగులు పెట్టారు. రక్తపు మడుగులో పడి ఉన్న ఉద్యోగిని చికిత్స నిమిత్తం గోదావరిఖని ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. ఘటనాస్థలానికి చేరుకున్న పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. బాధితుడిని శ్రీనివాస్‌గా గుర్తించారు. శ్రీనివాస్‌పై దాడికి పాల్పడ్డ వ్యక్తి ఆచూకీ కోసం పోలీసులు గాలిస్తున్నారు. ఈ దాడికి గల కారణాలు తెలియాల్సి ఉంది. శ్రీనివాస్ పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలుస్తోంది.



# కొడాలి నాని అనుచరుడు కాళీ అరెస్ట్?

## అసోంలో ఉండగా పట్టుకున్నట్లు సమాచారం

**గుడివాడ,డిసెంబర్31తెలుగు వెలుగు:**

మాజీ మంత్రి కొడాలి నాని ప్రధాన అనుచరుడు, కృష్ణా జిల్లా వైకాపా యువజన విభాగం అధ్యక్షుడు మెరుగుమాల కాళీని గుడివాడ పోలీసులు అరెస్ట్ చేసినట్లు సమాచారం.అతడు ఈశాన్య రాష్ట్రమైన అస్సాం వెళ్లి అక్కడ చేపల వ్యాపారం చేస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. వెంటనే కాళీ కదలికలపై నిఘా ఏర్పాటు చేసి మంగళవారం అరెస్ట్ చేసినట్లు తెలిసింది. దీన్ని పోలీసులు ధ్రువీకరించాల్సి ఉంది. త్వరలో నిందితుడిని గుడివాడ తీసుకొచ్చి కోర్టులో హాజరుపరిచే అవకాశముంది. వైకాపా హయాంలో గుడివాడ తెదేపా కార్యాలయం, ఆ పార్టీ నేత రావి వెంకటేశ్వరరావుపై దాడి కేసులో కాళీని కీలక సూత్రధారిగా పోలీసులు గుర్తించి అతడిపై కేసు నమోదు చేశారు. ఇప్పటికే ఈ కేసులో 13 మంది వైకాపా కార్యకర్తలు అరెస్టయి రిమాండ్‌లో ఉన్నారు. తాజాగా కాళీని అస్సాంలో గుడివాడ పోలీసు బృందాలు పట్టుకున్నాయి. వైకాపా హయాంలో గడ్డం గ్యాంగ్ ముసుగులో నిందితులు అరాచకాలకు పాల్పడ్డారు. వైకాపా అధికారంలో ఉండగా 2022 డిసెంబర్ 25న మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు, తెదేపా కార్యాలయంపై పెట్రోల్ ప్యాకెట్‌లతో దాడులకు తెగబడ్డారు. ఈ విషయంపై నమోదైన కేసులో ఇప్పటికి వరకు 13 మంది కాళీ అనుచరులను ఇటీవల గుడివాడ వన్‌టౌన్ సీఐ కొండపల్లి శ్రీనివాస్ ఆధ్వర్యంలో పోలీసులు అరెస్ట్ చేసి కోర్టుకు తరలించారు. ప్రధాన నిందితుడు కాళీ అప్పటి నుంచి పరారీలో ఉన్నాడు. మరోవైపు ఇదే కేసులో మాజీ మంత్రి కొడాలి నాని కూడా అరెస్ట్ అయ్యే అవకాశముంది. గతంలో అరెస్టయిన 13 మంది నిందితులను గుడివాడ వన్‌టౌన్ పోలీసులు కస్టడీకి తీసుకుని రెండురోజుల పాటు విచారించారు. ఈ క్రమంలో వారు కొడాలి నాని ఆదేశాల ప్రకారమే దాడులకు పాల్పడ్డామని వెల్లడించినట్లు సమాచారం. వారి మాటల్లో వాస్తవాలు ఉన్నట్లు రుజువైతే కొడాలి నానిని పోలీసులు అరెస్ట్ చేసే అవకాశముంది.



# పట్నం నరేందర్ రెడ్డికి మరోమారు నోటీసులు

## బొంరాస్ పేట పోలీసులు నోటీసులు జారీ

**వికారాబాద్,డిసెంబర్31తెలుగు వెలుగు:**

బీఆర్ఎస్ నేత, కొడంగల్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డికి బొంరాస్ పేట పోలీసులు నోటీసులు జారీ చేశారు. కాంగ్రెస్ నేత శేఖర్‌పై రోటిబండ తండా వాసుల దాడి ఘటనలో విచారణకు రావాలని నోటీసుల్లో పేర్కొన్నారు. జనవరి 2వ తేదీన బొంరాస్ పేట పీఎస్‌కు రావాలని పోలీసులు ఆదేశించారు. ఈ కేసులో పోలీసులు అరెస్ట్ చేయకుండా పట్నం నరేందర్ రెడ్డి ఇప్పటికే ముందస్తు బెయిల్ పొందారు. కాగా, కొడంగల్ నియోజకవర్గంలోని లగచర్లలో అధికారులపై దాడి ఘటన తెలంగాణ రాజకీయాల్లో సంచలనం సృష్టించిన విషయం తెలిసిందే. లగచర్లలో ఫార్మా కంపెనీ ఏర్పాటుపై అభిప్రాయ సేకరణకు వెళ్లిన అధికారులపై గ్రామస్తులు దాడి చేయడం సంచలనం సృష్టించింది. ఈ దాడికి మాస్టర్ మైండ్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డేనని ఆరోపించిన పోలీసులు ఆయనను అరెస్ట్ చేశారు. ఈ కేసులో దాదాపు నెల రోజుల పాటు పట్నం చర్లపల్లి జైలులో ఉన్నారు. అనంతరం హైకోర్టు బెయిల్ మంజూరు చేయడంతో ఆయన జైలు నుండి బయటకు వచ్చారు. ఈ క్రమంలోనే మరో కేసులో నరేందర్ రెడ్డికి పోలీసులు నోటీసులు ఇవ్వడం గమనార్హం.



# ప్రజా పాలనలో అంతా మంచే చేస్తున్నాం

## నల్లగొండ ప్రాజెక్టుపై మంత్రులు ఉత్తమ్, కోమటిరెడ్డి సమీక్ష

## ఎస్ఎల్‌బిసి ప్రాజెక్ట్‌తో 4 లక్షల ఎకరాలకు నీరు

## దశాబ్దాల కలను నెరవేర్చడంలో అశ్రద్ధ వద్దు

## అధికారులకు సూచించిన మంత్రి కోమటిరెడ్డి

**హైదరాబాద్,డిసెంబర్31తెలుగు వెలుగు**

: తెలంగాణకు 2024లో చాలా మంచి జరిగిందని.. ప్రజాపాలనలో ప్రజలకు మంచి చేశామని రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. ప్రజలకు ఇచ్చిన హామీల విషయంలో చిత్తశుద్ధితో ముందుకెళ్తున్నట్లు చెప్పారు. నీటిపారుదల శాఖ, పౌరసరఫరాల శాఖలో పూర్తి పారదర్శకత విధానాలు అమలు చేస్తున్నామన్నారు. తక్కువ ఖర్చుతో ఎక్కువ ఆయకట్టుకు సాగునీరు ఇచ్చేలా ప్రణాళికలు అమలు చేస్తున్నట్లు వివరించారు. నల్గొండ లోకసభ స్థానం పరిధిలోని నీటిపారుల ప్రాజెక్టులపై జలసౌధలో మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డితో కలిసి ఉత్తమ్ సమీక్షించారు. ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు, ఇంజినీర్లు ఈ సమీక్షలో పాల్గొన్నారు. ఎస్ఎల్‌బిసి ప్రాజెక్ట్ 4 లక్షల ఎకరాలకు నీళ్లిచే ప్రాజెక్ట్ అని, ఎస్‌–ఎల్‌బిసి, బ్రాహ్మణవెళ్ళాంల నాకు ప్రథమ ప్రాధాన్యమని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. అధికారులు నిర్లక్ష్యంగా ఉంటే కాంట్రాక్టర్లు పనిచేయరని, కాంట్రాక్టర్ పని చేయకపోతే మంత్రిరికి చెప్పాలన్నారు. నల్గొండ ప్రజల దశబ్దాల కల ఎస్ఎల్‌బిసి అని ఆయన వ్యాఖ్యానించారు. ఈ సందర్భంగా మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి మాట్లాడుతూ..దయచేసి అధికారులు కంటితుడుపు పనులు చేసే ప్రయత్నం చేయకండని ఆయన సూచించారు. సీరియస్‌గా పని చేస్తే అనుకున్న సమయానికి ప్రాజెక్ట్ పూర్తి చేయొచ్చన్నారు. ఎస్ఎల్‌బిసి ఒక వరల్డ్ వండర్.. అది పూర్తయితే.. ప్రపంచమంతా వచ్చి చూస్తుందని, చాలా భాద్యతతో పని చేయాల్సిన అవసరం ఉందన్నారు. మా బ్రదర్ 26 బోర్లు వేసినా నీళ్లు రాలేక పంట వదిలేశారు.. నల్గొండ అంత విపత్కర పరిస్థితిలో ఉందని, ముఖ్యమంత్రి , ఇరిగేషన్ మంత్రి , డిప్యూటీ సీఎం అందరూ సపోర్ట్ చేస్తున్నారని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి తెలిపారు. అమెరికా ఇంజనీర్లతో కలిసి పనుల్ని వేగవంతం చేయండని, ప్రాజెక్ట్ కోసం ఏం కావాలన్నా చేసే మంత్రిగా నేనున్నానన్నారు. చిన్న చిన్న సమస్యలతో పనులు ఆపడంపై సీరియస్ అయిన మంత్రి కోమటిరెడ్డి.. ఎంత ఆలస్యం అయితే అంత ఖర్చులు పెరుగుతాయన్నారు. అమెరికన్ ఇంజినీర్లు ఆనాడు మిషన్ అమర్చిన రోజు 3 మూడు రోజులు ప్రాజెక్ట్ దగ్గరే ఉన్నానని, అదిపూర్తి అయితే, ఫర్ షోర్ నుంచి. నీళ్లు తీసోవచ్చన్నారు. ఈ ప్రాజెక్టుల విషయంలో నిధుల కొరత రాకుండా చూస్తున్నానని మంత్రి కోమటిరెడ్డి అన్నారు.



# నా తెలంగాణలో బువ్వకోసం ఏడ్పులా

## పట్టెడన్నం కోసం పసిబిడ్డల ఆర్తనాదాలు : కేటీఆర్

**హైదరాబాద్, డిసెంబర్ 31 తెలుగు వెలుగు:**

కాంగ్రెస్ సర్కార్ పాలనపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మరోసారి తీవ్ర విమర్శలు గుప్పించారు. అన్నపూర్ణ వంటి నా తెలంగాణలో బువ్వకోసం బిడ్డల ఏడ్పులా అని ఆవేదన వ్యక్తం చేశారు. 1.50 కోట్ల మెట్రిక్ టన్నుల ధాన్యం పండిన నా తెలంగాణలో పట్టెడన్నం కోసం పసిబిడ్డలు ఆర్తనాదాలు చేస్తున్నారని అన్నారు. దశాబ్దాల కాంగ్రెస్ పాలన మూలంగా ఆకలిచావులు, ఆత్మహత్యలు, వలసలు, అంబలి కేంద్రాలకు నిలయమైన తెలంగాణను పదేళ్ల కేసీఆర్ పాలనలో దేశానికే అన్నపూర్ణగా నిలిపామని గుర్తు చేవారు. ఏడాది కాంగ్రెస్ పాలనలో అన్నమో రామచంద్రా అని ఆకలి కేకలు వినిపించే పరిస్థితి తీసుకొచ్చారని మండిపడ్డారు. పదేళ్ల కేసీఆర్ పాలనలో గురుకులాల్లో చదువుకుని ఎవరెస్ట్ శిఖరాలు అధిరోహించి, వందశాతం ఉత్తీర్ణత సాధించి విద్యార్థులు ప్రతిభ చాటారన్నారు. కానీ ఇప్పుడు అదే విద్యార్థులు గుప్పెడన్నెం కోసం నేడు గుండెలవిసేలా రోదిస్తున్నారు.. సిగ్గు సిగ్గు అని విమర్శించారు. ఇది పాలకుల పాపం కానీ.. విద్యార్థులకు శాపంగా మారిందని చెప్పారు. జాగో తెలంగాణ జాగో అని ప్రజలకు పిలుపునిచ్చారు.



# మన్మోహన్‌సింగ్‌కు ఘన నివాళి

**న్యూఢిల్లీ, డిసెంబర్ 31 తెలుగు వెలుగు:**

మాజీ ప్రధానమంత్రి, ఆర్థికవేత్త మన్మోహన్ సింగ్ మృతి పట్ల బంగ్లాదేశ్ తాత్కాలిక ప్రభుత్వాధినేత మహమ్మద్ యూనస్ సంతాపం వ్యక్తం చేశారు. ఈ మేరకు మన్మోహన్ సింగ్‌కు ఘనంగా నివాళులర్పించారు. ఢాకాలోని భారత హైకమిషన్‌ను సందర్శించిన యూనస్.. అక్కడ మన్మోహన్ సింగ్ చిత్రపటం వద్ద పుష్పగుచ్ఛం ఉంచి అంజలి ఘటించారు. అనంతరం అక్కడి సంతాప పుస్తకంలో సంతాప సందేశాన్ని కూడా రాశారు. మన్మోహన్ సింగ్ మరణించిన విషయం తెలిసిందే. ఈనెల 26న ఢిల్లీలోని ఎయిమ్స్‌లో తుదిశ్వాస విడిచారు. ఢిల్లీలోని నిగమ్‌బోధ్ ఘాట్‌లో శనివారం ఆయన అంత్యక్రియలు జరిగాయి. కేంద్రం అధికార లాంఛనాలతో ఆయనకు తుది వీడ్కోలు పలికింది. మన్మోహన్ పెద్ద కూతురు ఉపిందర్ సింగ్ తన తండ్రికి అంతిమ సంస్కారాలు నిర్వహించారు. ఆయన అస్తికలను కుటుంబ సభ్యులు యమునా నదిలో కలిపారు. మజ్ను కా తిలా గురుద్వారా సమీపంలోని అష్ట్ ఘాట్ వద్ద సిక్కు సంప్రదాయాలను అనుసరించి ఆదివారం ఆయన అస్తికలను నదిలో నిమజ్జనం చేశారు.



# ఫార్ములా-ఈ రేసు కేసులో మిగిసిన విచారణ

## తీర్పు ఇచ్చే వరకు కెటిఆర్‌ను అరెస్ట్ చేయొద్దు

## మధ్యంతర ఉత్తర్వులను పొడిగించిన హైకోర్టు

**హైదరాబాద్,డిసెంబర్31తెలుగు వెలుగు:**



ఫార్ములా–ఈ రేసు వ్యవహారంపై ఏసీబీ నమోదు చేసిన కేసును కొట్టివేయాలంటూ మాజీ మంత్రి కేటీఆర్ దాఖలు చేసిన క్వాష్ పిటిషన్‌పై హైకోర్టులో విచారణ ముగిసింది. తీర్పు ఇచ్చే వరకు కేటీఆర్‌ను అరెస్టు చేయొద్దని ఆదేశిస్తూ.. మధ్యంతర ఉత్తర్వులను హైకోర్టు పొడిగించింది. కేటీఆర్ క్వాష్ పిటిషన్‌పై గత విచారణ సందర్భంగా .. ఈనెల 30 వరకు అరెస్టు చేయొద్దని ఉన్నత న్యాయస్థానం ఆదేశించింది. కేటీఆర్‌పై ఏసీబీ నమోదు చేసిన కేసులో దర్యాప్తు కొనసాగించవచ్చని స్పష్టం చేసింది. పది రోజుల్లో కౌంటరు దాఖలు చేయాలని ప్రభుత్వాన్ని ఆదేశిస్తూ.. తదుపరి విచారణను ధర్మాసనం ఈనెల 27కి వాయిదా వేసింది. ఆ తర్వాత విచారణ 31కి వాయిదా పడింది. తాజాగా ఇరు వైపులా వాదనలు ముగియగా.. కేటీఆర్ పిటిషన్‌పై తీర్పును రిజర్వు చేసింది. తీర్పు ఇచ్చే వరకు అరెస్టు చేయొద్దని మధ్యంతర ఉత్తర్వులు పొడిగించింది. ఏసీబీ తరఫున అడ్వొకేట్ జనరల్ ఎ.సుదర్శన్‌రెడ్డి వాదనలు వినిపించారు. ఫార్ములా – ఈ రేసు వ్యవహారంలో ఒప్పందం జరగకముందే చెల్లింపులు చేశారని ఆయన కోర్టుకు తెలిపారు. బ్రిటన్ పౌండ్ల రూపంలో రూ.46 కోట్లు చెల్లించినట్లు చెప్పారు. ఈ – కార్ల రేసింగ్ సీజన్ 10 ఒప్పందానికి ముందే నిబంధనలకు విరుద్ధంగా చెల్లింపులు చేశారన్నారు. దర్యాప్తు ఏ దశలో ఉందని ఈ సందర్భంగా ఏజీని హైకోర్టు ప్రశ్నించింది. కేసు విచారణ ప్రాథమిక దశలోనే ఉందని.. అన్ని ఆధారాలు బయటపడతాయని ఏజీ తెలిపారు. ఇప్పటికే ఫిర్యాదుదారు దానకిశోర్ వాంగ్మూలం సేకరించినట్లు కోర్టుకు తెలిపారు. నిందితులు అరవింద్ కుమార్, బీఎల్ఎన్ రెడ్డి ఏమైనా పిటిషన్లు దాఖలు చేశారా అని న్యాయస్థానం అడిగింది. ఇప్పటివరకు నిందితులు ఎలాంటి పిటిషన్లు దాఖలు చేయలేదని, ఈ కేసులో ఎవరినీ అరెస్టు చేయలేదని ఏజీ తెలిపారు. గవర్నర్ అనుమతి తర్వాతే ఎఫ్ఐఆర్ నమోదు చేశామని ధర్మాసనానికి ఏజీ తెలిపారు. దానకిశోర్ తరఫున సీనియర్ న్యాయవాది సీపీ మోహన్‌రెడ్డి వాదనలు వినిపించారు. పురపాలక శాఖ మంత్రి పర్యవేక్షణలోనే ఆ శాఖ అధికారులు విధులు నిర్వహిస్తారన్నారు. రేసింగ్‌కు సంబంధించిన చెల్లింపుల దస్త్రాన్ని అప్పటి పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ ఆమోదించారని కోర్టుకు తెలిపారు. రేసింగ్ వ్యవహారంలో అన్ని రకాల నిబంధనలను ఉల్లంఘించారని కోర్టు దృష్టికి తీసుకెళ్లారు.

# రేషన్ బియ్యం కుంభకోణం కేసులో కీలక పరిణామం

## మాజీమంత్రి పేర్ని నాని మెడకు బిగుసుస్తున్న ఉచ్చు

## నానిని ఎ6గా చేరుస్తూ పోలీసుల కేసు న మోదు

**మచిలీపట్నం,డిసెంబర్31 తెలుగు వెలుగు:**

రేషన్ బియ్యం కుంభకోణం కేసులో కీలక పరిణామం చోటు చేసుకుంది.రేషన్ బియ్యం మాయం వ్యవహారంలో వైకాపా నేత, మాజీ మంత్రి పేర్ని నానిపై కేసు నమోదైంది. ఆయన్ను ఏ6గా చేరుస్తూ మచిలీపట్నం తాలూకా పీఎస్‌లో పోలీసులు కేసు నమోదు చేశారు. పేర్ని నాని ఆదేశాల మేరకే లావాదేవీలు జరిగినట్లు ఆరోపణలు ఉన్నాయి. కేసు నమోదైన నేపథ్యంలో ఆయన పరారీలో ఉన్నారు. త్వరలోనే పోలీసులు అరెస్ట్ చేసే అవకాశముంది. రేషన్ బియ్యం కుంభకోణంలో పేర్నినాని చుట్టు ఉచ్చు బిగిస్తోంది. బియ్యం మాయం కేసులో ప్రధాన సూత్రధారిగా నాని ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. కాగా ఏపీ హైకోర్టులో పేర్ని నాని ముందస్తు బెయిల్ కోసం పిటిషన్ దాఖలు చేశారు. లంచ్ మోషన్ వేశారు. మచిలీపట్నంలో రేషన్ బియ్యం మాయం కేసులో పోలీసులు పేర్నినానిని ఏ6 గా కేసు నమోదు చేశారు. విషయం తెలుసుకున్న ఆయన ముందస్తు బెయిల్ కోసం హైకోర్టును ఆశ్రయించారు. దీనిపై కోర్టులో వాదనలు జరుగుతున్నాయి. మరోవైపు రేషన్ బియ్యం మాయం కేసులో ఇప్పటికే నలుగురు నిందితులను పోలీసులు అరెస్ట్ చేశారు. వారికి మచిలీపట్నంలోని స్పెషల్ మొబైల్ జడ్జి 12 రోజుల రిమాండ్ విధించారు. దీంతో నిందితులను మచిలీపట్నం సబ్‌జైలుకు తరలించారు. ఈ కేసులో పేర్ని నాని సతీమణి జయసుధను ఏ1గా పోలీసులు పేర్కొన్నారు. ఆమెకు న్యాయస్థానం ముందస్తు బెయిల్ మంజూరు చేసింది. ఇప్పటికే అరెస్టయిన నలుగురు నిందితుల్లో గోదాము మేనేజర్ మానస్ తేజ, పౌరసరఫరాల శాఖ అసిస్టెంట్ మేనేజర్ కోటిరెడ్డి, రైస్ మిల్లు యజమాని బొర్రా ఆంజనేయులు, లారీ డ్రైవర్ బోట్ల మంగరాజు ఉన్నారు. వైకాపా హయాంలో జయసుధ పేరిట గోదామును పేర్ని నాని నిర్మించారు. దాన్ని పౌరసరఫరాల శాఖకు అ÷-ద్దెకు ఇచ్చారు. ఇటీవల ఆ గిడ్డంగిని అధికారులు తనిఖీ చేశారు. ఈ క్రమంలో బియ్యం నిల్వల్లో వ్యత్యాసాన్ని గుర్తించారు. పెద్ద ఎత్తున పీడీఎస్ బియ్యం మాయమైనట్లు తేల్చారు. గోదాము మేనేజర్ మానస్‌తేజ, పౌరసరఫరాల అధికారి కోటిరెడ్డి మిగిలిన ఇద్దరి బ్యాంకు ఖాతాల లావాదేవీల్లో సుమారు రూ.25 లక్షల నుంచి రూ.30లక్షల మేర లావాదేవీలు జరిగాయని పోలీసులు గుర్తించినట్లు సమాచారం. వీటి ఆధారంగానే మిగిలిన నిందితులను గుర్తించినట్లు తెలుస్తోంది. మరోవైపు పేర్ని నాని కుటుంబంలోని పలువురి ఖాతాలకు కూడా మానస్‌తేజ ఖాతా నుంచి డబ్బు లావాదేవీలు జరిగాయని ఆరోపణలు గట్టిగా వినిపిస్తున్నాయి. కేసు విచారణలో భాగంగా సివిల్ సప్లయిస్ అసిస్టెంట్ మేనేజర్ కోటిరెడ్డిని సోమవారం పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఇప్పటికే గోడౌన్ మేనేజర్ మానస తేజాను అరెస్టు చేసిన విషయం తెలిసిందే. ఈ కేసులో కోటిరెడ్డి ప్రమేయం ఉన్నట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. అయితే బియ్యం మాయం అయినట్లు తనపై అనుమానం రాకుండా ముందుగానే కోటిరెడ్డి ఫిర్యాదు చేసినట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. కాగా రేషన్ బియ్యం మాయం కేసులో మాజీ మంత్రి పేర్ని నాని సతీమణి పేర్ని జయసుధకు కోర్టు ముందస్తు బెయిలు మంజూరు చేసింది. సోమవారం కృష్ణాజిల్లా కోర్టు ఆమెకు ముందస్తు బెయిల్ మంజూరు చేస్తూ.. ఉత్తర్వులు జారీ చేసింది. అయితే ఈ కేసులో పోలీస్ విచారణకు సహకరించాలంటూ పేర్ని జయసుధకు జిల్లా కోర్టు న్యాయమూర్తి ఆదేశించారు. ఈ మేరకు న్యాయమూర్తి జారీ చేసిన ఉత్తర్వుల్లో స్పష్టం చేశారు. బందరు మండలం పోట్లపాలెంలో సమీపంలో పేర్ని నాని తన భార్య జయసుధ పేరు మీద.. బఫర్ గోడౌన్ నిర్మించారు. అయితే వార్షిక తనిఖీల్లో భాగంగా ఇటీవల ఆ గోడౌన్లలో పౌర సరఫరాల శాఖ ఉన్నతాధికారులు తనిఖీలు చేపట్టారు. అయితే గోడౌన్‌లో ఉన్న బియ్యం నిల్వకు.. అధికారిక పత్రాల్లో ఉన్న నిల్వలకు భారీ వ్యత్యాసం ఉన్నట్లు గుర్తించారు. ఆ క్రమంలో దీనిపై మాజీ మంత్రి పేర్ని నాని భార్యను వివరణ కోరారు. వే బ్రిడ్జ్ సరిగ్గా పని చేయడం లేదంటూ.. తొలుత పేర్ని నాని వివరణ ఇచ్చే ప్రయత్నం చేశారు. దీంతో పేర్ని జయసుధకు ప్రభుత్వం నోటీసులు జారీ చేసింది. దాంతో బియ్యం షార్టేజ్‌కు సంబంధించి.. 1.79 కోట్ల డీడీని ప్రభుత్వానికి ఆమె చెల్లించారు. మరోవైపు ఈ వ్యవహారంపై ఉన్నతాధికారులు విచారణ చేపట్టారు. అందులోభాగంగా గోడౌన్‌లో మొత్తం 378 మెట్రిక్ టన్నుల బియ్యం షార్టేజ్ వచ్చినట్లు గుర్తించారు. ఈ నేపథ్యంలో అదనంగా మరో రూ. 1.67 కోట్లు చెల్లించాలంటూ పేర్ని జయసుధకు జిల్లా జాయింట్ కలెక్టర్ గీతాంజలి శర్మ సోమవారం నోటీసులు జారీ చేశారు. ఈ వ్యవహారంపై పేర్ని కుటుంబం ఎలా స్పందిస్తుందనే చర్చ జిల్లాలో వాడి వేడిగా నడుస్తోంది. వార్షిక తనిఖీల్లో పేర్ని నాని సతీమణికి సంబంధించిన గోడౌన్లలో రేషన్ బియ్యం మాయం కావడంతో రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించింది. అంతేకాదు.. ఈ బియ్యం మాయం కేసులో తమ తప్పు ఒప్పుకున్నట్లుగా ప్రభుత్వానికి కోట్లాది రూపాయిలు సైతం చెల్లించడం రాజకీయంగా తీవ్ర చర్చనీయాంశంగా మరింది. అలాగే ఈ వ్యవహారంపై తీవ్ర చర్చ సాగుతోన్న సమయంలో.. మాజీ మంత్రి పేర్ని నాని సరైన రీతిలో స్పందించక పోవడం పట్ల విమర్శలు సైతం వెల్లువెత్తాయి.



# ప్రధాని మోడీ పేరు చెప్పి నిరుద్యోగులకు టోకరా

## కిలాడీ జంటను అరెస్టు చేసిన పోలీసులు

**న్యూఢిల్లీ, డిసెంబర్ 31 తెలుగు వెలుగు:**

రాజకీయ నాయకులు తమకు తెలుసని, వారిని కలిపిస్తామని చెబుతూ అమాయక ప్రజల నుంచి డబ్బులు గుంజేవాళ్ల గురించి మనం చాలా సందర్భాల్లో విన్నాం. కానీ ఓ కిలాడీ జంట మాత్రం అంతకంటే హైప్రొఫైల్ మోసాలకు పాల్పడింది. ఏకంగా ప్రధాని నరేంద్రమోదీ పేరును అడ్డంపెట్టుకుని కోట్లు కొల్లగొట్టింది. ప్రధాని మోదీ కార్యదర్శి కుటుంబ సభ్యులమని నమ్మించి, కాంట్రాక్టుల పేరుతో అనేక మంది నుంచి కోట్లల్లో కమిషన్‌లు తీసుకుంది. చివరకు బండారం బయటపడటంతో కటకటాలపాలైంది. వివరాల్లోకి వెళ్తే.. ఒడిశాకు చెందిన 38 ఏళ్ల హన్సితా అభిలిప్సా , అనిల్ మొహంతి ఇద్దరూ భార్యాభర్తలు. వీరు భువనేశ్వర్‌లోని ఇన్ఫోసిటీ ప్రాంతంలో ఓ విలాసవంతమైన భవనం అద్దెకు తీసుకుని కార్యాలయాన్ని నిర్వహిస్తున్నారు. అభిలిప్సా తాను ప్రధాని నరేంద్ర మోదీ ప్రధాన కార్యదర్శి పీకే మిశ్రా కూతురునని చెప్పి పలువురిని పరిచయం చేసుకుంది. అందరినీ నమ్మించేందుకు అనేక మంది రాజకీయ ప్రముఖులతో కలిసి దిగిన ఫొటోలను కార్యాలయంలో పెట్టుకుంది. ఆమె భర్త మొహంతి కూడా తాను మిశ్రా అల్లుడినని పలువురిని నమ్మించాడు. ఈ విధంగా వారు ప్రభుత్వం నుంచి టెండర్లు ఇప్పిస్తామని, ఏవైనా పనులు కావాలన్నా చేసిపెడుతామని ప్రచారం చేసుకున్నారు. వారి మాటలు నమ్మిన వారి నుంచి కమిషన్‌ల పేరుతో కోట్ల రూపాయలు పిండుకున్నారు. అభిలిప్సా.. మై నింగ్, నిర్మాణం, వ్యాపార రంగాలకు చెందిన ధనవంతులను లక్ష్యంగా చేసుకుని వారితో పరిచయాలు పెంచుకుంది. వారి నుంచి కోట్లు వసూలు చేసింది. అయితే కమిషన్ ముట్టజెప్పినా కాంట్రాక్టులు ఇప్పించకపోవడంతో వారిపై ఈ నెల 26న ఓ వ్యక్తి ఫిర్యాదు చేశాడు. దాంతో కిలాడీ జంట బాగోతం బయటపడింది. పోలీసులు ఆ జంటను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు.



# ఆందోళనకరంగా ఆహార ద్రవ్యోల్బణం

## పెరుగుతున్న ధరలతో సామాన్యలకు కష్టం

## దిగజారుతున్న జీవన ప్రమాణాలపై నిర్లక్ష్యం

**న్యూఢిల్లీ,డిసెంబర్31 తెలుగు వెలుగు:**

ద్రవ్యోల్బణాన్ని అదుపులోనే ఉంచామని చెబుతున్న మోడీ ప్రభుత్వం ఆహార ద్రవ్యోల్బణం పెరుగుదలపై మాత్రం అబద్దాలు చెబుతోంది. మరో వైపు నిత్యావసరాల ధరల అదుపునకు ఆహార పదార్థాల నిల్వలపై పరిమితులు, ఎగుమతులపై నిషేధం, ఎక్స్‌పోర్టులపై సుంకాల పెంపు వంటి కాయకల్ప చర్యలతో ప్రజలను మభ్య పెట్టాలని చూస్తోంది. ఆ చర్యలు ధరల పెరుగుదలను స్వల్పంగా కూడా కట్టడి చేయలేక పోతున్నాయని పూట గడవటం కష్టంగా పరిణమించిన ప్రజల దైనందన జీవనం తెలియజేస్తోంది. ఆహార ద్రవ్యోల్బణం పెరగడానికి మరొక ముఖ్య కారణం వ్యవసాయ సంక్షోభం, వాతావరణ మార్పులు. ప్రభుత్వ విధానాలు వ్యవసాయ రంగాన్ని బలిపీఠం మీదికి ఎక్కించగా, కరువులు, తుపాన్లు, ఇతర విపత్తులు సాగును ఛిన్నాభిన్నం చేస్తున్నాయి. దేశంలో ఆహార పదార్థాల ధరలు తారెత్తిస్తున్నాయని కేంద్ర గణాంకశాఖ తాజాగా విడుదల చేసిన 'కుటుంబ వినియోగ వ్యయం–2023–24' నివేదిక స్పష్టం చేసింది. కొత్త గృహ వినియోగ సర్వే డేటా అంతకు ముందు సంవత్సరం కంటే ఆహార పదార్థాలపై వ్యయం పెరిగిందని వెల్లడించింది. ఈ సర్వే గతేడాదికి సంబంధించినది. ఈ సంవత్సరం డేటా కనుక వస్తే ధరల వికటాట్టహాసం మరింత ఆవిష్కృతం అవుతుంది. 2023–24లో కుటుంబ నెలవారీ ఖర్చుల్లో గ్రామీణులు ఆహారం కోసం చేసిన ఖర్చు 47.04 శాతం కాగా అంతకు ముందు సంవత్సరం ఆ వ్యయం 46.40 శాతంగా ఉంది. నిరుడు పట్టణ వాసుల్లో ఆహారం కోసం చేసిన ఖర్చు 39.68 శాతం కాగా మునుపటి ఏడాది అది 39.17 శాతం. కుటుంబాల ఆహార ఖర్చు అంతకంతకూ పెరగడమంటే దానర్థం నిత్యావసరాలైన బియ్యం, ఉప్పు, పప్పు, చక్కెర, వంట నూనె, కూరగాయల ధరలు పెరుగుతున్నాయనే. ధరల పెరుగుదల ఆహార ద్రవ్యోల్బణం పెరుగుదల తీవ్రతను సూచిస్తోంది. పెరుగుతోందన్నది వాస్తవ చిత్రం.పోషకాహార లోపం వలన చిన్నారుల్లో, మహిళల్లో ఎదురవుతున్న ఆరోగ్య సమస్యలు రోజూ చర్చించుకుంటున్నవే. ప్రపంచ ఆకలి సూచిలో భారత దేశం స్థానం ఎక్కడో చిట్ట చివరన కునారిల్లుతోంది. కొన్నేళ్ళుగా మన స్థానంలో ఎలాంటి మార్పు లేదు. 2030 నాటికి ఆకలి లేని ప్రపంచాన్ని సాధించాలని ఐక్యరాజ్యసమితి నిర్దేశిరచిన లక్ష్యం సమీప భవిష్యత్తులో నెరవేరే జాడ కనిపించట్లేదు. ఈ పరిస్థితుల్లో ఆహార వస్తువుల ధరల పెరుగుదల, ప్రమాదకర స్థాయికి ఆహార ద్రవ్యోల్బణం ప్రజలను ఇంకా ఆహారాన్ని దూరం చేస్తుంది.ఆహారంపై ఖర్చు గడచిన పన్నెండేళ్లల్లో, సంవత్సర సంవత్సరానికీ పెరుగుదల రేటు అంత పెద్దది కానప్పటికీ, మునుపటి సంవత్సరంనాటి ద్రవ్యోల్బణం పెరుగుదల రేటుతో పోల్చితే గృహ వినియోగ అంశాలను ప్రభావితం చేశాయని నివేదిక తెలుపుతోంది. ఏ గణాంకాలను ఏ రకంగా విశ్లేషించినా వాస్తవంలో జనసామాన్యానికి ధరలు మంట పుట్టిస్తున్నాయని, వారు ఆహారం కోసం చేసే ఖర్చు ధిక ఆహార ద్రవ్యోల్బణం అధిక రిటైల్ ద్రవ్యోల్బణానికి దారి తీస్తుంది. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బిఐ) వడ్డీ రేట్లు తగ్గించకుండా అడ్డుకునేలా చేస్తుంది. వడ్డీ రేట్ల తగ్గింపునకు ఆహార ద్రవ్యోల్బణాన్ని పరిగణనలోకి తీసుకోరాదన్న డిమాండ్ ప్రముఖంగా ముందుకొస్తోంది. ప్రస్తుతానికి దానిపై ఆర్‌బిఐ ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు. కానీ భవిష్యత్తులో ఆ దిశగా ఆర్‌బిఐ అడుగులు పడవచ్చన్నది ఆర్థిక విశ్లేషకుల అభిప్రాయం. ప్రాతిపదిక సంవత్సరాలను మార్చినా, మరే జిమ్మిక్కు చేసినా ద్రవ్పోల్బణం తగ్గినట్టు చూపించవచ్చునేమో కానీ ఆహార ద్రవ్యోల్బణం సవాల్ అలాగే ఉంటుంది. నయా–ఉదారవాద విధానాలే అందుకు కారణం. ప్రభుత్వ ఖర్చు పెరిగితే ప్రజల ఉపాధి, ఆదాయాలు, సంక్షేమం మెరుగవుతాయి. ఆ ప్రభావం ద్రవ్యోల్బణాన్ని, ఆహార ద్రవ్యోల్బణం తగ్గించవచ్చునేమో కానీ నయా–ఉదారవాద విధానాలను విడనాడటం కాదు, వాటిని మరింత వేగంగా అమలు చేయసిద్ధమైంది కేంద్రంలోని బిజెపి సంకీర్ణ ప్రభుత్వం. కాబట్టి ప్రజలు ధరల పెరుగుదలను, ఆ విధానాలను వ్యతిరేకించడమే ముఖ్యం.

# ఐఆర్‌సీటీ మళ్లీ డౌన్

## ఇది నెలలో మూడోసారి.. తీవ్ర అసహనానికి గురైన ప్రయాణికులు

**న్యూఢిల్లీ, డిసెంబర్ 31 తెలుగు వెలుగు:**




ఇండియన్ రైల్వే క్యాటరింగ్ అండ్ టూరిజమ్ కార్పొరేషన్ వెబ్‌సైట్ మరోసారి డౌనయ్యింది. మంగళవారం ఉదయం ఆశ్చర్యకరంగా తత్కాల్ టికెట్ బుకింగ్ సమయంలోనే వెబ్‌సైట్ మొరాయించింది. దాంతో యూజర్లు తీవ్ర ఇబ్బందిపడ్డారు. ప్రస్తుతం వెబ్‌సైట్‌ను సరిదిద్దే పనులు కొనసాగుతున్నాయని, అందువల్ల కొంతసేపు టికెట్ బుకింగ్‌లు, కాన్సిలేషన్‌లు చేయడం వీలుపడదని ప్రకటించారు. కాగా, ఐఆర్‌సీటీసీ వెబ్‌సైట్ డౌన్ అవడం ఈ నెలలో ఇదే తొలిసారి కాదు. ఇప్పటికే రెండు సార్లు ఈ సమస్య వచ్చింది. తాజాగా మూడోసారి సమస్య తలెత్తింది. డిసెంబర్ 26న ఏకంగా గంటన్నర పాటు బుకింగ్స్ నిలిచిపోయాయి. అంతకు ముందు డిసెంబర్ 9న కూడా వెబ్‌సైట్ రెండు గంటలపాటు సతాయించింది. ఇప్పుడు న్యూ ఇయర్ సందర్భంగా టూర్ ప్లాన్ చేసుకున్నవాళ్లు టికెట్ బుక్ చేసుకుందామంటే సమస్య తలెత్తింది. వెబ్‌సైట్ ట్రాకర్ డౌన్ డిటెక్టర్ ప్రకారం దాదాపు 47 శాతం మందికి వెబ్‌సైట్ యాక్సెస్ కాలేదు. 42 శాతం మందికి యాప్ ఓపెన్ కాలేదు. 10 శాతం మంది టికెట్ బుకింగ్ చేసుకోలేకపోయారు. ఉదయం 10 గంటల నుంచి యూజర్లు పలు సమస్యలు ఎదుర్కొన్నారు. దీనిపై రైల్వేశాఖ ఎలాంటి అధికారిక ప్రకటన చేయలేదు. గతంలో రెండుసార్లు సైట్ డౌన్ అయినప్పుడు కూడా రైల్వే శాఖ ఎలాంటి స్పందన తెలుపలేదు. కాగా ఈ నెలలో మూడు సందర్భాల్లోనూ తత్కాల్ టికెట్లు ప్రారంభం కావడానికి సరిగ్గా 10 నిమిషాల ముందే ఉదయం 9.50 గంటలకు సైట్ డౌన్ కావడం గమనార్హం.

# పెన్షన్ల పంపిణీలో అధికారుల నిర్లక్ష్యం

## హాజరు కాని ఉద్యోగులకు ప్రభుత్వం షోకాజ్ నోటీసులు

**అమరావతి,డిసెంబర్31తెలుగు వెలుగు:**



ఎపిలో ఒకరోజుముందుగానే పెన్షన్ల పంపిణీ చేపట్టారు. ఆయా నియోజకవర్గాల్లో ప్రజాప్రతినిధులు కూడా ఫించన్ల పంపిణీలో పాల్గొని లబ్దిదారులకు ఫించన్లను అందజేస్తున్నారు. అయితే ప్రభుత్వ పింఛన్ల పంపిణీకి హాజరు కాని ఉద్యోగులకు ప్రభుత్వం షోకాజ్ నోటీసులు జారీ చేసింది. నూజివీడు మండలం పాత రావిచర్ల గ్రామసచివాలయ పరిధిలో ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీకి హాజరుకానీ విలేజ్ సర్వేయర్, అంగన్వాడీ టీచర్లకు నూజివీడు ఎండీవో నోటీసులు పంపించారు. సూర్యోదయాన్నే పెన్షన్లు పంపిణీ చేసి లబ్దిదారుల ఆనందాన్ని చూరగొనాలన్న ప్రభుత్వ నిర్ణయాన్ని అమలు పరచకుండా, వ్యతిరేకంగా ప్రవర్తించిన ఉద్యోగులపై కఠిన చర్యలు చేపట్టారు. ప్రతి నెలా 1వ తేదీన ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను కూటమి ప్రభుత్వం విజయవంతంగా పంపిణీ చేస్తోంది. పెన్షన్ల పంపిణీలో ప్రతి నెలా రికార్డులు తిరగ రాస్తున్న విషయం తెలిసిందే. కాగా వీలైనంత త్వరగా తొలి రోజే పెన్షన్ల పంపిణీ పూర్తి చేసేందుకు ఉద్యోగులు ప్రయత్నం చేశారు. గత జగన్ ప్రభుత్వం ఎవరైనా స్థానికంగా పెన్షన్ తీసుకోకపోతే మరుసటి నెలలో ఇచ్చేందుకు నిరాకరించింది. అయితే టీడీపీ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఈ వెసులుబాటు కల్పించింది. మూడు నెలలు పెన్షన్ తీసుకోకపోయినా ఆ మరుసటి నెల మొత్తం అందించేలా చర్యలు తీసుకుంది. అంతేకాకుండా దివ్యాంగ విద్యార్థులు స్థానికంగా అందుబాటులో లేకపోతే అలాంటివారికి వారు నివశించే ప్రాంతంలో పెన్షన్ ఇచ్చేలా ఏర్పాట్లు చేశారు.

# కొత్త సంవత్సరం సమీపిస్తున్న వేళ

## ఉక్రెయిన్‌పై రష్యా క్షిపణి దాడులు

**కీవ్,డిసెంబర్31తెలుగు వెలుగు:**

ఉక్రెయిన్‌పై రష్యా దాడుల ఉద్ధృతి కొనసాగుతోంది. కొత్త సంవత్సరం సమీపిస్తున్న వేళ ఉక్రెయిన్‌పై భారీస్థాయిలో బాలిస్టిక్ క్షిపణులతో రష్యా మరోసారి విరుచుకుపడింది. కీవ్‌తో పాటు మరికొన్ని ప్రాంతాలను లక్ష్యంగా చేసుకొని రష్యా భారీగా క్షిపణులు, డ్రోన్‌లను ప్రయోగించినట్లు ఉక్రెయిన్ వైమానిక దళ అధికారులు పేర్కొన్నారు. ఈ దాడుల్లో షోస్కా నగరానికి సమీపంలో ఉన్న పలు నివాస భవనాలు, పాఠశాలలు, వైద్యసదుపాయాలు దెబ్బతిన్నాయని వెల్లడించారు. కాగా రష్యా దాడుల్లో తమ దేశంలోని దాదాపు సగం మౌలిక సదుపాయాలు నాశనమయినట్లు అధికారులు పేర్కొన్నారు. పలు పాశ్చాత్య మిత్రదేశాలు తమకు వాయు రక్షణ వ్యవస్థలను అందించాయని తెలిపారు. వాటి సహాయంతో రష్యా డ్రోన్లను ఎదుర్కొంటున్నామని పేర్కొన్నారు. కాగా ఉక్రెయిన్ ప్రయోగించిన 68 డ్రోన్లను మంగళవారం తెల్లవారుజామున కూల్చివేసినట్లు రష్యా అధికారులు పేర్కొన్నారు. డ్రోన్ శకలాలు చమురు డిపో భూభాగంలో పడడంతో మంటలు చెలరేగాయని అన్నారు. రష్యా గత కొన్ని నెలలుగా ఉక్రెయిన్‌లోని మౌలికసదుపాయాలపై భారీ దాడులు చేస్తోంది. క్రిస్మస్ పర్వదినాన కూడా ఉక్రెయిన్‌లోని పలు విద్యుత్ కేంద్రాలను లక్ష్యంగా చేసుకొని పుతిన్ సేనలు విరుచుకుపడ్డాయని ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ పేర్కొన్నారు.



## విభిన్నంగా హనుమజ్జయంతి
# తమిళనాట వింత సంస్కృతి

**చెన్నై,డిసెంబర్31తెలుగు వెలుగు:**

హిందువులు జరుపుకునే పండగలలో హనుమాన్ జయంతి ఒకటి. అయితే ఈ హనుమాన్ జయంతిని ఒకొక్క రాష్ట్రంలో ఒకోక్క సారి జరుపుకుంటారు. తాజాగా తమిళనాడులోని ప్రముఖ నమక్కల్ ఆంజనేయ స్వామి ఆలయంలో హనుమాన్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఇక్కడ ఆంజనేయ స్వామి విగ్రహం 18 అడుగుల పొడవుతో దేశంలోనే పొడవైన హనుమాన్ విగ్రహాలలో ఒకటిగా ప్రసిద్ధిగాంచింది. ఈ భారీ హనుమాన్ విగ్రహం ఏక శిలా విగ్రహం. ఇది 5వ శతాబ్దం నాటిదని నమ్మకం. ఈ ఆలయాన్ని ద్రావిడ శైలిలో పాండ్య పాలకులు నిర్మించారు. ఆలయ గర్భాలయానికి పైకప్పు ఉండదు. ఆంజనేయుడు తన నడుములో ఖడ్గాన్ని ధరించి సాలిగ్రామంతో చేసిన మాల చేతపట్టుకుని భక్తులకు దర్శనం ఇస్తాడు. దక్షిణ భారతదేశంలో హనుమంతుడి ఆలయాల్లో వడమాల నైవేద్యం ప్రసిద్ధి చెందింది. అయితే ఇలా వడలను స్వామికి నైవేద్యంగా సమర్పించడం వెనుక పురాణ కథ ఉంది. హనుమంతుడు చిన్నతనంలో.. బాల భానుడి చూసి.. అది తినే వస్తువుగా భావించి ఇష్టపడి.. సూర్యుడిని పట్టుకోవడానికి ఆకాశంలో ఎగురుతూ వెళ్తున్నాడు. అదే సమయంలో రాహు గ్రహం.. గ్రహణం కోసం సూర్యుడిని పట్టుకోవడానికి వస్తున్నాడు. ఇరువు ఒకే సమయంలో సూర్యుడి వైపు పయనించడం మొదలు పెట్టినా.. ఈ రేసులో, హనుమంతుడు, వాయు నందనుడు సులభంగా గెలిచాడు. బాల హనుమంతుని శౌర్యం చూసిన రాహువు హనుమంతుడిని మెచ్చుకున్నాడు. అంతేకాదు హనుమంతుడికి ఒక వరం ఇచ్చాడు. హనుమంతుడిని పూజించే వారు మినప పప్పుతో చేసిన ఆహారాన్ని నైవేద్యంగా సమర్పిస్తే రాహు దోషం నుంచి ఉపశమనం లభిస్తుందని పేర్కొన్నాడు. అయితే అలా సమర్పించే మినప పప్పు ప్రసాదం ఎలా ఉండాలో కూడా వివరించాడు. అందుకనే హనుమాన్ ఆలయాల్లో వడమాలలను భక్తులు సమర్పిస్తారు. అయితే ఈ వడమాలలోని వడల సంఖ్యకు నియమాలు లేవు.వాయుపుత్రుడి జన్మ దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రత్యేకంగా అలంకరించారు. భారీ వడమాలను స్వామివారికి సమర్పించారు.మిళనాడులోని సేలం సమీపంలోని నమక్కల్ లో ఉన్న హనుమంతుడి ఆలయంలో ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. సోమవారం తెల్లవారు జామున ఆంజనేయ స్వామికి ప్రత్యేక పూజలను నిర్వహించి స్వామివారికి భారీ వడ మాలను సమర్పిమ్చారు. హనుమాన్ జయంతి వేడుకల నేపథ్యంలో మూల విరాట్ ను ప్రత్యేకంగా అలంకరించారు. ఆలయ ప్రాంగణాన్ని వివిధ రకాల పువ్వులతో అలంకరించారు. స్వామివారిని భారీ సంఖ్యలో భక్తులు దర్శించుకున్నారు. ఇక్కడ ఉన్న ఆంజనేయ స్వామి జయంతి ఉత్సవాలను ప్రతి ఏడాది మార్గశిర నెల తొలి నక్షత్రం రోజున నిర్వహిస్తారు. వేకువజామున 18 అడుగుల పొడవున్న స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు చేయడంతో పాటు 1,00,008 వడల తో తయారు చేసిన మాలను అలంకరించారు. విశేష పూజల



అనంతరం కర్పూర హారతినిచ్చారు. మధ్యాహ్నం కొబ్బరి నూనె, పాలు, పెరుగు, చందనం, శనగ పిండి, పంచామృతంతో అభిషేకం చేశారు. సాయంత్రం 4 గంటలకు ఆంజనేయ స్వామికి ముత్తంగి అలంకరణ చేశారు. ఈ సందర్భంగా హనుమాన్ ఆలయానికి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు.

# ఇక చరిత్రలోకి జారుకున్న 2024

### కొత్త అడుగుల్లోకి ప్రవేశించిన ప్రపంచం
### నూతన సంవత్సరంలోకి తొలిగా కిరిబాటి దీవులు
### తరవాత క్రమంలో న్యూజిలాండ్ ప్రవేశం

**న్యూఢిల్లీ,డిసెంబర్31తెలుగు వెలుగు:**

ప్రపంచ దేశాలకు కొత్త అధినేతలను తీసుకొచ్చిన 2024 ఇక చరిత్రగా మిగలనుంది.అది అందించిన జ్ఞాపకాలను మదిలో పదిలం చేసుకొని.. కొత్త అడుగులు వేయడానికి ప్రపంచం సిద్ధం అవుతోంది. అయితే మనకంటే ముందే కొన్ని దేశాలు కొత్త ఏడాదిని ఆహ్వానించాయి. పసిఫిక్ మహా సముద్రంలోని కిరిబాటి దీవుల్లోని ప్రజలు అందరికంటే ముందే నూతన సంవత్సరాన్ని స్వాగతించారు. తర్వాత న్యూజిలాండ్‌కు చెందిన చాతమ్ ఐలాండ్స్ 2025లోకి ప్రవేశించింది.న్యూజిలాండ్ వాసులు కూడా 2025లోకి అడుగుపెట్టారు. భారత్‌లో కాలమానం ప్రకారం సాయంత్రం 4.30 గంటలకు ఆ దేశం కొత్త ఏడాదిని స్వాగతించింది. ఆనందోత్సాహాల మధ్య కివీస్ ప్రజలు నూతన సంవత్సరాన్ని ఆహ్వానించేందుకు సిద్ధమయ్యారు. ఆక్లాండ్ స్కై టవర్ వద్ద న్యూఇయర్ వేడుకలు అట్టహాసంగా మొదలు అయ్యాయి. ఆస్ట్రేలియాలో మనకంటే అయిదున్నర గంటల ముందు నూతన సంవత్సరం మొదలవుతుంది. ఇక సూర్యుడు ఉదయించే దేశంగా పేరున్న జపాన్ కూడా మూడున్నర గంటల ముందే 2025లోకి అడుగుపెడుతుంది. ఇదే సమయానికి దక్షిణ కొరియా, ఉత్తరకొరియా దేశాలు కూడా కొత్త ఏడాదిలోకి ప్రవేశిస్తాయి. భారత్ పొరుగు దేశాలైన భూటాన్, నేపాల్, బంగ్లాదేశ్ మనకంటే 30 నిమిషాల ముందు కొత్త సంవత్సరంలోకి వెళ్తాయి. సమోవాలో నూతన సంవత్సర వేడుకలు ప్రారంభమైన ఎనిమిదిన్నర గంటలకు మనం 2025లోకి అడుగుపెడతాం. అదే సమయానికి



భారత్‌తో పాటు శ్రీలంకలోనూ జనవరి ఒకటి వస్తుంది. ఇక మన తర్వాత సుమారు నాలుగున్నర గంటలకు అత్యధికంగా 43 దేశాలు ఒకేసారి కొత్త ఏడాదికి స్వాగతం పలుకుతాయి. వాటిలో జర్మనీ, నార్వే, ఫ్రాన్స్, ఇటలీ లాంటి ఐరోపా దేశాలతో పాటు కాంగో, అంగోలా, కామెరూన్ లాంటి ఆఫ్రికా దేశాలు ఉన్నాయి. భారత్ తర్వాత అయిదున్నర గంటలకు ఇంగ్లండ్‌లో న్యూఇయర్ మొదలవుతుంది. మనకు జనవరి 1 ఉదయం 10.30 గంటలు అయినప్పుడు అమెరికాలోని న్యూయార్క్ కొత్త ఏడాదికి స్వాగతం పలుకుతుంది. ఇక కొత్త సంవత్సరం ఆఖరుగా వచ్చే భూభాగాలు అమెరికా పరిధిలోని బేకర్, హోవార్డ్ దీవులు. అయితే ఇక్కడ జనావాసాలు లేకపోవడంతో అమెరికన్ సమోవాను చివరిదిగా పరిగణిస్తారు. రష్యాలో నూతన సంవత్సర వేడుకలను రెండుసార్లు జరుపుకొంటారు. ఆయా దేశాల క్యాలెండర్ల ప్రకారం అక్కడ న్యూఇయర్ వేడుకలు జరుగుతాయి.

# అమరావతిలో క్యాన్సర్ ఆస్పత్రి నిర్మాణం
### కోటి విరాళం అందచేసిన వైద్య దంపతులు

**అమరావతి,డిసెంబర్31తెలుగు వెలుగు:**

రాజధాని అమరావతి పరిధిలోని తుళ్లూరుకు సమీపంలో నిర్మించనున్న క్యాన్సర్ ఆసుపత్రి నిర్మాణానికి ఎన్ ఆర్ ఐ డాక్టర్ సూరపనేని వంశీకృష్ణ, డాక్టర్ ప్రతిభ దంపతులు రూ. కోటి విరాళం ఇచ్చారు. పల్నాడు జిల్లా అమరావతి మండలం, అత్తలూరు గ్రామానికి చెందిన ఈ దంపతులు సోమవారం సచివాలయంలో సిఎం చంద్రబాబు నాయుడును కలిసి కోటి రూపాయల అందించారు.పేదల వైద్యం కోసం పెద్ద మనసుతో ముందుకొచ్చిన వంశీకృష్ణ, ప్రతిభ దంపతులను చంద్రబాబు అభినందించారు. రాజధాని అమరావతి నిర్మాణంలోనూ ఎన్ఆర్ఐలు పాలుపంచుకోవాలని పిలుపునిచ్చారు. చెక్కును హిందూపురం ఎమ్మెల్యే, బసవతారకం క్యాన్సర్ ఆసుపత్రి చైర్మన్ బాలకృష్ణకు చంద్రబాబు అందజేయనున్నారు. రాజధానిలో బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ ఆసుపత్రి నిర్మాణానికి ప్రభుత్వం 15 ఎకరాలు కేటాయించింది. ఇటీవల క్యాన్సర్ ఆసుపత్రి నిర్మాణానికి కేటాయించిన స్థలాన్ని ఆసుపత్రి చైర్మన్, ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ పరిశీలించారు. స్థలం వద్ద విద్యుత్ హై టెన్షన్ తీగలను తొలగిస్తే ఆసుపత్రి నిర్మాణ పనులు మొదలు పెడతామని అన్నారు. ఈ నేపథ్యంలో వంశీకృష్ణ,ప్రతిభ దంపతులు సిఎం కు విరాళం అందజేశారు. చంద్రబాబును కలిసిన వారిలో డాక్టర్ ప్రతిభతో పాటు ఆమె తండ్రి నూతలపాటి సురేంద్రబాబు, ఇతర కుటుంబ సభ్యులు,పెదకూరపాడు ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్, మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ ఉన్నారు.

# ఎపిలో పలువురు ఐఎఎస్‌లకు పదోన్నతులు
### సురేష్‌కుమార్, సాల్మన్ ఆరోక్యరాజ్‌లకు ముఖ్య కార్యదర్శి హోదా

**అమరావతి,డిసెంబర్31తెలుగు వెలుగు:**

సీనియర్ ఐఏఎస్ అధికారులు సురేష్‌కుమార్, సాల్మన్ ఆరోక్యరాజ్‌లకు పదోన్నతి కల్పిస్తూ ఏపీ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. 2000 బ్యాచ్‌కి చెందిన ఈ ఇద్దరు అధికారులకు ముఖ్య కార్యదర్శి హోదా కల్పిస్తూ ఆదేశాలు జారీ అయ్యాయి. పెట్టుబడులు, మౌలిక సదుపాయాల కల్పన శాఖ ముఖ్యకార్యదర్శిగా సురేష్ కుమార్‌ను రీడిజిగ్నేట్ చేస్తూ ఉత్తర్వులు వెలువడ్డాయి. సాల్మన్ ఆరోక్యరాజ్ ప్రస్తుతం డిప్యుటేషన్‌పై కేంద్రంలో విధులు నిర్వహిస్తున్నారు.2009 బ్యాచ్‌కు చెందిన ఐఏఎస్ అధికారులు కార్తికేయ మిశ్రా, వీరపాండ్యన్, సీహెచ్ శ్రీధర్‌లకు కార్యదర్శి హోదా కల్పిస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి. ప్రస్తుతం సీఎంవోలో సహాయ కార్యదర్శిగా ఉన్న కార్తికేయ మిశ్రాకు అక్కడే సీఎంవో కార్యదర్శిగా పదోన్నతి కల్పించారు. వీరపాండ్యన్ గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ సీఈవోగా కొనసాగనున్నారు. కడప జిల్లా కలెక్టర్‌గానే శ్రీధర్‌ను కొనసాగిస్తూ ఆదేశాలు వెలువడ్డాయి. ఐపీఎస్ అధికారులు విక్రాంత్ పాటిల్, సిద్దార్థ్ కౌశల్‌కు పదోన్నతి కల్పించారు.

# కొండాపూర్ అపార్ట్‌మెంటులో అగ్నిప్రమాదం
### సకాలంలో మంటలు ఆర్పడంతో తప్పిన ముప్ప

**హైదరాబాద్,డిసెంబర్31తెలుగు వెలుగు:**

హైదరాబాద్‌లోని కొండాపూర్‌లో మంగళవారం సాయంత్రం భారీ అగ్నిప్రమాదం సంభవించింది. రాజరాజేశ్వరీ కాలనీ గెలాక్సీ అపార్ట్‌మెంట్‌లోని 9వ అంతస్తులో ఉన్న ఎ÷-లాట్‌లో మంటలు చెలరేగాయి. ప్రమాద సమయంలో ఫ్లాట్‌లో ఎవరూ లేకపోవడంతో ముప్పు తప్పింది. సమాచారం అందుకున్న పోలీసులు హుటాహుటిన సంఘటనా స్థలానికి చేరుకున్నారు. కొండాపూర్‌లోని గేలక్సీ అపార్ట్‌మెంట్స్ 9వ అంతస్తులో మంటలు చెలరేగాయి. గ్యాస్ సిలిండర్ పేలడంతో మంటలు వ్యాపించినట్లుగా స్థానికులు చెబుతున్నారు. మహిళ బాల్కనీలో ఉండటంతో ప్రమాదం తప్పింది ఇంట్లో వంట చేస్తున్న సమయంలో గ్యాస్ సిలిండర్ లీక్ అయ్యి మంటలు వ్యాపించాయి. ఈ ఘటన జరిగిన సమయంలో ఇంట్లో ఉన్న నలుగురు కుటుంబ సభ్యులు ఉన్నారు. ఎగిసిపడుతున్న మంటలను చూసి భయభ్రాంతులకు గురై ఇంట్లో ఉన్నవారు కిందకు వచ్చేశారు. ఈ ప్రమాదంలో భారీగా ఆస్తి నష్టం సంభవించింది. ఎటువంటి ప్రాణ నష్టం జరగకపోవడంతో పోలీసులు ఊపిరి పీల్చుకున్నారు. . ఘటనస్థలికి అగ్నిమాపక సిబ్బంది చేరుకుని మంటలను ఆర్పివేశారు. ఇదిలావుంటే హైదరాబాద్‌లోని బాలాపూర్ పరిధిలో మంగళవారం భారీ అగ్నిప్రమాదం జరిగింది. బిస్మిల్లా కాలనీలోని ప్లాస్టిక్ గోదాంలో మంటలు చెలరేగాయి. మంటలు భారీగా ఎగసిపడుతున్నాయి. ఘటనస్థలికి అగ్నిమాపక సిబ్బంది చేరుకుని మంటలను అదుపులోకి తీసుకురావడానికి ప్రయత్నిస్తున్నారు. ఈ ఘటనతో స్థానికులు తీవ్ర భయాందోళలనకు గురయ్యారు. ఈ ప్రమాదం ఎలా జరిగిందనే దానిపై పోలీసులు విచారణ చేపట్టారు. పక్కనున్న వారిని అక్కడ నుంచి దూరంగా పంపించి వేస్తున్నారు.



# శ్రీశైలం ప్రాజెక్టుపై పెత్తనానికి బాబు ఎత్తులు
### నీటిని తరలించుకు పోయే కుట్రలు
### మాజీ మంత్రి వీ శ్రీనివాస్‌గౌడ్

**మహబూబ్‌నగర్,డిసెంబర్31తెలుగు వెలుగు:**



శ్రీశైలం ప్రాజెక్టుపై పెత్తనం చలాయించి నీళ్లను తరలించుకు పోయేందుకు చంద్రబాబు కుట్రలు చేస్తున్నారని మాజీ మంత్రి వీ శ్రీనివాస్‌గౌడ్ ఆగ్రహం వ్యక్తంచేశారు. పాలమూరు-రంగారెడ్డికి జాతీయ హోదా ఇస్తామని చెప్పిన ప్రధాని మోడీ ఇప్పుడు ఆ ఊసే ఎత్తకపోవడం విడ్డూరమన్నారు. ఇంత అన్యాయం జరుగుతున్నా ఇదే జిల్లాకు చెందిన సీఎం రేవంత్‌రెడ్డి ఎందుకు స్పందించడంలేదని ప్రశ్నించారు. ప్రాజెక్టును పూర్తిచేస్తే ఉమ్మడి మహబూబ్‌నగర్ సస్యశ్యామలం అవుతుందని, సీఎంకు చిత్తశుద్ధి ఉంటే ఢిల్లీకి అఖిలపక్షాన్ని తీసుకెళ్లాలని, ఏపీ ప్రభుత్వంతో చర్చించాలని డిమాండ్ చేశారు. లేదంటే రైతులతో కలిసి ఉద్యమిస్తామని హెచ్చరించారు. కార్యాచరణ ప్రకటిస్తామని తేల్చిచెప్పారు. బీఆర్ఎస్ పాలనలో 90 శాతం నిర్మించిన పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్ట్‌ను పూర్తి చేయడంపై కాంగ్రెస్ సర్కారు నిర్ల క్ష్యం వహిస్తున్నదని మాజీ మంత్రి వీ శ్రీనివాస్‌గౌడ్ విమర్శించారు. రేవంత్ ఏడాది పాలనలో ప్రతి పక్షాలు, రైతులపై కేసులు పెట్టడం, డైవర్షన్ డ్రామాలు తప్ప సాధించిందేమీ లేదని దుయ్యబట్టారు. బీఆర్ఎస్ హయాంలో పర్యావరణ, అటవీ అనుమతులు సాధించి, అహోరాత్రులు శ్రమించి నిర్మించిన ప్రాజెక్టు ద్వారా నీళ్లు వచ్చే పరిస్థితి లేదని మీడియాలో దుష్ప్రచారం జరగడం ఆందోళన కలిగిస్తున్నదని వాపోయారు. అధికారంలోకి రాగానే ఈ ప్రాజెక్టు ద్వారా 12 లక్షల ఎకరాలకు నీళ్లిస్తామని చెప్పిన రేవంత్‌రెడ్డి.. ఇప్పుడు ఏపీ సర్కారు ట్రిబ్యునల్‌కు ఫిర్యాదు చేసినా, కేంద్రం డీపీఆర్‌ను వెనక్కి తీసుకున్నా ఎందుకు పట్టించుకోవడంలేదని నిలదీశారు.

## భగీరథమ్మ చెరువులో
# ఆక్రమణల కూల్చివేత
### ఫిర్యాదు అందిన వెంటనే
### రంగంలోకి దిగిన హైడ్రా

**హైదరాబాద్,డిసెంబర్31తెలుగు వెలుగు:**

హైదరాబాద్ ఖాజాగూడ భగీరథమ్మ చెరువులోని అక్రమ నిర్మాణాలను హైడ్రా కూల్చివేసింది. బఫర్ జోన్ లో నిర్మించిన అక్రమ నిర్మాణాలను కుల్చివేస్తున్నారు ఖాజాగూడా భగీరథమ్మ చెరువు ఆక్రమమణలపై స్థానికుల నుంచి ఫిర్యాదులు వచ్చాయి. దీంతో ఇటీవలే భగీరథమ్మ చెరువులోని ఆక్రమణలను పరిశీలించారు హైడ్రా కమిషనర్ రంగనాథ్. ఈ క్రమంలో డిసెంబర్ 31న బఫర్ జోన్ లో ఏర్పాటు చేసిన షెడ్ లు,ఆక్రమణలను కూల్చివేసింది.నాలుగు ఎకరాల్లో ఆక్రమంగా వేసిన ఫెన్సింగ్‌ను హైడ్రా సిబ్బంది తొలగించారు. 20కి పైగా దుకాణాలను తొలగించారు. నోటీసులు ఇచ్చిన 24 గంటల్లోనే దుకాణాలను ఎలా ఖాళీ చేయాలంటూ వ్యాపారుల ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. దీంతో భారీ పోలీసు బందోబస్తు మధ్య ఆక్రమణలను తొలగిస్తోంది.



# సంక్రాంతికి ప్రత్యేక బస్సులు
### అప్పడే ఏర్పాట్లు చేపట్టిన ఆర్టీసీ

**హైదరాబాద్,డిసెంబర్31తెలుగు వెలుగు:**

సంక్రాంతి పర్వదినం సందర్భంగా సొంతూళ్లకు వెళ్లే వారి కోసం తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ ప్రత్యేక ఏర్పాట్లు చేపట్టింది. హైదరాబాద్ నుంచి తెలంగాణతో పాటు ఆంధ్రప్రదేశ్‌కు కూడా ప్రత్యేక బస్సులను నడుపనుంది. ప్రయాణికులను సురక్షితంగా గమ్యస్థానాలకు చేర్చేందుకు 6,432 ప్రత్యేక బస్సులను నడపాలని నిర్ణయించింది. అందులో 557 సర్వీసులకు ముందస్తు రిజర్వేషన్ సదుపాయం కల్పించింది. గతేడాది సంక్రాంతికి 4,484 ప్రత్యేక బస్సులు నడిపేందుకు ప్రణాళిక రూపొందించగా.. ప్రయాణికుల రద్దీ ఎక్కువగా ఉండటంతో 5,246 బస్సులను నడిపింది. గత సంక్రాంతి అనుభవాల దృష్ట్యా ఈసారి 6,432 ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేసింది. జనవరి 9 నుంచి 15 వరకు ఈ ప్రత్యేక బస్సులు అందుబాటులో ఉంటాయి. హైదరాబాద్‌లో రద్దీ ప్రాంతాలైన ఎంజీబీఎస్, జేబీఎస్, ఉప్పల్ క్రాస్ రోడ్స్, ఆరాంఘర్, ఎల్‌బీనగర్ క్రాస్ రోడ్స్, కేపీహెచ్‌బీ, బోయిన్‌పల్లి, గచ్చిబౌలి తదితర ప్రాంతాల నుంచి ప్రత్యేక బస్సులు బయలుదేరనున్నాయి. ఆయా ప్రాంతాల్లో ప్రయాణికుల రద్దీకి అనుగుణంగా స్పెషల్ బస్సులు ఏర్పాటు చేసేలా ప్రత్యేక అధికారులను ఆర్టీసీ నియమించింది. అమలాపురం, కాకినాడ, కందుకూరు, నర్సాపురం, పోలవరం, రాజమహేంద్రవరం, రాజోలు, ఉదయగిరి, విశాఖపట్నం, నెల్లూరు, ఒంగోలు, గుంటూరు, విజయవాడ, శ్రీశైలం, తిరుపతి, తదితర ప్రాంతాలకు ఈ బస్సులు నడుస్తాయి. తెలంగాణతో పాటు ఆంధ్రప్రదేశ్ నుంచి తిరుగు పయనమయ్యే వారి కోసం కూడా ప్రత్యేక బస్సులను సంస్థ ఏర్పాటు చేసింది. ఈ సంక్రాంతికి కరీంనగర్, నిజామాబాద్, వరంగల్ నుంచి ఎలక్ట్రిక్ బస్సులు ప్రయాణికులకు అందుబాటులో ఉంచేలా ప్లాన్ చేస్తోంది. మహాలక్ష్మి పథకంలో భాగంగా సంక్రాంతికి నడిపే పల్లె వెలుగు, ఎక్స్ ప్రెస్, సిటీ ఆర్డినరి, మెట్రో ఎక్స్ ప్రెస్ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ సదుపాయం అమల్లో ఉంటుందని తెలిపింది. ప్రయాణ సమయంలో మహిళలు విధిగా జీరో టికెట్లను తీసుకోవాలని వివరించింది. ప్రత్యేక బస్సుల్లో ముందస్తు రిజర్వేషన్‌ను చేసుకోవాలని పేర్కొంది. ప్రత్యేక బస్సులకు సంబంధించిన పూర్తి సమాచారం కోసం ఆర్టీసీ కాల్ సెంటర్ 040-69440000, 040-23450033 నంబర్లకు సంప్రదించాలని సూచించింది.





మనల్ని ప్రేమించే వాళ్లు ఉన్నప్పుడు..

# డ్రగ్స్ ఎందుకు..?

## వీడియో రిలీజ్ చేసిన ప్రభాస్

న్యూ ఇయర్ వేళ సినీ నటుడు ప్రభాస్ ప్రత్యేక వీడియో రిలీజ్ చేశారు. తెలంగాణ ప్రభుత్వం తరఫున డ్రగ్స్‌పై అవగాహన కల్పిస్తూ ఒక వీడియోను విడుదల చేశారు. అందులో డ్రగ్స్‌తో కలిగే అనర్థాలను వివరించారు. లైఫ్‌లో మనకు బోలెడన్ని ఆనందాలు ఉన్నాయని.. జీవితంలో కావాల్సినంత ఎంటర్‌టైన్‌మెంట్ ఉందని ప్రభాస్ తెలిపారు. మనల్ని ప్రేమించే, మన కోసం బతికేవాళ్లు ఉన్నప్పుడు.. జీవితాన్ని నాశనం చేసే డ్రగ్స్ అవసరమా డార్లింగ్స్ అని ప్రశ్నించారు. మాదక ద్రవ్యాలకు నో చెప్పాలని పిలుపునిచ్చారు. మీకు తెలిసిన వాళ్లు ఎవరైనా డ్రగ్స్‌కు బానిసలు అయితే టోల్‌ఫ్రీ నంబర్ 8712671111కు కాల్ చేయాలని సూచించారు. డ్రగ్స్ బాధితులకు ప్రభుత్వం అండగా ఉంటుందని తెలిపారు. బాధితులు కోలుకునేలా ప్రభుత్వం చర్యలు చేపడుతుందని స్పష్టం చేశారు.

# 2025 లక్కీ ఇయర్ : నిధి అగర్వాల్

వచ్చే ఏడాది ఆడియన్స్‌కి డబుల్ ట్రీట్ ఇవ్వనున్నది అందాలభామ నిధి అగర్వాల్. ఒకే ఏడాది ఇద్దరు సూపర్‌స్టార్లతో రెండు పానిండియా సినిమాల్లో ఆమె మెరవనున్నది. అందులో ఓ సినిమా పవన్‌కల్యాణ్ 'హరిహర వీరమల్లు' కాగా, రెండో సినిమా ప్రభాస్ 'రాజా సాబ్'. ఈ సందర్భంగా ఆమె ఆనందాన్ని వ్యక్తం చేస్తూ.. 'పవన్ సార్‌తో 'హరిహర వీరమల్లు'లో నటించడం చాలా ఆనందంగా ఉంది. అసలు ఆయనతో స్క్రీన్ షేర్ చేసుకోవడం గర్వకారణం కూడా. ఇక 'రాజా సాబ్'లో ప్రభాస్ సార్‌తో కలిసి నటించడం మరిపోలేని అనుభూతి. సినిమాకోసం టీమ్ మొత్తం డెడికేటెడ్‌గా పనిచేస్తున్నారు. ఈ రెండు పాన్‌ఇండియా సినిమాలూ 2025లోనే విడుదల కానున్నాయి. అందుకే 2025 నా లక్కీ ఇయర్. వీటితో పాటు వచ్చే ఏడాది తెలుగు, తమిళంలో మరికొన్ని సర్‌ప్రైజింగ్ మూవీస్‌లో నటిస్తున్నాను. వాటి గురించి త్వరలో తెలియజేస్తా.' అన్నారు నిధి అగర్వాల్.



తన వల్లే ఈ అవకాశం

# వచ్చింది

## సమంతకు థాంక్స్ చెప్పిన క్రీర్తిసురేష్

మహానటి' సినిమాతో తెలుగుతోపాటు తమిళంలోనూ సూపర్ ఫేం సంపాదించుకుంది నేషనల్ అవార్డు విన్నింగ్ బ్యూటీ కీర్తి సురేశ్ . తెలుగు, తమిళంలో వరుస చిత్రాలతో బిజీగా మారిపోయింది. ఇటీవలే బాలీవుడ్‌లోకి కూడా ఎంట్రీ ఇచ్చిన విషయం తెలిసిందే. వరుణ్ ధావన్‌తో కలిసి 'బేబీ జాన్' చిత్రంలో నటించింది. ఈ చిత్రం క్రిస్మస్ కానుకగా ఈనెల 25న ప్రేక్షకుల ముందుకు వచ్చింది. ఈ క్రమంలో 'బేబీ జాన్' చిత్రంలో అవకాశం గురించి మహానటి తాజాగా ఓ ఇంటర్వ్యూలో బయటపెట్టింది. స్టార్ నటి సమంత కారణంగానే తనకు 'బేబీ జాన్' చిత్రంలో నటించే గొప్ప అవకాశం వచ్చిందని సంతోషం వ్యక్తం చేసింది. ఈ మేరకు సామ్‌కు థ్యాంక్స్ చెప్పింది. 'బేబీ జాన్' చిత్రం 'తెరి' సినిమాకు రీమేక్‌గా రూపొందించిన విషయం తెలిసిందే. దీని తమిళ వెర్షన్‌లో హీరోయిన్‌గా సామ్ నటించింది. ఈ చిత్రం హిందీ రీమేక్ చేయాలని భావించిన చిత్ర బృందం సమంతను సంప్రదించగా.. సామ్ తన పేరును సూచించిందని కీర్తి సురేశ్ తాజాగా వెల్లడించింది. తమిళంలో సమంత పోషించిన పాత్రను హిందీలో తాను చేయడం ఎంతో సంతోషంగా ఉందని తెలిపింది. ఈ సినిమాతో బాలీవుడ్‌కు ఎంట్రీ ఇవ్వడం ఎప్పటికీ మర్చిపోలేని అనుభూతి అని పేర్కొంది. ఈ సినిమా కోసం సమంత తన పేరు చెప్పగానే తాను భయపడ్డానని%ొ% అయితే సమంత తనకు ఎంతో మద్దతు ఇచ్చిందని పేర్కొంది. సమంత ఇచ్చిన ధైర్యంతోనే సినిమాను పూర్తి చేశానని చెప్పుకొచ్చింది. ఈ విషయంలో సమంతకు కీర్తి సురేశ్ కృతజతలు తెలిపింది.



ఆ ట్రెండ్‌ను

# అంగీకరించాల్సిందే..?

## : మోహన్‌లాల్



సీనియర్ హీరోలు తమ చిత్రాల్లో యువ నాయికలతో జోడీ కట్టడం, తెరపై వారితో రొమాన్స్ పండించడం భారతీయ చిత్రసీమలో సాధారణమే. అయితే ఈ ధోరణి పట్ల అసంతృప్తి వ్యక్తం చేసేవాళ్లు చాలా మంది కనిపిస్తారు. అరవై, డబ్బు ఏళ్లు దాటిన హీరోలు కూడా అప్పుడే ఇండస్ట్రీలోకి వచ్చిన యువ కథానాయికలతో ఆడిపాడటం ఏంటనే విమర్శలు కూడా వస్తుంటాయి. తాజాగా వీటిపై మలయాళ అగ్ర హీరో మోహన్‌లాల్ స్పందించారు. చక్కటి ఆరోగ్యం, తెరపై ఫిట్‌గా కనిపిస్తామనే ఆత్మవిశ్వాసం ఉంటే కథానాయకులకు వయసు ఏమాత్రం సమస్య కాబోదని చెప్పారు. స్టార్‌డమ్ సంపాదించుకున్న హీరోలు ఇండస్ట్రీలో చాలా కాలం రాణిస్తారు కాబట్టి ఈ విషయం గురించి ఆలోచించొద్దన్నారు. ఆయన మాట్లాడుతూ 'ఈ ట్రెండ్ ఇండస్ట్రీలో ఎన్నో ఏళ్ల నుంచి ఉంది. ఆరోగ్యం సహకరిస్తే వందేళ్ల వరకైనా నటించొచ్చు. నటీనటులకు పాత్రల ఎంపిక చాలా ప్రధానం. క్యారెక్టర్‌లో కంఫర్టబుల్‌గా ఫీల్ అవడం ముఖ్యమైన అంశం. వీటి ఆధారంగానే తమ పక్కన నటించే వారి గురించి నిర్ణయం తీసుకోవాలి. ప్రేక్షకుల ఆదరణ ఉంటే ఇలాంటి విషయాల గురించి పెద్దగా పట్టించుకోవాల్సిన అవసరం లేదు' అని చెప్పారు. ఇటీవలే ఆయన పాన్ ఇండియా ఫాంటసీ చిత్రం 'బరోజ్' ప్రేక్షకుల ముందుకొచ్చింది.

ఈ ఏడాదిలో ఇదే

# బెస్ట్ మూవీ..

## జాన్వీ కపూర్

తమిళ అగ్ర కథానాయకుడు శివ కార్తికేయన్, నటి సాయి పల్లవి ప్రధాన పాత్రల్లో నటించిన రీసెంట్ బ్లాక్ బస్టర్ అమరన్ . ఇండియాస్ మోస్ట్ ఫియర్‌లెస్ అనే పుస్తకంలోని మేజర్ వరదరాజన్ కథ ఆధారంగా వచ్చిన ఈ సినిమాకు రాజ్‌కుమార్ పెరియస్వామి దర్శకత్వం వహించారు. దీపావళి కానుకగా అక్టోబర్ 31న ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద సూపర్ హిట్‌గా నిలిచిన విషయం తెలిసిందే. శివ కార్తికేయన్ కెరీర్‌లో బిగ్గెస్ట్ హిట్‌గా నిలవడమే కాకుండా రూ.300 కోట్లకు పైగా వసూళ్లను రాబట్టింది. తాజాగా ఈ చిత్రానికి బాలీవుడ్ స్టార్ నటి జాన్వీకపూర్ రివ్యూ ఇచ్చారు. ఈ ఏడాది 'అమరన్' బెస్ట్ మూవీ అని పేర్కొన్నారు. ఈ మేరకు ఇన్‌స్టా వేదికగా తన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. 'అమరన్' చిత్రాన్ని చూడటం కాస్త ఆలస్యమైనట్లు చెప్పుకొచ్చారు. ఈ చిత్రంలోని ప్రతీ సన్నివేశం తన హృదయాన్ని కదిలించిందని.. ఒక మంచి సినిమాతో ఈ ఏడాదిని ముగించినట్లు జాన్వీ తన స్టోరీస్‌లో రాసుకొచ్చింది. ప్రస్తుతం ఈ పోస్ట్ వైరల్ అవుతోంది.



# బాలయ్యబాబుతో రాంచరణ్ సందడి

నందమూరి బాలకృష్ణ వ్యాఖ్యాతగా వ్యవహరిస్తున్న సూపర్ హిట్ టాక్ షో 'అన్‌స్టాపబుల్ విత్ ఎన్‌బీకే'. ఇప్పటికే మూడు సీజన్‌లు విజయవంతంగా కంప్లీట్ చేసుకున్న ఈ షో నాలుగో సీజన్‌లో అడుగుపెట్టిన విషయం తెలిసిందే. ఈ సీజన్‌లో ఇప్పటికే పలువురు స్టార్స్ సందడి చేశారు. తాజాగా ఈ షోలో గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ సందడి చేసేందుకు రెడీ అయ్యారు. ఇందులో భాగంగా షో షూటింగ్‌లో రామ్ చరణ్ పాల్గొన్నారు. 'సంక్రాంతికి వస్తున్నాం. డాకు మహారాజ్, గేమ్ ఛేంజర్‌తో ఇండస్ట్రీకి గ్రాండ్ సక్సెస్ ఇవ్వబోతున్నాం' అంటూ బాలకృష్ణ తెలిపారు. ఇందుకు సంబంధించిన వీడియోలు ప్రస్తుతం వైరల్ అవుతున్నాయి. నాలుగో సీజన్‌లో ఇప్పటికే ఆంధ్రప్రదేశ్ సీఎం నారా చంద్రబాబు నాయుడు, అల్లు అర్జున్, తమిళ నటుడు సూర్యలతో పాటు నవీన్ పొలిశెట్టి, వెంకటేశ్ తదితరులు వచ్చి సందడి చేసిన విషయం తెలిసిందే. దర్శకుడు అనిల్ రావిపూడి, నిర్మాత సురేశ్ బాబు వంటి వారు కూడా పాల్గొని వారి సినిమా ప్రమోషన్ చేశారు. ఇప్పుడు చరణ్ సందడి చేయబోతున్నారు. ఇది తెలుసుకున్న మెగా అభిమానులు తెగ ఖుషీ అవుతున్నారు. గ్లోబల్ స్టార్ రామ్ చరణ్, దిగ్గజ దర్శకుడు శంకర్ కాంబినేషన్‌లో వస్తున్న తాజా చిత్రం గేమ్ ఛేంజర్. ఈ సినిమాను అగ్ర నిర్మాత దిల్ రాజు నిర్మిస్తుండగా.. థమన్ సంగీతం అందిస్తున్నాడు. ఈ సినిమా సంక్రాంతి కానుకగా జనవరి 10న ప్రేక్షకుల ముందుకు రానున్న విషయం తెలిసిందే.



Editor: Gunnala Anil Reddy Address: Krushi Nagar, Sharelingampalli Mandalam, Ranga Reddy (Dist) Telangana
Cell: 9705043131, 9948462690